ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఆమెకు 692 కోట్లు చెల్లించాల్సిందే:
**ట్రంప్‌కు భారీ జరిమానా**
5లో

కేరళ గవర్నర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన సెగ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 358 పేజీలు : 8+16 వెల : 8.00



ఆమరణ దీక్ష విరమించిన మరాఠా ఉద్యమ నేత

## 'మరాఠా' డిమాండ్లకు సర్కారు ఓకే

**ముంబయి, జనవరి 27:** తమను ఒబిసిలుగా గుర్తించి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆమరణదీక్షకు దిగిన మరాఠా ఉద్యమ నేత మనోజ్ జరంగే పాటిల్ శనివారం తన నిరసనను విరమించారు. అన్ని డిమాండ్లను మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో జరంగేపాటిల్ తన దీక్షనువిరమించినట్లు ప్రకటించారు. ముంబయిలో శుక్రవారం నుంచి పాటిల్ నిరాహార దీక్షకు దిగారు. ఒబిసి కేటగిరీ కింద తమకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని మరాఠాలు గత కొన్నాళ్లుగా ఆందోళనలు చేస్తున్నారు. మరాఠాలందరికీ కుంబీ సర్టిఫికెట్లు, కేజీ నుంచి పిజి వరకు ఉచిత విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో మరాఠాలకు రిజర్వేషన్లు పాటిల్ డిమాండ్లలో ఉన్నాయి. ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించకపోతే మేము ఏమి చేయగలమో చేసి చూపుతాం అని పాటిల్ హెచ్చరించాడు. దీంతో మహారాష్ట్రలోని షిండే సర్కార్ అప్రమత్తమయింది. శుక్రవారం రాత్రి జరంగేపాటిల్‌ను మహారాష్ట్ర మంత్రులు ఇద్దరు కలిసి, ప్రభుత్వం అన్ని డిమాండ్లను అంగీకరించిందని చెప్పారని ఆందోళనకారులు తెలిపారు. సిఎం షిండే సైతం దీక్షా స్థలికి చేరుకుని సంప్రదింపులు జరిపి, ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్షవిరమింపచేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తమడిమాండ్లను అంగీకరించడంతో వాసాయ్‌లో ఆదివారం భారీవిజయోత్సవ సభను నిర్వహించాలని నిర్ణయించారు. మరాఠా సామాజికవర్గం రిజర్వేషన్ల డిమాండ్ ఆ సంఘం నాయకులు, ప్రభుత్వంమధ్య చర్చలకు కేంద్ర బిందువుగా మారింది. కాగా, గతంలో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని మే 5, 2021న సుప్రీంకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే నిబంధనను ఉల్లంఘించడానికి సరైన కారణం లేదని పేర్కొంది. కళాశాలలు, ఉన్నతవిద్యాసంస్థలు, ఉద్యోగాలలో మరాఠా కమ్యూనిటీకి రిజర్వేషన్‌లను రద్దు చేసింది.

## అన్ని పథకాలకూ నిధులు



తొలుత రెండు గ్యారెంటీలు.. కానీ యేడాదికి సరిపడా
అన్ని పథకాలకూ నిధుల కేటాయింపు
ఇప్పటికే పథకాల వారీగా వ్యయ అంచనాలు సిద్ధం
**ప్రజాపాలన దరఖాస్తుల లబ్ధిదారుల గుర్తింపుతో ఖర్చులు తేలిక**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కేటాయింపులు చేసి వదిలేయడం కాకుండా నిక్కచ్చిగా పథకాలకు సరిపడా నిధులను విడుదల చేసి తీరాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. త్వరలో మరో రెండు గ్యారంటీల అమలే కాకుండా ఇంటికో లబ్ధిదారు ప్రభుత్వ ప్రయోజనం పొందేలా బడ్జెట్‌లో కేటాయింపులను రూపొందిస్తోంది. వార్షిక బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకూ నిధులను ప్రతిపాదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. వచ్చే ఆర్థిక ఏడాది సంక్షేమ పథకాల అమలుకు ఎటువంటి ఆర్థిక, ఇతర సమస్యలు ఎదురు కాకుండా బడ్జెట్‌లో ఆమేరకు నిధులను కేటాయిసేనత రిలీజ్ ఆర్డర్లకు పెద్దగా ఇబ్బందులు రావని ఆలోచనలు చేస్తోంది. అదేవిధంగా బడ్జెట్ కేటాయింపులు కాగితాలకే పరిమితం చేసే అంకెలపద్దుగా కాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకే అత్యంత ప్రాధాన్యతతో పక్కాగా నిధులను కేటాయిస్తూ పద్దులను కూర్పు చేస్తోంది. ప్రిపరేషన్‌లో భాగంగా పథకాల వ్యయాల అంచనాలు ప్రభుత్వానికి చేరాయి. అన్ని గ్యారంటీల అమలుకయ్యే వ్యయాలపై సర్కార్ ఆరాతీస్తోంది. మహిళలకు ఇంటికి రూ.500లకు గ్యాస్‌సిలిండర్ హామీ తోపాటు రైతు భరోసా రూ.15వేలకు, మహిళలకు అభయహస్తంకింద మహాలక్ష్మి పథకంద్వారా నెలకు రూ.2500లను ఇవ్వాలని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికలలోపే రూ. 2లక్షల రుణమాఫీ వంటివి అమలు చేసే యోచనలో ఉంది. మిగతా హామీలైన 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 4వేల నిరుద్యోగ భృతి, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5లక్షల పథకాలను ఆ తర్వాత అమలు చేయాలని ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు. అయితే ఇందుకు వీలుగా ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని తాజాగా సమీక్షించారు. 2023-24 ≫2

# కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి27:** కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీల నాణ్యతపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. బ్యారేజీల పటిష్టత,కుంగిపోయిన పిల్లర్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో లోతుగా సంపూర్ణంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ ఇచ్చేనివేదిక ఆధారంగానే ముందుకు వెళ్లాలని అన్నారు. తాత్కాలికంగా హడావుడి చేసి మరోసారి తప్పులకు తావివ్వద్దని ఇరిగేషన్ విభాగాన్ని సిఎం అప్రమత్తం చేశారు. సాంకేతికంగా అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని తదుపరి మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో అధికారంలో ఉన్న వాళ్లు చేసిన తప్పులకు ఇప్పటికే



శనివారం సాగునీటిశాఖపై సమీక్షలో సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్

తెలంగాణకు భారీ నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. సుమారు లక్షన్నర కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టు రిపేర్లకు ఎనిమిది,పది వేల కోట్లు అవసరమైతే ఖర్చుకు ఆలోచించాల్సింది లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారండాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ≫2

2లో
లక్షతో పాటు
## తులం బంగారం
కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి

**కమిటీ నివేదిక ఆధారంగానే ముందుకు..**
**బ్యారేజీల పటిష్టత, కుంగిన పిల్లర్లపై తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం**
**కృష్ణా ప్రాజెక్టులకు నీటి కేటాయింపులపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం**
**విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే మీరేం చేస్తున్నారు: అధికారులపై ముఖ్యమంత్రి ఫైర్**
**కల్వకుర్తి ప్రాజెక్టుకు భూసేకరణ ఎందుకు ముందుకు సాగడం లేదు?**
**అసంపూర్తి ప్రాజెక్టులను గ్రీన్ ఛానెల్ ద్వారా వేగంగా పూర్తి చేయాలి**
**నీటిపారుదల శాఖ సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి**

## వచ్చేనెల 1వ తేదీన ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** బిఆర్‌ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎమ్మెల్యేగా ఫిబ్రవరి 1వ తేదీన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, గత ఏడాది నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగగా డిసెంబర్ 3న ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ కెసిఆర్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేయలేదు. ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో కాలుజారి పడిపోవడంతో కెసిఆర్‌కు గాయమైంది. అనంతరం ఆపరేషన్ చేయించుకున్న కెసిఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్నారు. ఆరోగ్యం కుదుటపడటంతో వచ్చే నెల 1వ తేదీన ప్రమాణ స్వీకారం చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీ అధికారులకు లేఖ రాసినట్లు సమాచారం.

# కెవైసికి గడువు 4 రోజులే

**హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్‌కార్డు కావాలంటే తప్పనిసరిగా కేవైసి అందించాల్సిందే. లేకపోతే రేషన్‌కార్డు రద్దుకానుంది. రేషన్‌కార్డుకు కేవైసి సమర్పించేందుకు ప్రభుత్వం గడువు విధించింది. ఈ గడువు ప్రక్రియను జనవరి 31తో ముగియనుంది. బోగస్ రేషన్ కార్డుల ఏరివేతతో పాటు, సరుకుల దుర్వినియోగం అరికట్టేందుకు ప్రభుత్వం నో యువర్ కస్టమర్ పేరుతో రేషన్‌కార్డుల వెరిఫికేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2014 నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డుల ప్రక్షాళనచేపట్టలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రేషన్‌కార్డులో పేరున్న వారికి ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తూ వస్తున్నది. గడిచిన తొమ్మిదేళ్లుగా ఎంతో మంది చనిపోగా, మరికొందరు వివాహాలు చేసుకుని అత్తారింటికి వెళ్లగా, మరికొంత మంది కొత్తకాపురాలు పెట్టారు. ఈనేపథ్యంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం కెవైసి నిర్వహిస్తుంది. ప్రస్తుతం రేషన్ కార్డుల్లో పేరున్న వారంతా వేలిముద్రలు వేయా లని స్పష్టం చేసింది. దీంతో రెండు నెలలుగా రేషన్ దుకాణాల్లో డీలర్లు ఈ కేవైసి సేకరిస్తున్నారు. దీనికోసం ఆధార్‌కార్డు, వేలిముద్రలు, కంటిపాప గుర్తింపు ను తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 70.80%ఈకేవైసి పూర్తియింది. ఇందులో 87.81 శాతంతో మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 54.17 శాతం వనపర్తి జిల్లా చివరి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ కేవైసికి జనవరి 31వ తేదిని చివరి తేదిగా నిర్ణయిస్తూ పౌరసరఫరాలశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్‌కార్డులలో మార్పులు, చేర్పులు, తప్పులను సరిచేసుకోవడం, కొత్త వాటి కోసం దరఖాస్తులను గురువారం నుంచి స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. శాసనసభ ఎన్నికల ముందు నాటికే 11.02లక్షల దరఖాస్తులు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న కార్డులలో పిల్లలు, కుటుం బసభ్యుల పేర్లు చేర్చాలని దరఖాస్తుల దారులు కోరుతున్నారు. కానీ రేషన్‌కా ర్డులో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఈ ప్రక్రియ పెండింగ్‌లోనే కొనసాగు తుందన్నారు. 11.02లక్షల దరఖాస్తులకు



రేషన్‌కార్డు కావాలంటే కెవైసి తప్పనిసరి

సంబంధించి 15.87లక్షల మంది పేర్లను ఆహార భద్రత కార్డుల్లో చేరాలని ఇప్పటికే వచ్చాయి. తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత 6,47,297 రేషన్ కార్డులను జారీచేసినట్లు జారీ చేసినట్లు పౌరసరఫరాల అధికారులు పేర్కొంటున్నారు. వీటి 20,69,033 మంది లబ్ధిపొందుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2,82కోట్లకు పైగా రేషన్ లబ్దిదారులు రేషన్ లబ్దిదారులు ఉన్నారు. ఇందులో ఎన్ఎఫ్ఎస్ఏ కింద 1,91,69,000 68%మంది, రాష్ట్రకార్డులకు సంబంధించి 91,30,000లో 32 శాతం మంది ఉన్నారు. అయితే వీటిలో ఈ కేవైసి పూర్తిచేసింది 70.80శాతం మాత్రమే. అయితే మిగిలిన 30శాతం పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనవరి 31వ తేదిలోగా పూర్తిచేయాలంటూ అధికారులు ఆదేశాలు అయితే ఇచ్చారు, కానీ గడువులోగా పూర్తికాకపోతే పరిస్థితి ఏమిటన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా గడువు కూడా చాలా తక్కువగా ఉందని, మరికొంత కాలం పొడగించాల్సిన అవసరం ఉందని పలువురు రేషన్ డీలర్లు అభిప్రాయపడుతున్నారు. ఎవరైనా ఆధార్ లింక్ చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ రేషన్‌కార్డుతో ఆధార్ కార్డు సీడింగ్ చేసుకోని ఖాతాదారుల రేషన్‌కార్డును నకిలీగా భావించి ప్రభుత్వం తొలగించనుంది.

## విద్యా మంత్రిగా కోదండరామ్?



ఒక్కడి కోసమే కేబినెట్ విస్తరణ
మరో డిప్యూటీ సిఎంగా బిసికి అవకాశం
**ఎన్నికల తర్వాతే పూర్తిస్థాయి మంత్రి మండలి!**
**కోదండరామ్‌ను కలుస్తున్న ఉపాధ్యాయసంఘాల నేతలు, ఉపకులపతులు**

**హైదరాబాద్, జనవరి 27,ప్రభాతవార్త:** సమ్మక్క 'పున్నమి"లోగా కోదండరామ్ విద్యాశాఖ మంత్రిగా పగ్గాలు పట్టుకొంటాడనే ప్రచారం ఉపందుకొంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో ఇప్పటికే తనతో పాటు 12 మంది కొలువుదీరారు. మంత్రి మండలిలో ఇంకా ఆరు ఖాళీలు ఉన్నాయి.పూర్తిస్థాయి మంత్రి మండలి విస్తరణ చేసే విషయంలో ఇంకా కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన సంకేతాలు రాలేదు. మరోవైపు డిప్యూటీ సింఎగా బిసిలకు అవకాశాలు కల్పించాలనే అంశం కూడా అధిష్ఠానం పరిశీలిస్తున్నది. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు అనుగుణంగా బిసిలకు టికెట్లు కేటాయించలేదనే ఒకే ఒక్క కారణంగా బిసిలకు మంత్రి మండలిలో ప్రాధాన్యత ఇవ్వాడానికి సుముఖంగా ఉన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి బెర్త్ పొన్నం ప్రభాకర్‌కు లేదా మహేష్‌కుమార్‌గౌడ్ దొరుకుతుందని ప్రచారం కూడా జరుగుతోంది. ప్రస్తుతం మంత్రి మండలివిస్తరణ కేవలం కోదండరామ్ మాత్రమే పరిమితం చేయాలనే భావనతో హైకమాండ్ ఉంది. రాష్ట్రంలో గవర్నర్ కోటాలో గురువారం కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలుగా నియమిస్తూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. శనివారం కోదండరామ్ సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలవడంలో ఇక ఆయన మంత్రి మండలిలోకి తీసుకోవడమే తరువాయి అనే ప్రచారం కూడా వేగంగా జరుగుతోంది. కాంగ్రెస్ అలయెన్స్ పార్టీలకు సముచిత గౌరవం ఇస్తుందనే సంకేతాలు దేశంవ్యాప్తంగా పంపాల్సిన అవసరం అనివార్యంగా కాంగ్రెస్‌కు మారింది. ఓవైపు బిహార్‌లో నితిష్ మరోవైపు పశ్చిమబెంగాల్‌లో మమత, ఆప్ పార్టీలు దూరం అవుతుండంతో కాంగ్రెస్ దిద్దుబాటు చర్యలు క్షేత్రస్థాయినుంచి చేపడుతోంది. ఇండియా కూటమిలో లుకలుకలు వుండటంతో ≫2

## పదేళ్లయినా తీరని విభజన సమస్యలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం విభజన హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుమార్లు కేంద్రహోంశాఖ మధ్యవర్తిత్వంలో జరిగిన సమావేశాలు అసంపూర్తిగా మిగిలిపోవడంతో విభజన సమస్యలు తీరకుండానే ఉండిపోయాయి. వీటికి ఇంకా ఏడాదే గడువు ఉండటంతో ఇరు తెలుగు రాష్ట్రాలకు చిక్కులు తప్పేలా లేవని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తై కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్రంలో పూర్థిస్తాయి బడ్జెట్, పెండింగ్ అంశాలపై ప్రభుత్వ బిజీ అవనుంది. దీంతో చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు తీరితే చట్ట సవరణ నివార్యమేనని రాజ్యాంగ నిపుణుల భావనగా ఉంది. ఆంధ్రప్రదేవ్ పునర్విభజన చట్టంలోని 9వ షెడ్యూలలోని సంస్థల విభజన, ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. కేవలం 53 సంస్థలకు చెందిన వివాదాలే పరిష్కారానికి నోచుకోగా మిగిలిన వాటి విషయంలో ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం



**అనేక అంశాలు పెండింగ్‌లోనే**
**జూన్‌తో ముగియనున్న గడువు**
**చట్ట సవరణ కావాల్సిందే**
**షెడ్యూల్ 9, 10లలో పేరుకుపోతున్న పెండింగ్‌లు**
నగదు, ఆస్తులపై వీడని పీటముడులు

కుదరడంలేదు. ఆస్తుల విషయంలో భిన్నాభిప్రాయాలు సమస్యను జఠిలం చేస్తున్నాయి. 10వ షెడ్యూలలోని అంశాలు ఇంకా సయోధ్యకు రాకపోవడంతో వాటిపై కూడా అయోమయం నెలకొంది.

కాగా వచ్చే ఏడాది జూన్ 2లోగా ఆస్తులు, అప్పులు, ఇతర పంపకాలు పూర్తి కావాలి. చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం ఈ విభజనను పూర్తి చేయాల్సి ఉంది. ఏపీ భవన్‌కు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. షెడ్యూల్ 9లోని 91 సంస్థలలో 68 సంస్థలపై ఏకాభిప్రాయం వ్యకనతమైంది. ఈ సంస్థలను ఒకేసారి విభజించాలన్న ఏపీ కోరిక నేపథ్యంలో జాప్యం నెలకొంది. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొని ఏకాభిప్రాయం వ్యకనతం చేయని పక్షంలో చట్టం ద్వారా అధికారాల మేరకు ఆదేశం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. ఇలాగే గతంలో హోంశాఖ ఉన్నత విద్యా మండలి విభజన విషయంలో ఉత్తర్వులు ఇచ్చింది. విభజన చట్టంలో పొందుపర్చని ≫2



కుమార్, అరుణకుమారి, శ్రీరామ్ వెంకటేశ్

## ఇఎపిసెట్ కన్వీనర్‌గా డీన్ కుమార్

**ఐసెట్, ఎడ్‌సెట్, పిజి సెట్ కన్వీనర్ల మార్పు**
**7 సెట్స్‌కి కన్వీనర్లను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి**
**మే 6 నుంచి సెట్స్ పరీక్షలు ప్రారంభం**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షల కన్వీనర్లను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఈఏపీ సెట్‌గా మారిన ఎంసెట్‌కి తిరిగి ప్రొఫెసర్ డీన్ కుమార్‌నే కన్వీనర్‌గా ఎంపిక చేశారు. మూడు సెట్స్‌కి కొత్త కన్వీనర్లను ఎంపిక చేస్తూ ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ≫2

కౌలు రైతుకు 'భరోసా' కోసం
## ఎపి పంటల సాగు చట్టం తప్పనిసరి

ప్రాథమిక నివేదిక తర్వాతే జిల్లాల పర్యటన
**వ్యవసాయ, గిరిజన, అటవీ శాఖలతో ధరణి కమిటీ సమీక్ష**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలంటే ఏపీలో అమలులో ఉన్న పంటల సాగు హక్కుల చట్టం 2019ని తెలంగాణ ప్రభుత్వం అడాప్ట్ చేసుకోవాల్సిందేనని ధరణి కమిటీ పేర్కొంది. కౌలు రైతులకు ధరణి రికార్డులలో చోటు లేని నేపథ్యంలో వారికి రైతు భరోసా ఎలా వర్తింపజేస్తారనే కోణంలో వ్యవసాయ శాఖను వివరాలు అడిగి తెలుసుకుంది. అయితే కౌలుకు భరోసా ఎలా అనే అంశంతోపాటు రైతు భరోసా తమకు సంబంధం లేదని వ్యవసాయ శాఖ ధరణి కమిటీతో తెలిపింది. కేవలం రైతుల వివరాలు, విస్తీర్ణంతో కటాఫ్ డేట్ రోజు ప్రభుత్వం తమకు ఇచ్చిన వెంటనే రైతుబంధును జమ చేసినట్లు వెల్లడించారు. దీంతో కౌలు రైతుకు రైతు భరోసాపై ఈ కమిటీ సుధీర్ఘంగా చర్చించింది. ఇందుకు పంటల సాగు హక్కుల చట్టాన్ని అడాప్ట్ చేసుకోవాలని నివేదికలో పొందుపర్చనున్నట్లు కమిటీ వెల్లడించింది. వచ్చే నెల 3న సర్వే సెటిల్‌మెంట్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, వక్ఫ్, ఎండోమెంట్ శాఖలతో సమావేశమై చర్చించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆ తర్వాతే ప్రాథమిక నివేదికను ప్రభుత్వఆనికి సమర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రాథమిక నివేదికను ≫2

# అన్ని పథకాలకూ నిధులు

ఆర్థిక ఏడాదిలో రూ. 2,90,861కోట్ల బడ్జెట్‌లో రాబడులు రూ. 2,59,861కోట్లుగా అంచనా వేశారు. ఇందులో డిసెంబర్ నాటికి రూ. 1.30లక్షలకోట్లు సమకూరినట్లు అంచనా. గతేడాది కూడా రూ. 2,45,256కోట్ల రాబడులు అంచనావేయగా ఆర్థిక ఏడాది ముగిసేసరికి రూ. 1,92,097కోట్లు మాత్రమే ఖజానాకు చేరాయి. ఇందులో పన్నుల ఆదాయం రూ. 1.26లక్షల కోట్లుగానే ఉంది. కేంద్ర పన్నుల్లో వాటా రూ. 13,994కోట్లు వచ్చాయి. భూముల విక్రయాలు, ఇతర మార్గాల్లో రూ. 19553కోట్లు అంచనా వేసుకోగా అవి విజయవంతమయ్యాయి. కాగా, కేంద్ర గ్రాంట్లు నికరంగా ఏనాడూ రూ. 11వేల కోట్లకు మించడంలేదు. దీంతో నికర ఆదాయం ఏడాదికి రూ.1.50లక్షల కోట్లకు చేరడం కూడా కష్టంగానే ఉన్నది. ఇందులోనుంచే ఉద్యోగులకు వేతనాలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లను చెల్లించాల్సి వస్తోంది. మిగతా సొమ్ముతో ఈ సంక్షేమ పసథకాలన్నీ అమలు చేయాలి. ఈ ఆర్థిక ఏడాది రాబడుల్లో పారదర్శకత పెంచితే మరో 20శాతం పెరగొచ్చని అంచనా.

**గ్యారెంటీలకు ఇలా...అదనంగా రూ. 50వేలకోట్లు..**

రాష్ట్రంలో రూ. 2లక్షల రుణమాఫీకి అర్హులైన రైతులు దాదాపు 36లక్షలు ఉండొచ్చని అంచనా. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ. 38,398కోట్లు అవసరమని అంచనా వేస్తున్నారు. ఇక 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేతను గమనిస్తే ఈ కేటగిరీలో ఉన్న కుటుంబాల సంఖ్య 70లక్షల వరకు ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ పథకానికి రూ. 2500కోట్లనుంచి రూ. 3వేల కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉన్నది. ఇక రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌ను గమనిస్తే ఏడాదికి 3200కోట్లు ఖర్చవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో 52లక్షల సిలిండర్లు వినియోగంలో ఉన్నాయి. ప్రస్తుతం సిలిండర్ ధర అటూఇటుగా రూ. 960గా ఉంది. సబ్సిడీగా ప్రభుత్వం రూ. 480ని ఒక్కో సిలిండర్‌పై ప్రభుత్వం భరించాల్సి రానుంది. రైతుభరోసా పథకంలో భాగంగా ఎకరాకు రూ. 15వేలను ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటివరకు బీఆర్ఎస్ సర్కార్ ఏడాది రెండు దశల్లో ఎకరాకు రూ. 10వేలను అందజేసింది. దీంతో ప్రభుత్వంపై అదనంగా రూ. 7500కోట్ల భారం ఏడాదికి నమోదు కానుంది. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేల భృతిపై కూడా కార్యాచరణ చేస్తోంది. దీనికి విధివిధానాలు ఖరారు కావాల్సి ఉంది. ఉపాధిహామీ పథకంలో రాష్ట్రంలో జాబ్ కార్డు ఉన్న అబ్దిదారులు 52.92 లక్షలమంది ఉన్నారు. ఇందులో రైతుబంధు పొందుతున్న వారిని మినహాయిస్తే మిగిలిన 18లక్షల మందికి ఏడాదికి 12వేల చొప్పున రూ. 2160కోట్లకుపైగా చెల్లించాల్సి రానున్నది.

**మొత్తంగా మరో కోటి మంది కొత్త లబ్ధిదారులు...**

ఇక ప్రజాపాలన దఖాస్తుల స్వీకరణతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలనుంచి అర్జీలను స్వీకరించిన సంగతి తెలిసిందే. ఆరు గ్యారెంటీలపై భారీగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరాయి. జనవరి 6 నాటికి మొత్తం దరఖాస్తులు 1,28కోట్లకుపైగా నమోదయ్యాయి. ఇందులో గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లకు ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. వీటిని డేటా ఎంట్రీ చేస్తున్న ప్రభుత్వం లబ్దిదారుల గుర్తింపునకు మార్గదర్శకాల ఖరారు చేయాల్సి ఉంది. అయితే ప్రాథమికంగా ఆయా పథకాలకు ఎంత మొత్తం అవసరమవుతుందనే అంశాలపై ప్రభుత్వం విస్తృత కసరత్తు చేస్తోంది. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలతో మేలు చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ఆర్థిక భారంపై అధికారులు అంచనాలు సిద్దం చేస్తున్నారు. బడ్జెట్ సమీక్షలలోనే వీటిపై స్పష్టత తీసుకొచ్చి వాస్తవితకతో కేటాయింపులు చేయాలని భావిస్తున్నారు. అదేవిధంగా రానున్న బడ్జెట్‌లో కళాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్దిదారులకు నగదుతోపాటు తులం బంగారం ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు నిధులను కేటాయించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమీక్షకు ఆటోలో వెళ్తున్న మాజీ మంత్రి కెటిఆర్

# లక్షతో పాటు తులం బంగారం

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై సమీక్షలో సిఎం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి సూచించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గిరిజన, వెనుకబడిన, మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి సచివాలయంలో శనివారం రేవంత్‌రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా సంక్షేమ శాఖలకు అవసరమైన నిధులను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించి అవసరానికి అనుగుణంగా గ్రీన్ ఛానల్ ద్వారా బడ్జెట్‌లో కేటాయించిన నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు కావాల్సిన నిధులను అంచనా వేసి అందుకు సంబంధించిన ప్రతిపాదనలతో పూర్తి స్థాయి బడ్జెట్‌కు రూపకల్పన చేయాలని తెలిపారు. ఈ అంచనా వ్యయాన్ని ఆధారంగా చేసుకుని వాటికి బడ్జెట్ నిధులను విడుదల చేద్దామని పేర్కొన్నారు. అదేవిధంగా సొంత భవనాలు లేకుండా అద్దె బిల్డింగ్‌లలో కొనసాగుతున్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అటువంటి గురకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను ఏర్పాటు చేద్దామన్నారు. ఇందుకు గాను అవసరమైన చోట సొంత భవనాలను నిర్మించేందుకు వీలుగా కావాల్సిన స్థలాలను గుర్తించాలని తెలియచేశారు. ఎవీటి వ్యయానికి సంబంధించి అంచనాలను సైతం సిద్ధం చేయాలన్నారు. కాగా కల్యాణలక్ష్మి పథకం ద్వారా నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వీటికి గాను వాస్తవంగా ఎంత వ్యయం అవుతో అనేదానిపై అంచనాలను రూపొందించి, ఆ మేరకు బడ్జెట్ కేటాయింపులు జరపాలని సూచించారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని పార్లమెంటరీ నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా చేసుకుని అక్కడ బిసి స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసే అంశంపై సాధాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. వాటిని పరిశీలించిన తదుపరి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సంబంధిత సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ

కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జల సంఘం, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులతో పాటు, రాష్ట్రంలోని ఇరిగేషన్ ఇంజనీర్లతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. రెండు, మూడు రోజుల్లోనే వీరందరితో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. తనతో పాటు ఇరిగేషన్ మంత్రి కూడా ఈ సమావేశంలో పాల్గొంటామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి కుంగిన ఫిల్లర్లను రిపేరు చేయిస్తే సరిపోతుందా... లేదా ఉన్నవి తొలిగించి కొత్తవి కట్టాలా... కొన్నింటిని రిపేర్లు చేసి కొన్నింటిని కొత్తగా నిర్మిస్తే సరిపోతుందా... అనేది ఈ కమిటీతో సమగ్రంగా అధ్యయనం చేయిస్తామన్నారు.

కృష్ణా జలాల్లో మన రాష్ట్ర నీటి వాటాలు, కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు కృష్ణ జలాలకు సంబంధించి జరిగిన సమావేశాలు కెఆర్ఎంబీ అజెండాలు, చర్చల వివరాలు, మినిట్స్, నిర్ణయాలు, ఒప్పందాలన్నింటిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను సిఎం ఆదేశించారు. వీటన్నింటిపై అఖిలపక్ష సమావేశంలో చర్చిద్దామని సిఎం అన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కెఆర్ఎంబీకి అప్పగించినట్లు వస్తున్న ఆరోపణలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఏ ప్రాజెక్టు అప్పగించలేదని, ఎలాంటి ఒప్పందాలపై సంతకాలు చేయలేదని అధికారులు సిఎంకు వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 45 రోజులైందని, ఈ కొద్ది రోజుల్లోనే ఎప్పుడు కృష్ణా బోర్డుతో మీటింగ్లు జరిగాయి... ఎవరు హాజరయ్యారు... ఏమేం నిర్ణయాలు తీసుకున్నారు? మాకు తెలియకుండా అధికారులేమైనా నిర్ణయాలు తీసుకున్నారా? మీ విభాగం మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే మీరేం చేస్తున్నారు' అంటూ ఇరిగేషన్ అధికారులపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రాజకీయ పార్టీగా రాజకీయ విమర్శలు చేయడం వేరు... శాఖాపరంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమకు ఎన్ని నీళ్లు పోతున్నాయి. కృష్ణా జలాల్లో ఎంత వాటా ఉందో వాళ్లకు తెలియదా? వాటాకు మించి నీటిని తోడుకుపోతుంటే పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో... అఖిలపక్ష సమావేశంలో చర్చకు పెడుదామని సిఎం అన్నారు. ప్రాజెక్టుల వారీగా ఆయకట్టు వివరాలలో కొంత గందరగోళం ఉందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పెండింగ్ ప్రాజెక్టులపై వివరాలను అధికారులకు సిఎంకు నివేదించారు. ప్రాధాన్యతలవారీగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై సిఎం ఆరా తీశారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ఎందుకు ముందుకు సాగడం లేదని అధికారులను ప్రశ్నించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైనంత త్వరగా ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయల్‌సాగర్, నారాయణపేట కొడంగల్ లిఫ్టులను ప్రస్తావించి, తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టుల జాబితాను తయారు చేయాలని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ముందున్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులను వందశాతం పూర్తి చేయాల్సిందేనని అన్నారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శనివారం ఎర్రకోటవద్ద భారత్ పర్వ్‌లో కళాకారుల నృత్య ప్రదర్శనలు

# ఇపిసెట్ కన్వీనర్‌గా డీన్ కుమార్

కన్వీనర్ల పేర్లను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు శనివారం ప్రకటించారు. మే నెలలోనే కొన్ని సెట్స్‌ను నిర్వహించనుండగా.. జూన్‌లో మరికొన్నింటిని నిర్వహించనున్నారు. మే 6న ఈసెట్‌తో సెట్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్‌తో ముగియనున్నాయి. మే 06న ఈసెట్ పరీక్షను ఉస్మానియా వర్సిటీ నిర్వహించనుండగా కన్వీనర్‌గా ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ నియమితులయ్యారు. మే 9 నుంచి 13 వరకు ఈఏపీ సెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహిస్తుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి డీన్ కుమార్‌ను నియమించారు. మే 23న ఎడ్ సెట్ పరీక్షను మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. జూన్ 03న జరిగే లాసెట్, పీజీలాసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహిస్తుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి విజయలక్ష్మిని నియమించారు. జూన్ 4, 5 తేదిల్లో ఐ సెట్ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తుంటే.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారిని నియమించారు. జూన్ 6 నుంచి 8 వరకు పీజీ ఈసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహించనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఏ అరుణ కుమారిని నియమించారు. జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహించనుండగా.. ప్రొఫెసర్ రాజేష్ కుమార్‌ని నియమించారు. సెట్స్‌కి సంబంధించిన పూర్తి నోటిఫికేషన్ షెడ్యూల్‌ను, ఎలిజిబిలిటీ వివరాలను, రిజిస్ట్రేషన్, పరీక్ష ఫీజు వివరాలను కొత్తగా నియమితులైన కన్వీనర్లు నెలాఖరు నుంచే జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# విద్యా మంత్రిగా కోదండరామ్?

తమకు మద్దతు ఇచ్చిన పార్టీలను దూరం చేసుకోవద్దనే వ్యూహంలో భాగంగా తెలంగాణలో మంత్రి మండలి విస్తరణ అనివార్యంగా మారింది. కోదండరామ్‌కు విద్యాశాఖ కేటాయిస్తారనే స్పష్టమైన సంకేతాలు రావడంతో పిఆర్‌టియు తోపాటు పలు ఉపాధ్యాయసంఘాల నేతలు ఆయనను కలిసి శనివారం అభినంధనలు తెలిపాయి. దీనికి తోడు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి తోపాటు ఉస్మానియా, శాతవాహన, పాలమూరు, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాల కులపతులు కూడా ఆయనను కలుసుకోవడంతో కోదండరామ్ కోసం ప్రత్యేకంగా మంత్రి మండలి విస్తరణ చేసే అవకాశాలు ఉన్నట్లుజరిగే ప్రచారంకు బలం చేకూరుతోంది. ప్రొఫెసర్ కోదండరామ్ తెలంగాణ ఉద్యమ జెఏసి కన్వీనర్‌గా పనిచేసిన వ్యక్తి కావడంతో గుంపులో ఒక వ్యక్తిగా కాకుండా ప్రత్యేకంగా ఆయన కోసమే విస్తరణకు అవకాశం ఇచ్చి గౌరవించాలనే తలంపుతో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన కోదండరామ్ సమైక్యాంధ్ర ఉద్యమానికి ప్రతిఘటనగా జరిగిన ఉద్యమంలో కీలకభూమికను నిర్వహించారు. 9 డిసెంబర్ 2009 తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని కేంద్ర మంత్రి చిదంబరం ప్రకటన చేయడం తదనంతరం సమైక్యాంధ్ర ఉద్యమం చెలరేగడంతో కేంద్రం వెనక్కి తగ్గడంతో తెలంగాణ జెఏసి ఏర్పాటు అనివార్యమైంది. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి ఇంటికి వెళ్ళి జెఏసి ఏర్పాటు చేయడంతోపాటు దానికి s చైర్మన్‌గా ముద్దసాని కోదండరామ్‌ను ఎంపిక చేసుకుని ఆయన సార్థ్యంలో పలు ఉద్యమాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ప్రజా సంఘాల ఆలోచనలకు అనుగణంగా పాలన చేయాలనే విధానం అనుసరిస్తున్నది. ప్రజాసంఘాల ప్రతినిధిగా కోదండరామ్‌కు గుర్తింపు పొందారు. ప్రొఫెసర్ కోదండరామ్ విద్యావేత్తగానే కాకుండా విద్యారంగంలోని మౌళిక సంస్కరణల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి టిచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటన వేయనున్నది. ఈ నియమకాలు కూడా పారదర్శకంగా జరపడానికి ఆయన నాయకత్వంలో పరీక్షలు జరుపాలనే యోచనతో ఉన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల ముందు ఈ డిఎస్‌సి నోటిఫికేషన్ వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

# పదేళ్లయినా తీరని విభజన సమస్యలు

అంశాలపై కూడా పీటముడి వీడటంలేదు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సిగరేణి కాలరీస్, అప్మెల్‌ల విభజనతోపాటు ఉమ్మడి సంస్థలలోని వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లింపులు, నగదు నిల్వల పంపిణీ, విభజన, విదేశీ ఆర్థిక సంస్థల నిధులతో నిర్మించిన ప్రాజెక్టుల రుణాలు, బియ్యం సబ్సిడీలలో భాగంగా తెలంగాణ పౌరసరఫరాలనుంచి ఏపీ పౌరసరఫరాల సంస్థకు నగదు క్రెడిట్ వంటి అంశాలలో సమస్యలు పరిష్కారానికి నోచడంలేదు. అదేవిధంగా పన్ను రాయితీలు, విద్యా సంస్థల ఏర్పాటు, ఇతర ఆర్థికపరమైన అంశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత కోరుతోంది. లేని పక్షంలో గడువు ముగిస్తే ఎదురయ్యే పరిణామాలపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీతో చర్చలో భాగంగా ప్రస్తావించారు. కానీ గతంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కమిటీ సమావేశంలో ఎటూ తేలకుండానే ముగించిన ఎజెండాతోపాటు, కొత్తగా పలు అంశాలను చేర్చి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కోరుతోంది. అయితే కేంద్రం తాజాగా బడ్జెట్ రూపకల్పన, ఆయోధ్య ఆలయం ప్రారంభోత్సవం, ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల బిజీలో ఉంది. దీని తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే పరిణామాలు మెండుగా ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కొంత సమాచారంతో కేంద్ర హోంశాకు నివేదించింది. వచ్చేజూన్‌లోగా సమస్యలు తీరని పక్షంలో చట్ట సవరణ అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో ఇరు తెలుగు రాష్ట్రాలుచొరవ చూపితేనే ఆయాసమస్యలు తీరే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు సలహా ఇస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.తదియ ఉ.6.11, మఖ మ.3.52
వ.రా.12.53-2.42
దు.సా.4.33-5.18, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.10-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్తుకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పొదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పట్టుదలతో శ్రమిస్తారు, కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్తులాభం.

**కుంభం:** నిష్కారణ భయం వేధిస్తుంది. జమాఖర్చులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు. వాహన యోగం

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎపి పంటల సాగు చట్టం తప్పనిసరి

ప్రభుత్వానికి అందజేసిన తర్వాతే జిల్లాలకు పయణమై క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు కమిటీ తెలిపింది. రాష్ట్రంలో అటవీ, రెవెన్యూ రికార్డులలో భూముల తేడాలున్నాయని, ధరణిలో పొందుపర్చిన అటవీ భూములలో తేడాలు సుస్పష్టమని కమిటీ అటవీ శాఖను అడిగి వివరాలను నమోదు చేసింది. రెవెన్యూ శాఖతో సమన్వయం ఎందుకు సాధ్యం కాలేదనే వివరాలను తెలుసుకున్నారు. ధరణిలో రికార్డుఉలు నమోదు కాని నేపథ్యంలో అటవీ భూములకు చిక్కులు తలెత్తడం ఖాయమని కమిటీ పేర్కొంది. ఇక గిరిజనుల పోడు, ఆర్వోఎఫ్ఆర్ యాక్టు ద్వారా పట్టాల జారీకి చెందిన వివరాలు ధరణిలో లేవని గురినంతచి వాటి వివరాలను తెలుసుకున్నారు.

వ్యవసాయ, గిరిజన, అటవీ భూముల్లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ధరణి కమిటీ అభిప్రాయపడింది. ఆయా శాఖల్లోని భూముల వివరాలను పున:పరిశీలించాలని, ధరణిలో క్లియర్ చేసిన ఆయా అంశాలకు చెందిన వివరాలను సమగ్రంగా రెడీ చేయాలని ఆదేశించారు. వాటి ఆధారంగా త్వరలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. శనివారం ధరణి కమిటీ వ్యవసాయ, గిరిజన సంక్షేమ, ఫారెస్టు శాఖల అధికారులతో సమావేశమైంది. ఈ భేటీలో రైతు భరోసా, భూమి హద్దులు, పోడు పట్టాల అంశాలను చర్చించారు. ధరణిలో క్షేత్రస్థాయి సమస్యల గురించి కలెక్టర్లతో సమాచారం సేకరించిన ధరణి పునర్నిర్మాణ కమిటీ శనివారంనాటి సమావేశంలో మరింత సమాచారం సేకరించింది. రెవెన్యూ శాఖతో, భూములతో సంబంధం ఉన్న శాఖలతో సమావేశమై కీలక వివరాలను గుర్తించింది. రాష్ట్రంలో ఉన్న అటవీ భూములు, వాటి సరిహద్దుల సమస్యలు, ధరణిలో ఉన్న వివరాలు, పోర్టల్‌తో ఆయా భూములకు కల్గిన నష్టాలు, లాభాలు, ప్రయోజనాలు, లోపాలపై సమగ్ర సమాచారం సేకరించారు. పోడు పట్టాలు, రికార్డుల నిర్వహణపై కూడా సమావేశం కీలక విషయాలను చర్చించింది. రైతులకు అందిస్తున్న రైతు భరోసా, లబ్దిదారులు, కొత్త రైతులు, కొత్తగా వ్యవసాయ భూముల నమోదు తదితరాలను చర్చించారు.

తొలిసారిగా ఈ నెల 24న కలెక్టర్లతో సమావేశమైన కమిటీ శనివారంనాడు కీలకమైన మూడు శాఖలతో భేటీ నిర్వహించింది. ఈ సమావేశంలో ముఖ్య అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం అందుతున్న సేవలు, సాఫ్ట్‌వేర్ వినియోగిస్తున్న విధానం, సమస్యలపై చర్చించారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించేందుకు అవలంభిస్తున్న రికార్డులు, భూముల సమాచారం సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:27/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 818715
2nd Prize Rs.7000/- 50778
3rd Prize Rs.3500/-
06444 11834 15766 35885 40717
51927 54542 61506 93254 94493
4th Prize Rs.200/-
0850 1112 2240 4681 4839 5906 6429
6956 9397 9838
5th Prize Rs.100/-
2837 3647 4703 5410 6337 6899 7778
8178 8883 9981
6th Prize Rs.50/-
0060 1524 2850 4594 5733 7930 8806
0072 1740 2969 4598 5836 7933 8867
0095 1818 3126 4732 5880 7946 9103
0391 1827 3174 5095 6023 7970 9177
0477 1889 3405 5114 6347 8055 9260
0493 1993 3607 5211 6383 8082 9309
0581 2081 3632 5224 6443 8122 9390
0657 2103 3750 5275 6445 8176 9420
0715 2186 3811 5333 6716 8324 9492
0896 2198 3851 5397 7066 8386 9751
0998 2308 4005 5537 7227 8463
1078 2313 4274 5663 7348 8475
1091 2525 4379 5681 7675 8698
1209 2635 4392 5685 7726 8727
1214 2833 4508 5730 7866 8798

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 272797
2nd Prize Rs.7000/- 47709
3rd Prize Rs.3500/-
13824 26109 33222 49285 63729
67056 74360 83415 94214 97513
4th Prize Rs.200/-
1006 2821 3047 4330 4907 5072 5401
5795 7713 7850
5th Prize Rs.100/-
0152 0202 2872 3797 5097 5586 6658
7119 7204 7441
6th Prize Rs.50/-
0130 1959 3793 4791 6155 7422 8992
0214 2124 3946 4798 6386 7853 9085
0412 2353 4161 4807 6422 7855 9304
0462 2387 4178 4862 6572 7864 9312
0566 2570 4183 4879 6608 7970 9588
0637 2743 4185 4935 6627 8043 9681
0641 2970 4196 4956 6790 8064 9731
0787 3044 4312 5172 6886 8387 9772
0948 3121 4395 5226 6896 8437 9960
1056 3226 4448 5325 6941 8482 9968
1413 3252 4454 5581 7005 8545
1415 3330 4562 5600 7109 8662
1426 3507 4682 5735 7131 8805
1760 3525 4763 5988 7253 8812
1818 3693 4764 6052 7401 8865

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:27/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 193429
2nd Prize Rs.7000/- 91880
3rd Prize Rs.3500/-
00261 30260 65163 67707 70337
71293 78345 93934 94593 96375
4th Prize Rs.200/-
0557 1161 2471 4281 4779 5020 5270
5533 6585 9758
5th Prize Rs.100/-
1257 2101 2133 4327 5604 5862 6624
8603 8672 9145
6th Prize Rs.50/-
0143 2031 3089 4929 6052 7543 8804
0280 2143 3213 4990 6091 7665 8977
0312 2170 3297 4995 6169 7765 9055
0320 2246 3577 5036 6250 7817 9162
0373 2369 3761 5164 6373 7838 9279
0376 2433 3795 5259 6543 7942 9504
0626 2470 3895 5372 6785 8026 9585
0813 2487 4001 5399 7044 8131 9645
1066 2547 4043 5438 7195 8239 9656
1106 2575 4372 5445 7275 8369 9667
1132 2603 4451 5539 7327 8597
1321 2640 4458 5767 7330 8605
1355 2690 4513 5807 7484 8611
1509 2757 4740 5840 7518 8705
1567 3020 4795 5864 7539 8723

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 431772
2nd Prize Rs.7000/- 71748
3rd Prize Rs.3500/-
09678 20689 23235 26044 41490
44228 77365 82866 89449 99943
4th Prize Rs.200/-
0431 0621 2243 2849 2904 6914 7659
7671 7983 8672
5th Prize Rs.100/-
0216 0613 0620 3801 4536 4958 6592
6886 7024 8528
6th Prize Rs.50/-
0237 1687 3270 4858 5928 7387 8724
0445 1720 3340 4943 6018 7452 8742
0632 1762 3389 4967 6117 7760 8775
0656 1811 3562 5025 6499 7889 8866
0694 1872 3657 5083 6541 8168 8896
0775 1991 3708 5100 6609 8187 9241
0800 2044 3713 5145 6683 8243 9396
0860 2067 3746 5256 6732 8317 9713
1002 2201 3865 5362 6813 8318 9807
1039 2266 4032 5420 6945 8325 9970
1351 2294 4076 5462 6969 8338
1369 2632 4144 5485 7006 8502
1455 2833 4353 5493 7011 8510
1472 3143 4456 5531 7017 8546
1475 3205 4720 5849 7262 8610

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 532355
2nd Prize Rs.7000/- 78753
3rd Prize Rs.3500/-
01927 09622 16821 29618 43991
54732 54913 71208 81796 99907
4th Prize Rs.200/-
0219 0925 1538 1871 2806 4040 6298
8401 8902 9120
5th Prize Rs.100/-
2580 4225 4733 5986 6572 6788 7828
8755 8776 9627
6th Prize Rs.50/-
0005 1280 2905 3996 5981 8074 9276
0037 1378 3153 4084 6185 8138 9389
0040 1414 3196 4224 6224 8406 9439
0125 1651 3235 4287 6255 8450 9498
0152 1747 3363 4393 6326 8613 9659
0162 1791 3364 4455 6690 8629 9711
0190 1899 3370 4634 7093 8651 9748
0248 2257 3385 4747 7122 8716 9823
0459 2282 3418 5080 7356 8782 9890
0498 2287 3497 5349 7480 8862 9937
0674 2374 3522 5504 7525 8961
0763 2479 3803 5623 7529 9057
0874 2694 3836 5785 7616 9069
1026 2847 3857 5810 7858 9076
1253 2892 3883 5885 8030 9273

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 697631
2nd Prize Rs.7000/- 10542
3rd Prize Rs.3500/-
07513 23601 30486 39258 57217
71363 74847 86118 88382 90348
4th Prize Rs.200/-
0284 1409 2209 2357 2366 3152 3193
3679 4331 4648
5th Prize Rs.100/-
0101 0819 1617 3740 3892 4615 5816
7929 8189 8980
6th Prize Rs.50/-
0083 1755 3709 4958 5800 6623 8279
0184 1835 3757 4961 5810 6901 8433
0649 1846 3844 5067 5878 6919 8634
0689 1858 3896 5097 5990 6963 8912
0889 2036 3943 5165 6032 6965 8957
0932 2420 3981 5320 6063 6983 9078
1010 2439 3997 5403 6103 7147 9518
1041 2756 4183 5407 6177 7161 9526
1133 2825 4202 5419 6264 7266 9571
1207 2846 4229 5441 6351 7490 9588
1282 3050 4272 5466 6403 7543
1450 3178 4349 5485 6479 7632
1559 3196 4611 5684 6498 7823
1609 3216 4823 5753 6531 8225
1729 3519 4912 5776 6554 8235

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 761473
2nd Prize Rs.7000/- 89631
3rd Prize Rs.3500/-
20488 21209 21368 37209 55653
61715 64042 70517 79056 92351
4th Prize Rs.200/-
1514 1973 2467 3970 5163 6565 6813
7670 7757 8776
5th Prize Rs.100/-
0261 2396 4397 4453 4613 5232 6285
7598 7610 9682
6th Prize Rs.50/-
0010 1654 3538 5028 6625 7775 9386
0026 1849 3604 5060 6710 7852 9412
0137 1965 3665 5158 6763 8004 9572
0257 2007 3701 5283 6768 8093 9604
0372 2023 3733 5497 6789 8615 9616
0530 2157 3862 5583 7036 8639 9856
0563 2325 3897 5731 7108 8722 9864
0569 2536 3999 5826 7215 8742 9902
0629 2567 4139 6060 7254 8839 9915
0632 2648 4157 6155 7336 8896 9930
0764 2788 4198 6201 7384 8912
0776 2846 4529 6265 7386 8926
0819 2924 4681 6429 7432 9102
1162 2934 4830 6543 7586 9123
1480 3173 4928 6596 7679 9346

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 929327
2nd Prize Rs.7000/- 36163
3rd Prize Rs.3500/-
17127 39464 43603 47754 54965
61669 67722 73023 74306 97662
4th Prize Rs.200/-
0636 1252 2754 3085 3252 7556 8675
9188 9329 9881
5th Prize Rs.100/-
1799 2843 3229 4159 4165 5800 7410
8085 8236 9524
6th Prize Rs.50/-
0161 1357 3138 4851 5775 7762 9367
0260 1376 3181 4910 5818 7857 9389
0386 1382 3447 5011 5936 7981 9459
0459 1539 3464 5017 5945 8047 9573
0555 1961 3475 5079 5948 8099 9768
0634 1999 3838 5193 6018 8237 9827
0668 2010 3895 5221 6675 8256 9898
0777 2074 3921 5242 6766 8386 9937
0804 2127 4097 5403 6776 8659 9948
0935 2254 4362 5518 6825 8694 9977
1096 2395 4389 5537 7047 8770
1212 2750 4520 5542 7218 8788
1241 2863 4557 5620 7270 8929
1242 2898 4637 5740 7508 9253
1277 3101 4817 5772 7522 9276

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:27/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 352944
2nd Prize Rs.7000/- 78137
3rd Prize Rs.3500/-
18760 27011 28255 30053 60532
65595 74891 79641 89196 97379
4th Prize Rs.200/-
3240 3751 4476 5251 5588 6029 7539
9150 9331 9471
5th Prize Rs.100/-
0197 0257 0262 2851 3968 4037 4365
4648 5858 8549
6th Prize Rs.50/-
0024 1797 3076 4603 6282 7512 9317
0192 1831 3137 4783 6435 7584 9330
0314 2039 3256 4902 6473 7699 9336
0633 2167 3280 5114 6479 7712 9581
0720 2277 3306 5387 6795 8005 9630
1051 2291 3312 5389 6919 8108 9645
1189 2341 3721 5556 6991 8352 9725
1359 2348 3776 5717 7025 8354 9750
1467 2444 3814 5796 7049 8500 9798
1514 2609 3886 5883 7076 8765 9988
1580 2762 3900 6074 7166 8787
1624 2780 3949 6092 7244 8917
1648 2798 4185 6101 7290 9037
1769 2994 4243 6197 7341 9145
1793 2996 4298 6274 7404 9245

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 643743
2nd Prize Rs.7000/- 75332
3rd Prize Rs.3500/-
07710 37117 39145 56900 60281
60385 72309 74867 77003 99373
4th Prize Rs.200/-
1240 3426 4404 4442 5331 8565 8924
9447 9800 9961
5th Prize Rs.100/-
0181 1018 3417 4293 4509 6171 6751
6826 7172 8773
6th Prize Rs.50/-
0058 1465 2706 3883 5819 7534 9149
0096 1607 2850 3968 5914 7545 9170
0308 1743 2854 3974 5953 7648 9186
0373 1764 2859 4001 6136 7828 9189
0625 1765 3092 4075 6213 8252 9194
0747 1886 3107 4204 6259 8291 9516
0749 1892 3159 4398 6441 8300 9548
0788 1992 3400 4452 6447 8696 9601
0833 2023 3502 4546 6512 8742 9602
0844 2095 3587 4813 6588 8770 9939
0973 2331 3613 4872 6917 8902
1096 2398 3648 5189 6966 8928
1164 2515 3733 5299 7115 8931
1269 2537 3795 5380 7249 9009
1413 2554 3808 5394 7340 9089

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:27/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 843200
2nd Prize Rs.7000/- 65955
3rd Prize Rs.3500/-
19286 19483 21434 32670 43849
54374 54946 76456 87550 98407
4th Prize Rs.200/-
1115 2465 3421 3756 3826 4348 4735
5011 6979 8983
5th Prize Rs.100/-
0067 2122 2259 2447 3482 4002 4740
5900 8406 9053
6th Prize Rs.50/-
0039 1444 3098 4226 5856 7015 8935
0105 1573 3128 4309 5938 7118 9081
0362 1638 3199 4325 5977 7248 9216
0400 1649 3201 4464 5986 7287 9277
0481 1680 3204 4760 6028 7327 9294
0720 1893 3205 4775 6041 7402 9463
0810 1906 3383 4854 6075 7551 9543
0827 2007 3395 4883 6093 8004 9651
0878 2367 3479 5176 6101 8041 9765
0911 2462 3548 5258 6302 8234 9931
1091 2651 3754 5388 6446 8490
1146 2707 3827 5460 6520 8519
1317 2769 3950 5520 6817 8697
1422 2838 3954 5577 6839 8798
1428 2893 4004 5667 6959 8854

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 475124
2nd Prize Rs.7000/- 31537
3rd Prize Rs.3500/-
18478 18886 29828 42118 53268
53686 64726 75989 86702 97347
4th Prize Rs.200/-
0346 1162 3258 5586 5931 7069 7377
7790 9612 9958
5th Prize Rs.100/-
2133 2710 2825 4383 4589 4611 6171
6853 8492 9503
6th Prize Rs.50/-
0418 1719 3179 4529 5980 7421 8854
0437 2030 3242 4593 6013 7483 8939
0458 2040 3360 4856 6495 7515 9204
0475 2076 3446 4904 6588 7571 9330
0825 2115 3449 5100 6872 7695 9514
0951 2210 3513 5231 7101 7707 9568
1063 2400 3539 5256 7102 7754 9581
1064 2462 3584 5346 7123 7807 9805
1241 2488 3694 5365 7166 7812 9878
1348 2585 3752 5574 7170 7841 9899
1385 2634 3844 5705 7185 7928
1418 3014 3911 5725 7214 8037
1548 3031 3927 5741 7307 8223
1598 3104 4172 5773 7376 8525
1634 3108 4200 5910 7378 8642

### యేడాదిలో సామాజిక వ్యాపారుల రాజధానిగా

# తెలంగాణను మారుస్తాం

## సోషల్ స్టార్టప్ సమ్మిట్ ఇంపల్స్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**కీసర, జనవరి 27, ప్రభాతవార్త:** యేడాదిలో తెలంగాణను సామాజిక వ్యాపారుల రాజధానిగా మారుస్తామని ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం రాంపల్లి దాయరలోని బాల



సోషల్ స్టార్టప్ సమ్మిట్ ఇంపల్స్-2024ను ప్రారంభిస్తున్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

వికాసక సెంటర్ ఫర్ సోషల్ అండ్ రెస్పాన్సిబిల్ బిజినెస్ ప్రాంగణంలో సోషల్ స్టార్టప్ సమ్మిట్ ఇంపల్స్-2024ను ఆయన ప్రారంభించారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 500 మంది సామాజిక వ్యాపారవేత్తలు, ఇంపాక్ట్ ఇన్వెస్టర్లు, పలురంగాల నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 60కిపైగా సామాజిక వ్యవస్థాపకులు తమ సామాజిక వ్యాపార ఉత్పత్తులను సోషల్ స్టార్టప్ ఎక్స్‌పోలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 7 వేల గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్రమాలతో సేవలిందిస్తున్న బాలవికాసను అభినందించారు. హైటెక్ సిటీలో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తూ నూతన హంగులతో వ్యాపారాలను ప్రోత్సహించడం ఒకవంతైతే, సమాజంలో సమస్యలను రూపుమాపడానికి అట్టడుగు గ్రామీణ ప్రాంతాల ఆలోచనలకు పదును పెడుతూ వారి ఆలోచనల ద్వారా సమాజంలో 10 మందికి ఉపయోగపడే ఒక వేదికను రూపొందించడం చాలా గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించి సామాజిక సంక్షేమాన్ని పెపొందించడంలో కోటీశ్వరులు కావాలని కోరుకుంటున్నామని, సమాజాభివద్ధికి కట్టుబడి మంత్రిగా ఇలాంటి సామాజిక దృక్పదంతో చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మాపై ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, అందులో భాగంగానే ఈ రోజు టి హబ్‌తో బాలవికాస ఒప్పందం (ఎంఒయు) కూడా కుదుర్చుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సోషల్ ఎంటర్ న్యూర్ షిప్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చిన ఆయన, ప్రభుత్వం త్వరలో కొత్త ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకురాబోతుందని, దానితో సామాజిక వ్యాపారాన్ని మరింత ప్రోత్సహించే విదంగా దృష్టి సారిస్తామని తెలిపారు. రానున్న ఏడాదిలో తెలంగాణను సామాజిక పారిశ్రామిక వేత్తల రాజధానిగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి మాట్లాడుతూ బాలవికాస 45 సంవత్సరాలుగా చేస్తున్న వివిద కార్యక్రమాల గూరించి వివరించడం జరిగింది. నూతన ఆవిష్కరణలు ఆదాయాన్ని సమకూర్చే కంటే సమాజంలోని సమస్యలను తీర్చే విదంగా ఉండాలన్నారు. పెరుగుతున్న జనాభాకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఏ ప్రభుత్వం ద్వారా కాదని, ఇలాంటి ఆలోచనతో ఉన్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తే కొంత మందికి ఉపాధితో పాటు, సమాజంలోని ఒక సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.
అట్టడుగు గ్రామీణ ప్రాంత సవాళ్లకు ఎదుర్కొనేందుకు. తద్వారా సమస్యల పరిష్కారానికి మార్గాలు వెతికే విదంగా టి హబ్, బాలవికాస సిఎస్ఆర్‌బి సామాజిక ఆవిష్కరణలు, పొదుపు ఆవిష్కరణ, గ్రామీణ ఆవిష్కరణలపై కలిసి పని చేయడానికి ఐటి మంత్రి సమక్షంలో అవగాహన (ఎంఒయు) ఒప్పదంపై సంతకం చేశాయన్నారు. అనంతరం వివిద ప్రాంతాల నుండి వచ్చిన ఇంపాక్ట్ ఇన్వెస్టరు, ఇంక్యుబేటర్లు, మెంటార్‌లతో సహ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఔత్సాహికులు రోజంతా వివిద ప్యానల్ చర్చలు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లలో ఈవెంట్‌లో పాల్గొన్నారు.

# కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ సర్కారే

## తెలంగాణ బిజెపిదే.. చేవెళ్ల పార్లమెంటు సన్నాహక సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



శనివారం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమేనని, తెలంగాణలో బిజెపి ఎక్కువ స్థానా లు గెలుచుకోనుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల కోసం బూత్ స్థాయి నుంచే పక్కా ప్రణాళికతో పనిచేసి మెజార్టీ సీట్లు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ మేరకు శనివారం కిషన్‌రెడ్డి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎంపి ఎన్నికల్లో తెలంగాణ బిజెపిదేనన్న ధీమాను వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీల డిఎన్ఏ ఒక్కటేనని, బిఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ సర్కారు వెనకడుగు వేస్తుందన్నారు. కాళేశ్వరం దర్యాప్తునకు మేము సిద్ధమే అని సిబిఐ చెప్తున్నా, కాంగ్రెస్ సర్కారు సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసిలో వేసినట్లే, ఆ పార్టీకి ఓటు వేయడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా లక్షల కోట్ల నిధులు మోడి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందన్నారు జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టులతో సహా ట్రైబల్ వర్సిటీ, పసుపుబోర్డు, వందేభారత్ రైళ్లు, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ ఇలా పెద్దఎత్తున అభివృద్ధి కోసం మద్దతు ఇస్తుందన్నారు.
కేంద్రంలో రాబోయేది మోడీ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో మెజార్టీ ఎంపి సీట్లను సాధించడం ద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుం దని, ప్రతి ఒక్కరు గెలుపుకోసం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. గచ్చిబౌలిలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఝాన్సీపై దాడి హేయమైన చర్య

### కారకులైన పోలీసులను సస్పెండ్ చేయాలని

### మాజీ మంత్రి ఈటల రాజేందర్ డిమాండ్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 27, ప్రభాతవార్త:** ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని స్థారకులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీమంత్రి, బిజెపి జాతీయ నాయకుడు ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో పోలీసుల చేతిలో గాయపడిన ఏబీవీపీ రాష్ట్ర నాయకురాలు ఝాన్సీని శనివారం ఈటల రాజేందర్ పరామర్శించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవ సాయ విశ్వవిద్యాల యం, వెటర్నరీ విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున భూములు అవసరం ఉంటుందని, ప్రాక్టికల్‌గా నేర్చుకునే కోర్సులు ఉంటాయని అలాంటి రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయ భూమిని కోర్టు మోసం కేటాయించడం సమంజసం కాదన్నారు. కోర్టు కట్టవద్దని కానీ, కోర్టుకి వ్యతిరేకంగా ఏబీవీపీ ఉద్యమాలు చేయడంలేదని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల భూములు అమ్ముకుంటున్నారని అమ్ముకో వడానికి భూములు వస్తున్నాయి కానీ కోర్టుకు లేవా అని, మా భూములు ఎందుకు ఇస్తు న్నారని విద్యార్థులు ఉద్యమం చేస్తున్నారని అన్నారు.

# ఫిబ్రవరి 11న అనురాగ్ సెట్-2024

### ఆన్‌లైన్‌తోపాటు.. ఆఫ్‌లైన్‌లోనూ నిర్వహణ

### మొదటి 10 ర్యాంకర్స్‌కు ఉచిత విద్య

### అనురాగ్ యూనివర్సిటీ సిఇఒ నీలిమ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీగా 2020లో ప్రారంభమైన అనురాగ్ ప్రైవేటు యూనివర్సిటీ 2024-25 అడ్మిషన్ల కోసం ఫిబ్రవరి 11నన అనురాగ్ సెట్-2024 నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ సీఈవో నీలిమ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న అనురాగ్ సెట్-2024ను తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్లతోపాటు అనురాగ్ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ వి విజయ్‌కుమార్, డాక్టర్ మహీపతి శ్రీనివాసరావుతో కలిసి శనివారం మీడియాకు తెలిపారు. తమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం అనురాగ్ సెట్-2024 పేరుతో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు సీఈవో నీలిమ తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో టాప్-10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తామని తెలిపారు. అలాగే టాప్ 11-25 ర్యాంకుల వారికి 50 శాతం ఫీజులో రాయితీ ఇస్తామని.. 26 నుంచి 100 వ ర్యాంక్ పొందిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీగా అందిస్తామన్నారు. యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న మొదటి 500 మంది విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులకు ఈఏపీ సెట్-2024లో 20వేల లోపు ర్యాంక్ వచ్చిన వారికి 50 శాతం ట్యూషన్ ఫీజులో రాయితీ ఇవ్వడమే కాకుండా మెరట్ స్కాలర్‌షిప్‌ను కూడా ఇవ్వనున్నట్లు నీలిమ స్పష్టం చేశారు.

## తెలంగాణలో కేంద్రమంత్రి అమిత్‌షా పర్యటన రద్దు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన రద్దు అయింది. బిహార్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టూర్ రద్దయింది. వాస్తవానికి ఆదివారం రాష్ట్రంలో పర్యటించాల్సి ఉంది. ఈ క్రమంలో రద్దు అయినట్లు తెలిసింది. అమిత్ షా పర్యటన రద్దు విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా ఆదివారం పర్యటించాల్సి ఉందని, కానీ అత్యవసర పనులతో పర్యటన రద్దుయిందని, ఈ నేపథ్యంలో కరీంనగర్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ సమావేశాలు వాయిదా వేశామని పేర్కొన్నారు.

## పెండింగ్ చలాన్ల ద్వారా ఖజానాకు రూ.135 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** పెండింగ్ చలాన్ల చెల్లింపుల ద్వారా సర్కారు ఖజానాకు ఇప్పటి వరకు 135 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ చలాన్ల క్లియరెన్స్ కోసం గత డిసెంబర్ నెల 26వ తేదీ నుంచి రాయితీ గడువు ప్రకటించడం తెలిసిందే. మొదట ఈ గడువు ఈ నెల పదవ తేదీన ముగియాల్సి వుండగా దీనిని ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించడం విదితమే. మొత్తం మీద మూడు కోట్ల 59 లక్షల పెండింగ్ చలాన్లు వుండగా ఇందుల్లో ఇప్పటి వరకు కోటీ 52 లక్షల 47 వేల 864 (42.38 శాతం) మంది చలాన్లు క్లియర్ అవ్వగా దీనిద్వారా సర్కారు ఖజానాకు సుమారు 135 కోట్ల రూపాయలు జమా అయ్యాయి. ఈ పథకంలో భాగంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, ఫోర్ వీలర్లకు 60 శాతం, ఆర్టీసీ బస్సులు, తోపుడుబళ్లకు 90 శాతం, భారీ వాహనా లకు 50 శాతం రాయితీ ఇస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం విదితమే. రెండేళ్ల క్రితం రాయితీ ప్రకటించిన సమయంలో 45 రోజుల వ్యవధిలో 300 కోట్ల రూపా యల ఆదాయం సమకూరింది.

# హామీలను అమలు చేసేంత వరకు వెంటపడుతాం.. అసెంబ్లీలో నిలదీస్తాం



కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

### పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించకుంటే

### హామీలకు మంగళం పాడనున్న కాంగ్రెస్

### కార్యకర్తలకు అండగా ఉంటా.. అధైర్య పడొద్దు:

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి చురకలు అటించకుంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మంగళం పాడుతారని ఆ దిశగా ప్రజలను చైతన్య పర్చాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా మల్లయ్యగార్డెన్‌లో శనివారం నియోజక వర్గస్థాయి పార్టీ కార్యకర్తల కృతజ్ఞత నిర్వహించారు. సభలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న తీరు ఎల్‌ఈడి తెరపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది ఒక్క బిఆర్ఎస్‌నేనని కాంగ్రెస్, బిజెపిలతో సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయమని ప్రశ్నిస్తే అసహనంతో ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన మోసం వాగ్దానాలను ప్రజలు గమనిస్తున్నారని..గ్లోబల్ ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 200 యూనిట్ల వరకు గృహ ఉచిత విద్యుత్, మహిళలకు రూ.2500 అర్థిక సహాయం, రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ. 15 వేల పెంపు, పెన్షన్లు రూ.4 వేలకు పెంచే వరకు, వరి ధాన్యానికి రూ. 500 బోనాస్, మెగా డీఎస్సీ, నిరుద్యోగభృతితో పాటు తదితర హామీలను అమలు చేసేవరకు వెంటపడుతాం..అసెంబ్లీలో నిలదీస్తా మన్నారు. కరెంటు బిల్లుల హామీలో వారు చెప్పిన సమయం ముగిసిపోయిందని ఉచిత గృహ కరెంటు విష యంలో మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి నిరసనగా సోనియాగాంధీకి కరెంటు బిల్లులు పోస్టు చేయాలని లేదా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఫోన్ చేయాలన్నారు. దళిత, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకం జాప్యం, యూట్యూబ్ ఛానల్స్ వలన నష్టం జరిగిందని కార్యకర్తలు సమీక్షా సమావేశాలలో వెల్లడించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఎవరికి ఇచ్చిన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని అండగా ఉంటానని సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాజనర్సు, పాలసాయిరాం, రాగుల సారయ్య తదితరులు మాట్లాడారు.

# బహుజన వాదం రాజకీయ ఉద్యమంగా మారాలి

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 27, ప్రభాతవార్త:** బహుజన వాదం బలమైన రాజకీయ ఉద్యమంగా మారాలని, అప్పుడే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బహుజన్ సమాజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా ఏర్పడ్డ బంధు సొసైటీ 30వ ఆవిర్భావ దినోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాధికారంతోనే బహుజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి జరుగు తుందని తెలిపారు. బహుజనుల మహనీయుల విగ్రహాలు ఎన్ని పెట్టినా రాజాధికారం దక్కదని, బహుజనుల ఓట్లు బహుజనులకు వేసుకుం టేనే రాజ్యా ధికారం దక్కుతుం దని పేర్కొన్నా రు. ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేసినంతకాలం బహుజనుల బతుకులలో మార్పులు ఉండవని, రాష్ట్రంలో ఉన్న కుల సంఘాల నాయకులు ఎన్నికల సమయంలో ఆధిపత్య పార్టీలకు అమ్ముడు పోకుండా స్పష్టమైన లక్ష్యంతో ఉండాలని సూచించారు. బహుజనులు ఎన్నో ఏళ్లగా పాలితులుగానే ఎందుకు ఉంటున్నారో ఆలోచించి, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అప్పికట్ల భరత్ భూషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ప్రొఫెసర్ నతానియెల్, ప్రొఫెసర్ జి.కనకయ్య, జూపాక సుభద్ర, పల్లర్ల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

# వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో తల్లీబిడ్డల మృతి

### కుటుంబాన్ని ఆదుకోవాలి..

### సిపిఐ శాసనసభ్యుడు కూనంనేని

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని రావవరం నందున్న మాతశిశు కేంద్ర ప్రభుత్వ వైద్య శాలలో ఈ నెల 24న తల్లిబిడ్డల మృతికి కారణమైన విషాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కూనంనేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు ఒకే లేఖలో కోరారు. ఈ నెల 24న పురిటి నొప్పులతో ప్రసవానికి వచ్చిన చింతాల సింధు(23) మాతా శిశు కేంద్ర వైద్య సహాయం అందించడంలో సిబ్బంది అలసత్వం వలన ప్రసవానంతరం తల్లి, బిడ్డలు ఇద్ద రు మర ణిం చా రని సాంబ శివ రావు లేఖలో పేర్కొ న్నారు. ప్రభు త్వ వైద్యశాలలో భద్రతా , భరోసా కల్పించడంలో వైద్య సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తు న్నారని.. ఈ సంఘటన ప్రజల్లో ప్రభుత్వ వైద్య శాలపై అపనమ్మకాలను పెంచేలా ఉందని కూనంనేని పేర్కొన్నారు. పూర్తి వివరాలను డీఎంఈకి తెలియజేసినప్పటికీ ఇప్పటికీ వరకు వారు స్పందించక పోవడం పట్ల సాంబశివరావు తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు.

# శివబాలకృష్ణ రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

### లంచాల పేరుతో విల్లాలు, కోట్లాది రూపాయల స్వాహాతో అక్రమాస్తులు కూడబెట్టినట్లు తేల్చిన ఎసిబి

### వారం రోజుల కస్టడీ కోసం కోర్టులో ఎసిబి పిటిషన్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరాభి వృద్ధి సంస్థ (హెచ్ఎండిఎ) మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ రిమాండ్ రిపోర్టులో ఎసిబి అధికారులు సంచలన విషయాలు వెల్లడించారు. శివబాలకృష్ణ ప్రతీపనికి లంచాలు మింగేవాడని, అనేక కేసుల్లో లంచాలకు బదులు విల్లాలు తీసుకున్నాడని ఎసిబి అధికారులు రి మాండు రిపోర్టులో తెలిపారు. బుధవారం నాడు ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన ఇతను తమ కస్టడీలో వున్న 22 గంటల సమయంలో విచా రణకు ఎంతమాత్రం సహకరించలేదని, కాకమ్మ కబుర్లతో సమయం అంతా వృధా చేశాడని, ఈ క్రమంలో ఇతన్ని మరింతగా వి చారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను ఎసిబి కోర్టు విచారణకు స్వీరరించింది.
ఎసిబికి చిక్కిన బడా అవినీతి అధికారి హెచ్ఎండిఎ అప్పటి డైరెక్టర్ శవబాల కృష్ణ గోల్‌మాల్ వ్యవహారాలు చాంతాడును మించి పోయింది. గత బుధవారం నాడు శివబాలకృష్ణ ఇంటిపై ఎసిబి అధికారులు దాడి చేయడం తెలిసిందే. మణికొండలోని అతని ఇంటితో పాటు తార్నాకలోని అతని కార్యాలయం, మాసాబ్ ట్యాంక్‌లోని రెరా కార్యాలయంలో సోదాలు నిర్వహించడం విదితమే. బుధవారం తెల్లవారుజామున ఐదు గంటలకు మొదలైన సోదాలు మరుసటి రోజు ఉదయం వరకు సాగాయి. గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో శివబాలకృష్ణను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. అంటే 22 గంటల పాటు అతన్ని విచారించినట్లు లెక్క. ఈ 22 గంటల సమయంలో శివబాలకృష్ణ తమ విచారణకు సహకరించలేదని ఎసిబి అధికారులు కోర్టుకు తెలిపారు. ఇతని అక్రమాలు పూర్తిగా వెలుగులోకి రావాలంటే వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు కోర్టుకు తెలిపారు.
శివబాలకృష్ణ అరెస్టుకు దారితీసిన పరిస్థితులు, అతని ఇంటితో పాటు బంధువులు, సన్నిహితుల ఇంట్లో లభించిన ఆస్తులు, నగలు, నగదుకు సంబంధించి ఎసిబి అధికారులు మొత్తం 45 పేజీల రిమాండు రిపోర్టుకు కోర్టుకు సమర్పించారు. 1994లో ఉమ్మ డి ఎపి హయాంలో గ్రూప్ వన్ సర్వీసుకు ఎంపికైన శివబాలకృష్ణ అనంతపురం, గుంటూరు, వైజాగ్‌తో పాటు హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసిలో పనిచేయడంతో పాటు మున్సిపల్ శాఖలో కీలక హోదాలలో విధులు నిర్వహించాడని ఎసిబి అధికారులు తెలిపారు. 2021 నుంచి 2023 వరకు హెచ్ఎండిఎ డైరెక్టర్‌గా విదులు నిర్వహిం చాడని కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో రెరా బాధ్యతలను కూడా చూసేవాడని, ఈ క్రమంలోనే విధి నిర్వహణలో భారీగా లంచాలు మేసినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. రియల్ ఎస్టేట్ లే అవుట్ అనుమతుల కోసం శివబాకృష్ణ భారీగా లంచాలు మేశాడని, దరఖాస్తులో చిన్నపాటి తప్పులు వున్నా కూడా వాటిని సరిచేసేందుకు దండిగా లక్షల రూపాయల లంచాలు తీసుకునే వాడని ఎసిబి అధికారులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. శివబాకృష్ణ హయాంలో అటు హెచ్ఎండిఎ ఇటు రె రాలో భారీగా అక్రమాలు జరిగాయని ఎసిబి అధికారులు తెలిపారు. హెచ్ఎండిఎలోని మూడు జోన్లలో ఇతనికి మంచి పట్టువుందని, సుధీర్ఘకాలంగా ఒకేచోట వున్నం దున లంచాలకు కొదువ లేకుండా పోయిందని ఎసిబి అధికారులు తెలిపారు. ఎసిబి సోదాలు మొత్తం 18 చోట్ల జరిగాయని, భారీగా ఆస్తులు గుర్తించడం జరిగిందని, 50 ఆస్తులకు సంబంధించిన ఆస్తులు గుర్తించగా ఇందులో 4.9 కోట్ల స్థిరాస్తులు, 8.2 కోట్ల చరాస్తులు వున్నాయని ఎసిబి అధికారులు తెలిపారు.
పుప్పాలగూడ ఆదిత్య ఫోర్ట్ వ్యూలో విల్లా హౌజ్, సోమాజిగూడ లెజెండ్ తులిప్స్‌లో ప్లాట్, శేరిలింగంపల్లిలో ఆధితలో మరో ప్లాట్, మల్కాజిగిరి, చేవెళ్లలో మరికొన్ని ప్లాట్స్ వున్నాయని. నాగర్‌కర్నూలులో 12.13 ఎకరాలు, చేవెళ్ల, అబ్దుల్లాపూర్‌మెట్, భువనగిరి, యాదాద్రి, జనగాం, సిద్దిపేట, గజ్వేల్‌లలో భూములు, ప్లాట్స్ వున్నాయని ఎసిబి అధికా రులు కోర్టుకు వివరించారు.
సోదాల్లో 99 లక్షల రూపాయల నగదు, కోటి రూపాయల ఖరీదు చేసే నాలుగు కార్లు, బ్యాంకులో వున్న 58 లక్షల రూపాయల నగదు, ఎనిమిది కోట్ల 26 లక్షల నగలు, 32 లక్షల విలువ చేసే ఖరీదైన చేతి గడియారాలు, 15 లక్షల రూపాయల విలువ చేసే సెల్‌ఫోన్లు, తాబ్‌లు, 20 ఎల్ఐసి పాలసీలు, 155 డాక్యుమెంట్ షీట్స్, నాలుగు బ్యాంకులకు సంబంధించిన పాస్‌బుక్స్ పట్టుబడ్డాయని ఎసిబి అధికారులు తెలిపారు.
శివబాలకృష్ణ బంధువులకు సంబంధించి సాయి సందీప్ ఇన్‌ఫ్రా, క్యారిజన్ స్పేస్, ఎస్ఎస్ కన్‌స్ట్రక్షన్స్, ఉప్పల్‌లో నివసించే సోదరి, కొర్రెములలో వుండే సోదరులు, హిమాయత్ నగర్‌లోని బావమరిది ఇంట్లో కూడా సోదాలు నిర్వహించినట్లు ఎసిబి అధికారులు తెలిపారు, శివబాలకృష్ణను వారం రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అతని గోల్‌మాల్ వ్యవహారాలు మరింత వెలుగులోకి వచ్చే వీలుందని ఎసిబి అధికారులు వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం
టెండర్ ప్రకటన
Lr.No.T0/13/CDP/2023-24, తేది: 24.01.2024 పనుల సంఖ్య (03). నారాయణ్‌పేట జిల్లాలో మరికల్ (మం) యొక్క (02) పనులు మరియు మక్తల్ (మం) (01) పని. మొత్తం అంచనా ధర: రూ.21.00 లక్షలు. చిట్ టెండర్ ప్రకటన ప్రారంభ తేది: 01.02.2024 నుండి 03.02.2024.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR డివిజన్, నారాయణ్‌పేట
DIPR.No.2554-DP/CL/Advt/1/2023-24, తేది: 27.01.2024

తెలంగాణ ప్రభుత్వం
మధిర మునిసిపాలిటీ, ఖమ్మం జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ ప్రకటన
R.No.423/మధిర/అన్ని పనులు/2023-24 తేది: 27.01.2024
మధిర మునిసిపాలిటీలో ఏ గ్రాంట్‌ల క్రిందనైనా భూగర్భ మురుగు నీటి కాలువలు, వరద నీటి కాలువలు మరియు ఇతర మౌలిక నిర్మాణాల అభివృద్ధి పనులకు DPRల తయారీ నిమిత్తం అనుభవం ఉన్న కన్సల్టెంట్‌ల నుండి (అటువంటి తరహా పనులలో) ఆసక్తి వ్యక్తీకరణ సీల్డు కవర్‌లలో కోరబడుతున్నది. మధిర మునిసిపాలిటీ కమిషనర్ పేరిట రూ.5,000/- డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకొనవలెను. షెడ్యూల్ జారీకి ప్రారంభ తేది: 29.01.2024 సమయం: ఉ.10.00 గం. సీల్డు ఆసక్తి వ్యక్తీకరణల దాఖలుకు చివరి తేది: 03.02.2024 సమయం: సా.5.00 గం. **నిబంధనలు:** 1) EOI యొక్క నిబంధనలను, తప్పక అంగీకరించవలెను. 2) ఇదే తరహా పనుల స్వభావ అనుభవం గల కన్సల్టెంట్‌ల మరియు అర్హతా ప్రమాణాలు కూడా పరిగణించబడతాయి. 3) ఏ రాష్ట్రంలో అయినా ఏ విభాగంలో అయినా కన్సల్టెంట్ జాబితాలో ఉండవలెను. 4) తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ ULBలో రూ.30.0 కోట్లు తక్కువ కాని ప్రాజెక్ట్‌లో పని చేసి ఉండవలెను. 5) గత 3 ఏళ్లల్లో సంస్థ, సగటున రూ.5.00 కోట్లు ఆర్థిక టర్నోవర్‌గా కలిగి ఉండవలెను. 6) DPR నిర్దేశిత కాలంలో తయారు చేయబడి, డిపార్ట్‌మెంట్ ఆమోదం పొంది ఉండవలెను. 7) DPR, డిపార్ట్‌మెంట్‌చే సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం మొత్తం సమాచారం మరియు మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం తయారు చేయబడవలెను. 8) మధిర మునిసిపాలిటీ కమిషనర్ వద్ద సీల్డు టెండర్లను అంగీకరించడం లేదా తిరస్కృతికి అన్ని అధికారాలు కలిగి ఉన్నారు. 9) మధిర మునిసిపాలిటీ కమిషనర్ పేరిట తీసిన రూ.5000/-కు DD (వ్యక్తిగతం)తోసహా E.O.I. దాఖలు చేయవలెను. 10) మొత్తం అంచనా ధర యొక్క పర్సంటేజ్ (%)తో కన్సల్టెంట్‌లు కోట్ చేసిన రేట్ ఉండవలెను. తదుపరి వివరాలకు మధిర మునిసిపాలిటీ ఇంజనీర్ (7995075404) సంప్రదించవలెను.
DIPR.No.9802-PP/CL/Advt/1/2023-24, తేది: 27.01.2024 సం/- కమిషనర్, మధిర మునిసిపాలిటీ

గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అడవులలో చెట్ల నరికివేత కూడా విపరీతంగా పెరిగింది. అటవీచట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలం కావడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. అటవీ ప్రాంతాలు, పులులు ఉన్న ప్రాంతాలలో వాటికి రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంతోపాటు పులులు ఉన్న ప్రాంతాలలో కలుపుమొక్కలను తొలగించడం ద్వారా పొడవైనగడ్డిని వేగవంతంగా పెరిగేలా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇది మంచి మేతగా తయారవ్వడంతో పాటు పులులకు ఆశ్రయాన్ని అందించడంలో సహాయపడుతుందని, ఈ విధంగా చేయాలని కార్యాచరణను అటవీశాఖ అధికారులు చేశారు. ఇప్పుడు అదిమరిచిపోయారు. చిన్న చిన్న మొక్కల నివారణలో భాగంగా ఏపుగా పెరిగిన వాటిని కాల్చివేస్తున్నారు. ఈ సమయంలో అడవుల్లో మంటలు వస్తున్నాయి. అంతేకాకుండా క్రూరమృగాలకు ఆహారమైన జంతువుల సంఖ్యకూడా అడవులలో తగ్గిపోతుంది. క్రూరమృగాలకు ఆహారమైన జంతువులను మానవులు వేటాడుతున్నారు. దీంతో అక్కడ ఆహారం దొరకపోవడంతో క్రూరమృగాలు జనాల మధ్యకు రావాల్సినపరిస్థితి నెలకొంది. సాసర్ పిట్స్ వంటి నీటివనరుల కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇవి సరిహద్దు గ్రామాలలో మానవ నివాసాలు ఉన్న ప్రాంతాలలో పులులు నిరోధించేందుకు సహాయపడతాయి. కానీ ఇవి ఎక్కువ లేకపోవడంతో గ్రామాల మీదకు వస్తున్నాయి. అటవీశాఖ అధికారులు క్రూరమృగాలు సంచరించే ప్రాంతాలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం ద్వారా మనుషులపై దాడులు నివారించడంతో, వాటికి అవసరమైన ఆహారపదార్థాలను అడువుల్లో అందుబాటు ఉంచాల్సిన బాధ్యత అటవీశాఖపైఉంది. అడవులలో జంతు అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన శిక్షలతో పాటు అడవులలో పర్యటనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వన్యప్రాణులకు రక్షణ కరవు

తిరుమలరావు

అడవులలో ఉన్న వన్యమృగాలకు రక్షణ, ఆహారం కరవైంది. అభివృద్ధి పేరుతో అడవులు అంతమవుతున్నాయి. ఈ పరిస్థితులు వన్యమృగాల పాలిట శాపంగా మారుతున్నాయి. పర్యావరణ మార్పులతో పాటు అడవులలో తిరుగాడాల్సిన జీవాలు జనాల్లోకి వస్తూ మృత్యువాత పడుతున్నాయి. మరోవైపు జనాలను సైతం భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఆహారం కోసం అరణ్యాలను వదిలి జనావాసాల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు ప్రాణాలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. జనావాసాల్లోకి వచ్చిన వన్యమృగాలు ప్రాణలకు రక్షణ లేకుండా పోయింది. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనే ఉదాహరణ. ఆహారం కోసం అడవిలోకి వచ్చిన పశువులను తినడంతో, అక్కడి పశువుల యజమానులు పులులను చంపాల్సిన పరిస్థితినెలకొంది. రెండుపులులు మృత్యువాత పడ్డాయి. మరో పులి ఇంకా జాడదొరకలేదు. అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం అంటూ వేస్తున్న వికృత చేష్టలు జంతు, జీవరాశులకు నష్టం చేకూరుస్తున్నాయి. ప్రకృతి విధ్వంసం కావడంతో, అడవుల్లో ఉండాల్సిన జీవరాశులు జనావాసాల మధ్య తిరుగుతున్నాయి. జనావాసాల్లోకి వన్యమృగాలు రావడంతో మానవ మరణాలు, వాటి మరణాలు కూడా సంభవిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం తిరుమల సంఘటనతో పాటు, ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ ఘటనలు చూస్తే అర్ధంఅవుతుంది. ఇటీవల కాలంలో జరుగుతున్న ఎన్నో మానవమరణాలకు కారణం అవుతున్నాయి. గత కొద్దిరోజుల క్రితం తిరుమలలో జరిగిన సంఘటన సమయంలో అధికారుల హాల్‌చల్ అంతా ఇంతాకాదు. తిరుమలకు కాలినడకన వెళ్తున్న చిన్నారిని చిరుత లాక్కెల్లింది. తిరుమలతో పాటు కరీంనగర్ జిల్లాలో ఓ ఎలుగుబంటి హల్ చేసిన ఘటన, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద నిర్మాణాలు చేపట్టడంతో తరుచుగా మొసళ్లు బయటకురావడం ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాలో పులులు మరణించాయి. పులులు దాడులు చేస్తున్నాయని, పశువులను చంపేస్తున్నాయన్న కోపంతో కొందరు కాపరులు పులులను హతమార్చాలని నిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అటవీశాఖ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురిని అదుపులో తీసుకుని అటవీశాఖ అధికారులు విచారిస్తేపులిని మట్టుబెట్టేందుకు విష ప్రయోగం చేసినట్లు వారు అంగీకరించారు. పులి దాడిలో మృతి చెందిన పశువుపై గడ్డి మందును చల్లారని, వేటాడిన పశువును తినేందుకు పులి వస్తుందని వారు అక్కడే



కాపుకాసి ఉన్నట్లు తెలిసింది. ఈ పశువును తినడానికి మూడు పులులు వచ్చాయి. వీటిలో రెండు పులులు మృతి చెందగా మూడవ పులి పరిస్థితి ఏమిటన్న అంశంపై దృష్టి సారించారు. సాధారణంగా పులి విషాహారం తిన్నవెంటనే ఎక్కువ మొత్తంలో నీరు తాగేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సమీపంలోని జలవనరులు ఎక్కడఉన్నాయో అక్కడికి వడివడిగా చేరుకుంటుంది. దీనితో పులులు మృతి చెందిన ప్రదేశానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న జలవనరుల వద్ద గాలింపు చర్యలు చేపట్టారు. అటవీశాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ అధికారులు, పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 72 బృందాల్లో 380 మందికి పైగా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. దరిగాం, షెర్కపల్లి తదితర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు ఇక్కడిఅడవుల్లో పశుపులను మేపుతుంటారు. 2015 నుంచి పులుల కదలికలు గణనీయంగా పెరిగాయి. దరిగాం, షెర్కపల్లి ప్రాంతం కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ డివిజన్‌లకు సరిహద్దుగా ఉంది. మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పులులు ఇక్కడికి వచ్చి ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. 2015 నుంచి ఇప్పటి వరకు సుమారు 35 పులిపిల్లలు జన్మించినట్లు అటవీ శాఖ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ నుంచి తాడోబా, ఇంద్రావతి అభయారణ్యాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. బెజ్జూరు, పెంచికల్ పేట్, కాగజ్‌నగర్, సిర్పూర్ తదితర మండలాల్లోని అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా ఏర్పడిన జలవనరులు ఉన్నాయి. అదేవిధంగా గుహలు కూడా ఉన్నాయి. ఇక్కడ అనేక జంతువులు జీవనం సాగిస్తున్నాయి. ప్రధానంగా వన్యమృగాలకు అటవీ ప్రాంతం అనుకూలంగా ఉంటే బయటకు వచ్చేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించవు. అలా బయటకు వస్తున్నాయంటే ఆహారం దొరకకనే బయటకు వస్తున్నాయన్నది స్పష్టంగా తెలుస్తోంది. పులులకు ఆహారమైన జింకలు, అడవి పందులు ఇటీవల కాలంలో తగ్గిపోయాయి. దీంతో ఆహారం కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి. ఒక్క పులులే కాదు కోతుల సంఖ్యకూడా జనవాసాల మధ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. కోతలుకు కావాల్సిన పండ్లతోటలు ఇటీవల కాలంలో కనిపించకుండాపోయాయి. ఇక వీటితో పాటు శ్రీకాకుళంతో పాటు పలు జిల్లాల్లో ఏనుగుల దాడులు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాఒక్కొక్క ప్రాంతాలలో ఒక్కో వన్యమృగాల జనావాసాల మధ్యకు వస్తున్నాయి. అడవుల సంఖ్య తగ్గుతుండడంతో వన్యమృగాలు జన జీవనంలోకి వస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 1950 నాటికి భూభాగంలో 14శాతం భూమి అరణ్యాలతో నిండి ఉండేది. అడవిలో దొరికే విలువైన కలప, ప్రకృతి సిద్ధమైన గనుల తవ్వకాలకు చేపట్టిన మైనింగ్ కార్యక్రమాలు, పారిశ్రామీకరణకు అటవీ ప్రాంతాలను ఎంచుకోవడంద్వారా ప్రస్తుతం అటవీ ప్రాంతం 14శాతం నుంచి ఆరుశాతానికి పడిపోయింది. వన్యప్రాణులు సహజసిద్ధంగా ఏర్పరుచుకున్న ఆవాసాలు కూడా ధ్వంసం అయ్యాయి. దీంతోవన్యప్రాణులుజనావాసాల మీదకువచ్చి దాడి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందించే వివరాల ప్రకారం దేశంలోన ప్రతి సంవత్సరం ఏనుగులు దాడుల వల్ల 1500మంది మృత్యువాత పడుతుండగా, పులుల దాడులవల్ల 100మంది మరణిస్తున్నారు. వేలాదిపశువులు, పంటల ధ్వంసం కారణంగా రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. శాస్త్రీయమైన విధానాలతో ఏనుగులు, పలులు వంటి జంతువుల జనారణ్యంలోకి రాకుండా చర్యలు చేపట్టడంలో మన ప్రభుత్వం యాంత్రాంగాలు విఫలం అయ్యాయి. పంటలు, ఆస్తులు నష్టపోయిన వారిని ఎలాఆదుకోవాలి అనేఅంశాలపైకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు. అడవులలో ఉన్న వన్యమృగాలు బయటకు రావడానికి మనంచేస్తున్న తప్పిదాలే ఇందుకు ప్రధానకారణం. అభవృద్ధి అంటూ చేస్తున్న కార్యక్రమాలు, మైనింగ్ పేరుతోచేస్తున్న దోపిడీలు ప్రధాన కారణాలు. అభివృద్ధి పేరుతో మనం అడవుల విస్తీర్ణంతగిపోతుంది. అడవుల ఆక్రమణలు సైతం పెరిగిపోతున్నాయి. ప్రాజెక్టుల పేరు తో ప్రభుత్వమే అడవులను ధ్వంసంచేస్తుంది. ప్రత్యామ్యాయంగా చెట్లను నాటుతున్నామంటూ, కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామంటూ ప్రకటనలు చేస్తుంది. అయితే ప్రకృతిసిద్ధంగా ఉన్నఅడవులకు, ప్రభుత్వం అడవుల నిర్మాణాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. క్రూరమైన మృగాలకు సహజసిద్ధమైన అడవుల్లోమాత్రమే భద్రతఉంటుంది. అలాకాకుండా నిర్మితమైన అడువులతో అవి ఉండేందుకు ఆసక్తి చూపించవు. అడవులలో రహదారి మార్గాలు ఏర్పాటుచేసి అడవులను వాణిజ్య, ఆదాయమార్గాలుగా ఉపయోగించుకుంటున్నారు. దీంతో అడువులలో మానవ సంచారం పెరిగిపోతుంది. అక్కడ ఉండాల్సిన జీవాలు బయటకు వస్తున్నాయి. ●

ఉత్తరప్రదేశ్

# అయోధ్య.. ఆ తర్వాత!

ఎ.వి.వి ప్రసాద్

అయోధ్య, ఎవరు అవునన్నా, ఎంత మంది కాదన్నా వర్తమానభారత్ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టమే, సాకారమైన ఒక చారిత్రక స్వప్నమే. 1992 డిసెంబర్-6ను చరిత్ర నుంచి ఎలా తీసివేయలేమో, 2024 జనవరి 22ను కూడా అలాగే విస్మరించలేం. ఒక విధ్వంసానికి ఆ తేదీ సాక్షిగా నిలిస్తే, ఒక అసాధారణ నిర్మాణానికి ఈతేదీ అద్దంపడుతూ కనిపిస్తుంది. ఆ రెండు తేదీల నడుమ ఎంతో న్యాయపోరాటం నడిచింది. మతవాదానికి, లౌకిక విధానానికి మధ్య ఎంతో సంఘర్షణ తలెత్తింది. ఔనని వారున్నప్పుడు వారిపక్కనే కాదనేవారు కూడా ఉంటారు గనుక న్యాయవ్యవస్థ కూడా ఒక దశలో తీవ్ర సందిగ్ధానికి గురైంది. చివరికి గత సోమవారం (22, జనవరి) భవ్యమందిరంలో దివ్వరాముని విగ్రహం కొలువుదీరింది. ప్రధాని మోడీ అడుగడుగునా తానే నిలబడి నిర్వహించినట్లుగా ప్రాణప్రతిష్ట కార్యక్రమం యావత్తు కనిపించింది. ఇంత అట్టహాసంగా, ఇటీవలి కాలంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమం బహుశా ఇదేనేమో! దేశ విదేశాల నుంచి 'వివిఐపి' అతిథులే దాదాపు 7,200 మంది వచ్చినట్లు అంచనా. ఇక విఐపిలు, సాధారణ భక్తులు, సాధుసంతులు, రాజకీయ నేతలు, ఆధ్యాత్మిక వేత్తలు, వివిధ రంగాలకు చెందిన వారు పిలిస్తే వచ్చినవారు, పిలవకపోయినా వచ్చినవారు అసంఖ్యాకం. లక్షలోపు జనాభా కలిగిన చిన్న పట్టణమైన అయోధ్య బాలరాముని ప్రతిష్ఠాపన సందర్భంగా కొన్ని లక్షల మంది రాకతో తీవ్రమైన ఒత్తిడిని చవిచూసింది. వారిని కంట్రోల్ చేయడం పోలీసు విభాగం అదుపు తప్పింది. ప్రవాహంలా వస్తున్న ప్రజలను అదుపు చేయలేక ఒక దశలో పట్టణ సరిహద్దులను పాక్షికంగానైనా మూసివేయవలసి వచ్చింది. ఏ నోటవిన్నా, 'జైశ్రీరామ్' నినాదమే. ఆ ప్రభంజనంలో ఇతర నాయకుల స్వరాలన్ని మూగబోయాయి. అయోధ్య ఘట్టాన్ని వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు, నాయకులు, సంస్థలు చాలా ఉన్నా, ఎవరూ దానిని అడ్డుకొనే ప్రయత్నం మాత్రం చేయలేదు. అంటే పరోక్షంగా వారు సైతం సహకరించినట్లే భావించాలి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది ముందు అయోధ్యఘట్టం ఆవిష్కృతం కావడం, ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాత్రమే ఈ ఘట్టంలో కేంద్రీకృతమవడంతో ఎన్నికలపై దీని ప్రభావం ఎంత ఉంటుందనే విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రధాని, యుపి గవర్నర్, ముఖ్యమంత్రి మినహా అధికార హోదాల్లో ప్రధాన కార్యక్రమంలో కనిపించినవారు ఎక్కువలేరనే చెప్పాలి. అంటే కార్యక్రమానికి రాజకీయ రంగును ఎవరూ అద్దకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నారనే అనిపిస్తుంది. కొందరు రాజకీయ నాయకులను ఆహ్వానించినా వారికి అల్లంత దూరంలోనే ఆసనాలు వేశారు గాని ప్రతిష్ఠాపన వేడుక అంతర్భాగంలోకి గాని, అనంతరం ప్రధాని ప్రసంగించిన వేదికపైగాని వారికి స్థానం లభించకపోవడాన్ని బట్టిచూస్తే ఇది పూర్తి ధార్మిక కార్యక్రమంగా మాత్రమే వారు దీనిని నిర్వహించారనే విషయం స్పష్టమవుతుంది.



ప్రధాని మోడీ

గతంలో కాంగ్రెస్ హయాంలోనే విధ్వంస ఘట్టం జరిగింది గనుక ఇప్పుడు దానిని ఎన్నికలకు ఉపయోగించుకుందామనుకొని ఆ పార్టీ అగ్రనేతలైన సోనియా, రాహుల్, ఖర్గేలలో ఎవరైనా వచ్చిఉంటే వారికి కూడా మిగిలిన అందరి మాదిరిగానే అల్లంత దూరంలోనే ఆసనాలు లభించి ఉండేవి. వారు గాని, 'ఇండియా' కూటమి లోని ఇతర నేతలుగాని ఎవరూ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి రాకపోవడంతో 'రాజకీయ రంగు'కు చాలా దూరంగా మొత్తం కార్యక్రమమంతా జరిగిందని కూడాచెప్పవచ్చు. ఇలా రాజకీయాలకు చాలాదూరంగా అయోధ్య కార్యక్రమం మొత్తం జరగడంతో తర్వాత జరిగే కార్యక్రమాలపై దీని ప్రభావం ఎక్కువగానే పడుతుందనిపిస్తుంది. సంఘ్‌పరివార్ 38 సంవత్సరాల పాటు జరిపిన పోరాటమేగాక, అసాధారణ రీతిలో ఆలయాన్ని పునర్నిర్మించి, బాలరాముని పునఃప్రతిష్ఠించడంలో కూడా ప్రదర్శించిన శక్తియుక్తులన్నీ ఈ ఘట్టంలో కనిపించాయని చెప్పవచ్చు. రామజన్మభూమి వివాదం 1988లో చాలా స్వల్పస్థాయిలో ఉన్నప్పుడు తొలుత బిజెపి మద్దతివ్వగా, తర్వాత కాంగ్రెస్ కూడా వంతపాడింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ రెండు పార్టీలు ఉద్యమానికి మద్దతిచ్చాయి. ధార్మిక సంస్థలు నడుంకట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లినా బిజెపి, కాంగ్రెస్‌లు యధాశక్తి సహకరించడంతో గత నాలుగు దశాబ్దాలలో అనేకానేక పరిణామాలు సంభవించాయి. అయితే మందిర ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగే సమయానికి కాంగ్రెస్‌సహా ఏ రాజకీయ పార్టీ ఆ ఛాయలకు కూడా రాకపోవడం, బిజెపియే అంతా తానై కనిపించడంతో ఆ ప్రభావం ఎన్నికలపై తప్పక కనిపిస్తుందనే చెప్పాలి. దీనికిప్రత్యామ్నాయంగా విపక్షాలవద్ద విడివిడిగా గాని, 'ఇండియా' కూటమిలో ఉమ్మడిగా గానిఎటువంటి కార్యక్రమాలు ప్రస్తుతానికి లేనట్లేనని పిస్తుంది. రాహుల్ నిర్వహిస్తున్న రెండోవిడత జోడోన్యాయ్ యాత్ర అడుగడుగునా అవరోధాలు ఎదుర్కొవడం, అధిక భాగం బస్సుయాత్ర కావడం తగిన ప్రభావం చూపలేవనే అభిప్రాయం వినిపిస్తోంది. 1991లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు అద్వానీ రథయాత్ర చేసినప్పటి నుంచి బిజెపి 'అయోధ్య'లో పూర్తికాలపు భాగస్వామిగా మారిపోవడం, ఆఖరి ఆవిష్కృత ఘట్టంలో ప్రధాని మోడీ ఒక్కరే 'విశ్వరూపం'తో కనిపించడం ఎన్నికల సమయంలో తగినంత ప్రభావం చూపుతా యనే అనిపిస్తుంది. మొదటినుంచి తాను కూడా ఎంతోకొంత పాత్ర పోషించినా, ఆఖరి ఘట్టంలో మాత్రం కాంగ్రెస్ అదృశ్యం కావడంతో ఎన్నికల్లో దానిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మిగిలినవన్నీ ఎలాఉన్నా, అయోధ్య, హఠాత్తుగా లక్షకోట్ల వ్యాపారానికి తెరతీసింది. 85వేలకోట్ల వ్యయంకాగలఅయోధ్య పునరాభివృద్ధి బృహ త్ప్రణాళిక అమలు జరుగుతోంది. దేశంలో అతి పెద్ద పర్యాటక ప్రాంతంగా మారుతోంది. ఇంత కంటె ఏం కావాలి! ●

దక్షిణకొరియా

# భర్తపదవికి ప్రథమమహిళ ఎసరు!

గన్ని మోహన్

అధికారంలో ఉన్న నాయకులను ప్రతిపక్షాలు ఎక్కడ ఏ చిన్నసాకు దొరికినా ఇరుకునపెట్టేందుకు నిరంతరం డేగకళ్లతో ఎదురుచూస్తుంటాయి. ఉప్పు నిప్పుగా కొనసాగుతున్న ఉత్తర దక్షిణకొరియాల్లో ఈపరిస్థితి ఇప్పుడు మరింత ఎక్కువగా ఉంది. ఒకరిపై ఒకరు నిఘాను పెంచుకునే ఉన్నారు. అందులోను అభివృద్ధిపరంగా దూసుకుపోతున్న దక్షిణ కొరియాలో అయితే ఈపరిస్థితి అధికారపక్షానికి ముళ్లబాటగానే ఉంటుంది. ఇప్పుడు దక్షిణకొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ హీ2250 డాలర్ల విలువైన లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్‌ను ముడుపులుగా తీసుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు అధికారంలో ఉన్న పీపుల్ పవర్‌పార్టీకి తలనొప్పిగా మారాయి. కొరియన్ అమెరికన్ పాస్టర్ రెవరెండ్ అబ్రహాం చోయ్ రహస్యంగా తన చేతివాచ్ కెమేరా సాయంతో వీటిని రికార్డుచేసి ఆపై యూట్యూబ్ చానెల్‌కు వదలడంతో ఇప్పుడు ఆ విడియో దేశవ్యాప్తం అయింది. విపక్షాలు డెమొక్రటిక్‌పార్టీ అయితే పాలనా వ్యవహారాల్లో ఆమె జోక్యం ఉందనడానికి ఈ ముడుపులే ఉదాహరణ అని విమర్శల దాడిచేస్తోంది. వచ్చే ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలకు వెళుతున్న నేషనల్ అసెంబ్లీలో మెజార్టీ స్థానాలు తెచ్చుకుని, పార్టీప్రతిష్ఠను పరిరక్షించుకోవాలంటే ఆమె భర్త దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్‌కు ఇప్పుడు ఈ దుమారం చిక్కులు తెచ్చిపెట్టింది. దేశ రాజకీయాల్లో ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ కేంద్ర బిందువుగా మారింది. కొరియన్ అమెరికన్ పాస్టర్ ఎందుకు గిఫ్ట్ ఇచ్చాడు. ఏం ఆశించి ఈమెకు లంచం ఎరచూపాడన్నది ఇప్పుడు పిపిపిలో నిరంతర చర్చగామారింది. రిస్ట్‌వాచ్‌లో ని స్పైకెమేరాతో అంతగోప్యంగా ఎందుకు విడియోగ్రఫీ చేసాడని ప్రశ్నిస్తే ప్రతిపక్షాల కోసమే ఇదంతా చేస్తున్నాడని కొందరు, అమెరికా వ్యతిరేక కూటమి దేశాల కుట్రలేనని మరికొందరు వాదిస్తున్నారు. మొత్తంగా చూస్తే అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ తన సతీమణి కారణంగా ఇప్పుడు ఎన్నికల్లో అప్రతిష్ఠను మూటగట్టుకుంటున్నారు. దక్షిణ కొరియా చట్టాలప్రకారం ప్రజాప్రతినిధులు, వారి భార్యలు ఎవరైనా సరే ఒక మిలియన్ కొరియన్ వాన్‌లకు మంచి తీసుకోకూడదు. అంటే 750 డాలర్లకు మించిన గిఫ్టులు తీసుకోకూడదు. ఏడాదిలో అయితే మూడు మిలియన్‌ల వాన్‌లు అంటే 2250 అమెరికా డాలర్లకు మించి బహుమతులు ఆశించకూడదు. అంతేకాకుండా వీటిని అవినీతి నిరోధకశాఖ, పౌరహక్కుల కమిషన్‌కు నివేదించాలి. అవినీతిని నిర్మూలించి ప్రభుత్వపరంగా పారదర్శకతను పెంచాలన్న లక్ష్యంతో 2016లో ఈ చట్టం అమలు చేసారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధి లేదా సతీమణికి వచ్చిన బహుమతులు ఇతరత్రా కూడా ప్రభుత్వ హోదాతోనే వచ్చినందున వాటిని ప్రభుత్వ ట్రెజరీకి కూడా అప్పగించాలి. అలా చేస్తే ఆరోపణల నుంచి తప్పించుకోవచ్చు. ఇప్పుడు అధికారపక్షం అదే పనిలో ఉంది. గతంలో పార్క్ గ్యూన్‌హై ఇలాంటి అవినీతి ఆరోపణలపైనే పదవీచ్యుతిపొంది, కారాగారవాసం కూడా చేయాల్సి వచ్చింది. తన మిత్రుడు చోసూన్‌సిల్ కారణంగానే గత అధ్యక్షుడు పార్క్ గ్యూన్‌హై జైలుకు పోయాడు. ఇప్పుడు అదే రీతిలో ఒకేసారి 2250 డాలర్ల విలువైన గిఫ్ట్‌ను తీసుకోవడం ద్వారా తనభర్తకు పదవీగండం తెచ్చిపెట్టింది ఈ ప్రథమ మహిళ. వాస్తవానికి కిమ్‌కియోన్‌హీకి వివాదాలు కొత్తేమీ కాదు. తన భర్త అధ్యక్షుడిగా రాకముందు నుంచే ఆమెను వివాదాలు చుట్టుముట్టాయి. అత్యంత విలాసవంతంగా జీవించడమే ఆమెకు ఇష్టం. తనను తాను ప్రముఖ ఫ్రెంచ్‌రాణి మేరీ ఆంటోయినెట్టితో పోల్చుకుంటారు. అయితే అదే రాణిని ప్రతిపక్ష నేతలు నెటిజ్ల ఆరోపణలతో విచారణల కారణంగా ఆమెకు మరణశిక్ష కూడా విధించారు. అయితే అధ్యక్షుడి సతీమణి కిమ్‌మాత్రం బయటి ప్రపంచానికి అంతగా తెలిసేందుకు ఇష్టపడదు. సాంస్కృతిక కార్యకలాపాల్లో మునిగి ఉంటుంది. సామాజిక అంశాలపై ఆమె కీలక కృషి చేస్తుందని, స్నేహపూర్వకంగానే ఉంటుందని చెపుతుంటారు. 12ఏళ్లక్రితం స్టాక్ ధరల అవకతవకల ఆరోపణలు ఆమెను చుట్టుముట్టాయి. ఇందుకోసం ఒక ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమించి విచారణచేయించాలని డిమాండ్‌చేస్తే అధికార పిపిపి మాత్రం ఇదంతా ప్రతిపక్షం కుట్రఅని అడ్డుకోవడంతో ఆగిపోయింది. అంతకు ముందు విపక్ష డెమొక్రటిక్‌పార్టీ నాయకుడు లీజాయ్ మ్యుంగ్‌పై ఉన్న అవినీతి అభియోగాలు కప్పిపుచ్చుకునేందుకే ఈ విచారణ అంటూ తెచ్చారని చెపుతూ పార్లమెంటులో వీటోద్వారా బిల్లు అమలుకాకుండా యూన్‌సక్ ఇయోల్ బైటపడ్డారు. మొత్తంగా చూస్తే ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ వ్యవహారంతో వచ్చే ఏప్రిల్ పదో తేదీ జరిగే నేషనల్ అసెంబ్లీఎన్నికల్లో యూన్‌సక్ ఇయోల్ ఆయనపార్టీ బయటపడుతుందా అన్నది సందిగ్ధంగా మారింది. 300సీట్ల నేషనల్ అసెంబ్లీలో విపక్ష డెమొక్రటిక్ పార్టీనుంచి గెలిచేందుకు ఈసారి పోరాటం చేయక తప్పదని అంచనా. ఈ కుంభకోణంతో ఇప్పుడు ఓటర్లలో పిపిపిపట్ల నమ్మకం తగ్గుతుందన్న అంచనాలున్నాయి. 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఈ కుంభకోణం ప్రభావం పిపిపిపై ఎక్కువ ఉంటుందని అంచనా. దక్షిణకొరియా ప్రజల్లో ఎక్కువగా నైతిక విలువలు, నీతినియమాలకు యువతపట్టం కడుతుంది. ఇప్పుడు యూన్‌సక్ సియోల్‌కు తన సతీమణి చేసిన నిర్వాకం వల్ల ఆనమ్మకం కోల్పోతామేమోనన్న భయం కూడా వెంటాడుతోంది. గతంలో కూడా కొందరు అధ్యక్షులు ఇలాగే ముడుపులకు ఆశపడి, రహస్య కెమేరాల్లో పట్టుబడి పదవులు కోల్పోయి, కారాగారవాసం చేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. దక్షిణకొరియాలో అవినీతికి పాల్పడే రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులకు ప్రజల్లో అంతగా విశ్వాసం ఉండదు. అందువల్లనే ఇప్పుడు యూన్‌సక్ ఇయోల్‌కు రానున్న ఎన్నికలు విషమ పరీక్షగా మారాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



కిమ్‌కియోన్‌హీ

# రహదారులపై మృత్యుకేళి ఆగేదెలా?



డాక్టర్ నీలం సంపత్

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 నాటికే దేశంలో రహదారి ప్రమాదాలను సగానికి సగం తగ్గిస్తామంటూ బ్రజీలియా ఒప్పందంపై సంతకం చేసిన భారతదేశం సదరు గడువును2024 కు పెంచి అది కూడా సాధ్యంకాదనే సత్యాన్ని గ్రహించి చివరిగా 2030 వరకు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ప్రకటించడం గమనార్హం. నిజానికి వివిధ ప్రపంచ బ్యాంక్ ప్రాధికార రోడ్డు ప్రమాదాల నివారణ పథకాల అమలుతో ప్రపంచంలో రోడ్డు ప్రమాదాలు ఐదు శాతం తగ్గగా, ఐరోపా దేశాలలో మాత్రం రహదారి ప్రమాదాలు 2016 నాటికే ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యమైన యాభైశాతం మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించగలగడం అభినందనీయమే. అయితే సర్కారు లెక్కల ప్రకారమే ప్రపంచ సరళికి భిన్నంగా మనదేశంలో మాత్రం గతేడాదితో పోల్చినప్పుడు రోడ్డుప్రమాదాలు పదకొండు శాతం, మృతుల సంఖ్య తొమ్మిది శాతం, క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతానికిపైగా పెరగడం నిస్సందేహంగా ఆందోళన కలిగించేదేనని చెప్పకతప్పదు. నిజానికి దేశ రహదారులలో రెండు శాతంగా ఉన్న జాతీయరహదారులపై అరవై రెండు శాతం ప్రమాదాలు జరగడం, దానికి కారణం మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతుండడం, రహదారుల నిర్మాణంలో లోపాలతోపాటు ప్రమాదకరమైన మలుపులు, లోపభూయిష్టమైన రోడ్ సైనేజ్‌లతోపాటు ఇంకా అనేక కారణాలు ఉన్నప్పటికీ కేవలం డ్రైవర్ల తప్పిదాల మూలానే ప్రమాదాలు జరుగుతున్నాయనే ప్రభుత్వవాదనను అఖిల భారత మోటారు ట్రాన్స్‌పోర్టర్‌ల సంఘం తోసిరాజంటోంది. ఈ నేపథ్యంలో సదరు రోడ్డు ప్రమాదాలలో పాలుపంచుకున్న వాహనాలేవో, సదరు వాహనాలను నడిపిన డ్రైవర్లెవరో తెలిసే అవకాశమే లేని హిట్ అండ్ రన్‌వాహనాలు డ్రైవర్లే రోడ్డు ప్రమాదాలలో సింహభాగాన్ని ఆక్రమించుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ఈ తరహా ప్రమాదాల్లో గతమూడేళ్ల కాలంలో నుండి యేటా నలభైవేల పైచిలుకు వివిధ రకాల వాహనచోదకులు, రోడ్డు యూజర్లు ప్రాణాలను కోల్పోతున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు నిజానికి చోదకుల నిర్లక్ష్యంతో తప్పులతో జరిగే ఈ మరణాల ఘటనలతో పోల్చినప్పుడు దేశంలో నేరపూరిత లక్ష్యంతో, ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న హత్యలు ఇందులో సగం కూడా లేకపోవడం ప్రభుత్వాన్ని ఆలోచింపచేసిన నేపథ్యంలో నిన్నటికినిన్న భారత శిక్షాస్మృతి నుండి భారత న్యాయ సంహితగా పేరు మార్చబడిన నేర న్యాయచట్టాలలో ఓ కీలక సవరణను ప్రతిపాదించి ఆమోదించడం దేశవ్యాప్త చర్చకు డ్రైవర్ల ఆందోళనకు తెరదీసింది. ఈ చట్టం ఇండియన్ పీనల్ కోడ్ రూపంలో ఉన్నప్పుడు హిట్ అండ్ రన్ కేసుల్లో ఐపిసి సెక్షన్ 304(ఏ) కింద అభియోగంమోపి రెండేళ్లజైలు శిక్షతో పాటు సాధారణ జరిమానా లేదా నేరాన్ని బట్టి రెండింటినీ ఏకకాలంలో విధించేది. అయితే భారత న్యాయ సంహితగా మారిన తర్వాత ఇలాంటి ఘోర ప్రమాదాలను అరికట్టడం కోసం రెండు సెక్షన్ ద్వారా శిక్షలను ఖరారు చేయాలనే సవరణను తీసుకురావడం గమనార్హం. మొదటిది సెక్షన్104(1) ప్రకారం ప్రమాదాన్ని చేసిన వారు మానవతా దృక్పథంతో ప్రమాదాల బాధితులను, క్షతగాత్రులను తక్షణమే ప్రమాద స్థలం నుండి హాస్పిటల్‌కు చేర్చడం, ఒకవేళ అలా చేయడానికి ప్రయత్నిస్తే సంఘటన స్థలంలో ప్రజలు తమపై దాడి చేసి గాయపరుస్తారేమోనని భయపడినప్పుడు వంద డయల్ ద్వారా పోలీసులకు సమాచారమిచ్చినప్పుడు లేదా నేరుగా పోలీసులకు లొంగిపోయినప్పుడు, మెజిస్ట్రేట్ ఎదుట హాజరై ప్రమాద సంఘటన విషయాన్ని తెలియచేసినప్పుడు సదరు రోడ్డు ప్రమాదాల ఘటనలో గాయపడిన వారు ప్రాణాలు కోల్పోయినా ఆ నేరం బెయిలబుల్ నేరంగా భావించబడి గరిష్టంగా ఐదు సంవత్సరాల జైలుశిక్షతోపాటు తక్కువ జరిమానాలే విధించబడతాయి. రెండోది



సెక్షన్ 104(2)ప్రకారం ప్రమాదాలు చేసిన డ్రైవర్లపై చర్యలకు పూనుకోకుండా ప్రమాదస్థలం నుండి పారిపోయి అజ్ఞాతంలోకి వెళ్లినప్పుడు వారు చేసిన నేరం నాన్ బెయిలబుల్ నేరంగా గుర్తించబడి సదరు నేరానికి పాల్పడి పారిపోయిన వారికి గరిష్టంగా పది సంవత్సరాల జైలుశిక్షతోపాటు ఏడు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. ఓ మనిషి సాటి మనిషి మరణానికి కారకుడై ప్రమాద స్థలాల నుండి పారిపోతున్న క్రమంలో ప్రమాదాల బారినపడినవారు గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అందక మరణిస్తున్నారు. ప్రమాదాలను చేసిన వాహనాల వివరాలు తెలియక చట్టబద్ధంగా మరణించినవారికి, క్షతగాత్రులకు అందాల్సిన థర్డ్‌పార్టీ బీమా సదుపాయాలు అందడం లేదు. రోడ్డు యూజర్ల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యతలో భాగంగానే భారత న్యాయసంహిత లోని సెక్షన్ 104(2) నిబంధనను చేర్చి అందులో భాగంగానే భారీ జరిమానాలు, కఠిన శిక్షలకు తెరదీయాల్సివచ్చిందని ప్రభుత్వంవాదిస్తోంది. ఈ వాదనని తోసిపుచ్చుతున్న లారీ, ట్రక్ డ్రైవర్లు మాత్రం అత్తెసరు జీతంతో ఆరుగాలం తమ కుటుంబాలకుదూరంగా భిన్న వాతావరణ పరిస్థితులలో వాహనాలను నడుపుతున్న మేము మా నియంత్రణలో లేనికారణాలతో రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పదేళ్ల జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు మా కుటుంబాలకు తీరని నష్టాన్నికలిగిస్తాయి. కాబట్టి గతంలోలాగే రెండేళ్లకు మించకుండా జైలుశిక్షను విధించాల్సిందే. అలాగే స్వల్ప మొత్తం జరిమానాలతో సరిపెట్టే విధంగామళ్లీ చట్టాన్ని మార్చాల్సిందేనంటూ దేశవ్యాప్త ఉద్యమానికి తెరదీయడంతో దేశంలోసాధారణ జనజీవనం స్తంభించడంగమనార్హం. ఈ ఆకస్మాత్ పరిణామంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం సవరించిన సదరు చట్టనిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపి వేయడంతోపాటు మీతో సమగ్రచర్చల తర్వాతనే అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సమ్మె విరమణతో దేశంఊపిరిపీల్చుకుందని చెప్పకతప్పదు. ఈ దేశ రహదారులపై హిట్‌అండ్ రన్ రూపంలో ఘోరప్రమాదాలు చోటు చేసుకోవడంతోప్రజాప్రభుత్వం సదరు దురదృష్టకర సంఘటనలను నివారించడానికి అవసరమైన చట్టపరమైన చర్యలను అనివార్యంగా తీసుకోవాల్సిందే. అందులో భాగంగానే భారత న్యాయసంహితలో సెక్షన్104(2)ద్వారా ప్రమాదాలను చేసి పారిపోతున్న వారిపై కఠిన శిక్షతోపాటు భారీ జరిమానాలను ప్రతిపాదించడం జరిగిందనీ, తద్వారా హిట్ అండ్ రన్ దుర్ఘటనలు గణనీయంగా తగ్గుతాయని న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం. మరోవైపు ప్రభుత్వాలు సైతం రోడ్డు, రవాణాశాఖలతోపాటు పోలీసుశాఖలకు హిట్ అండ్ రన్ ప్రమాదాలను నిరోధించడానికి అవసరమైన సిసి సర్వేయలెన్స్‌తో కూడిన నిఘా నేత్రాల ఏర్పాటు, మితిమీరిన వేగాన్ని రికార్డు చేసే స్పీడ్ గన్‌లతో కూడిన రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని అభివృద్ధి చేసి అందించడంతోపాటు, వాహనాల ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయడానికి అవసరమైన సంఖ్యలో రవాణాశాఖ సిబ్బందిని నియామకం చేయడంతోపాటు వారికవసరమైన అన్ని అవస్థాపనాసౌకర్యాలను తక్షణమే సమకూర్చాలి. మెజార్టీ రోడ్డు ప్రమాదాలు మావన తప్పిదాలతోనే జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రభుత్వేతర సేవాసంస్థలతో సమన్వయంతో అన్ని రకాల వాహనాల చోదకులతోపాటు రోడ్డుయూజర్లందరికీ దేశ రహదారులపై భద్రతతో కూడిన ప్రయాణాన్ని కొనసాగించడానికి అవసరమైన అవగాహనను కలిగించడం ద్వారారోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. అదే విధంగా మారుతున్న వాహనాల ఫీచర్లను, రహదారుల స్థితిగతులను, స్వభావాన్నిబట్టి డ్రైవర్లకు ఎప్పటికప్పుడు డ్రైవింగ్‌లో పునశ్చరణ శిక్షణను ఇప్పించడం ద్వారా మాత్రమే వారిని ఉత్తమ వాహన చోదకులుగా మార్చవచ్చు. అది జరిగినప్పుడే ఐక్యరాజ్యసమితి ఆశించిన మేరకు ఈ దేశంలో రహదారి ప్రమాదాలను యాభైశాతం తగ్గించాలనే ప్రభుత్వలక్ష్యం కూడా నెరవేరుతుంది. ఈ నేపథ్యంలోనే దేశంలో ప్రతియేటా మోర్త్ నేతృత్వంలో కొనసాగే 35వ నేషనల్ రోడ్ సేఫ్టీ ఉత్సవాలను ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14వరకు జరపాలని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న స్టేక్ హోల్డర్లందరికీ మోర్త్ విస్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగింది. నెల రోజులపాటు జరిగే సదరు అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వర్తించడం కోసం జిల్లాకు ఒకలక్ష నుండి మూడు లక్షల రూపాయల నిధులను కేటాయించడం అభినందనీయమే. ●

# దేశంలో 96 కోట్ల మంది ఓటర్లు

## వీరిలో 47 కోట్ల మంది మహిళా ఓటర్లు



**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ఓటర్ల సంఖ్య 96 కోట్లకు చేరిందని కేంద్ర ఎన్నికల కమిషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో మహిళా ఓటర్లు 47 కోట్ల మంది ఉన్నారని ఇసి తెలిపింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 96 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని పేర్కొంది. ఈ సంఖ్య 2019 సార్వత్రిక ఎన్నికల్లో 91 కోట్లు ఉండగా ప్రస్తుతం దానికంటే 5 కోట్ల అధికం కావడం విశేషం. అలాగే, అర్హులైన ఓటర్లలో 1.73 కోట్ల మంది 18,19 యేళ్ల వయసువారు ఉన్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం 12 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, దాదాపు 1.5 కోట్ల మంది సిబ్బందిని విధుల్లో నియమించనున్నట్లు ఇసి వర్గాలు వెల్లడించాయి. గతేడాది రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ పంపిన ఓ లేఖ ప్రకారం దేశంలో 1951లో 17.32 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉండగా 1957 నాటికి 19.37 కోట్లు ఉన్నారు. ఇక 2019 నాటికి ఈ సంఖ్య 91.20 కోట్లకు చేరింది. తొలి సాధరణ ఎన్నికల్లో 45 శాతం పోలింగ్ నమోదయింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇది 67 శాతంగా ఉంది. మొత్తం ఓటర్లలో 18 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. కాగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. మన ప్రజాస్వామ్యం విశాలత, ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందుకు ఇసిని అభినందించారు. ఇసి ఇప్పటివరకు 17 పార్లమెంట్ ఎన్నికలు, 400కి పైగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇసి ఓటర్ల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఎన్నికల పండుగ దేశానికి గర్వకారణం అనే ట్యాగ్‌లైన్‌తో దీనిని చేపట్టింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ రాజకీయ పార్టీలు విభజన కంటే ప్రేరణ కల్పించే చర్చల్లో పాల్గొనాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు ఏర్పాట్లు చేయడం అంత సులభం కాదు. అన్ని రకాల సవాళ్లు ఉన్నప్పటికీ, ఎన్నికల కమిషన్ బృందం ఈ కష్టమైన పనిని నిర్వహిస్తుంది. ఇది మన ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం అని రాష్ట్రపతి అన్నారు. కాగా, మరో నెల రోజుల్లో ఎన్నికలకు షెడ్యూల్ వెల్లడి కానుంది.



## 11 సీట్ల ఫార్ములా ప్రకటించిన సమాజ్‌వాదీ పార్టీ

### చర్చలు కొనసాగుతున్నాయన్న కాంగ్రెస్

**లక్నో, జనవరి 27:** బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటానికి ఏర్పడిన ఇండియా కూటమికి గట్టి దెబ్బగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరిన సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించారు. 'కాంగ్రెస్‌తో మా స్నేహపూర్వక కూటమి 11 బలమైన సీట్లతో శుభారంభమైంది. గెలుపు ఈక్వేషన్లతో ఈ ట్రెండ్ ముందుకు సాగుతుంది. ఇండియా కూటమి, పిడిఎ వ్యూహం చరిత్రను మారుస్తుంది'అని అఖిలేష్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ స్పందన..**

అఖిలేష్ ట్వీట్ వెలువడిన కొద్దిసేపటికే కాంగ్రెస్ స్పందించింది. డీల్ ఇంకా కుదరలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌కు సంబంధించిన అఖిలేష్ యాదవ్, అశోక్‌గెహ్లాట్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కలుసుకుంటారని, చర్చలు ముగిసిన తర్వాతే ఫార్ములా (సీట్ల పంపకం) ఏమిటనేది చెప్పగలమని ఆయన అన్నారు. కాగా, తనకు ఇంకా ఎలాంటి సమాచారం లేదని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ తెలిపారు. సీట్ల పంపకాలపై సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా.. రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్‌డి)తో ఇప్పటికే సీట్ల పంపకాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఖరారు చేసింది. ఆ ప్రకారం ఆర్‌ఎల్‌డి 7 సీట్లలో పోటీ చేయనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 71 సీట్లు గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ 5 సీట్లు, కాంగ్రెస్-2, ఆర్‌ఎల్‌డి ఒక సీటు గెలుచుకున్నాయి.

కాగా, పశ్చిమబెంగాల్‌లో 'ఇండియా' కూటమితో పొత్తు లేదని మమతాబెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి పలు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ వాటిని నిర్ద్వంద్వంగా ఆ పార్టీ తోసిపుచ్చినందున టిఎంసి ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తుందని ఆమె తెలిపారు. మరోవైపు, పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని 'ఆప్' ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇటీవల తెలిపారు.

## పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభణ

### మూడువారాల్లో 200 మంది చిన్నారుల మృతి!

**ఇస్లామాబాద్, జనవరి 27:** పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభిస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు 10వేలకు పైగా న్యుమోనియా కేసులు నమోదయ్యాయి. ఈ మూడు వారాల్లో న్యుమోనియా కారణంగా పంజాబ్ ప్రావిన్‌లో 200మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ప్రావిన్సు జనవరి తేదీ నుంచి ఇప్పటి 10,520 కేసులు నమోదైనట్లు పంజాబ్ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 220మంది చిన్నారులు మరణించినట్లు పేర్కొంది. ఐదేళ్ల లోపు వారే. పంజాబ్ రాజధాని లాహోర్‌లో అతిశీతల కారణంగా ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ప్రాణాలు కోల్పోయినవారు పోషకాహార లోపంతో చనిపోయినట్లు న్యుమోనియా వాక్సిన్ తీసుకోని వారేనని స్పష్టం చేసింది. దీనికారణంగా ఆపధర్మ ప్రభుత్వం ఉదయం పాఠశాలలు తెరుచుకోవడంపై నిషేధం విధించింది.

## ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు రూ.25 కోట్లు ఆఫర్ చేసింది

### బిజెపిపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు




**న్యూఢిల్లీ, జనవరి 27:** తమ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బిజెపి కుట్రలు చేస్తోందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలతో బిజెపి చర్చలు జరుపుతోందని, ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ముఖ్యమంత్రిని త్వరలో అరెస్టు చేస్తామని బెదిరించిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు వ్యూహరచన చేస్తోందని ఈ మేరకు కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆప్‌కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలతో బిజెపి ఇటీవల సంప్రదింపులు జరిపింది. కొద్ది రోజుల్లో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తామని తర్వాత ఎమ్మెల్యేలను చీల్చి తమ వైపు తిప్పుకుంటామని చెప్పారు. ఇప్పటికే 21 మంది ఆప్ శాసన సభ్యులతో మాట్లాడాం. మరికొంత మందితోనూ టచ్‌లో ఉన్నాం. అనంతరం ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం. మీరు కూడా మా వెంట రావాలి రూ.25 కోట్లు ఇస్తాం, బిజెపి టికెట్‌పై పోటీ చేయాల్సి ఉంటుంది అని చెప్పినట్లు కేజ్రీవాల్ ఆరోపించారు.

21 మంది ఎమ్మెల్యే లను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలను మాత్రమే సంప్రదించారని ఆప్‌కి అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోందని, వారందరూ వారి ఆఫర్‌ను గట్టిగా తిరస్కరించారని కేజ్రీవాల్ చెప్పారు. మద్యం కుంభకోణంలో నన్ను అరెస్టు చేయలేక ఢిల్లీలోని మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నుతోంది. కానీ వారి ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ మాకు మద్దతుగా ఉంటారు.

మా ఎమ్మెల్యేలంతా కూడా గట్టిగానే కలిసి ఉన్నారు. ఈసారి కూడా ఈ వ్యక్తులు తమ దుర్మార్గపు కుట్రల్లో విఫలమవుతారు అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆప్ చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక తన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజలు ఆప్ పట్ల అపారమైన ప్రేమను కలిగి ఉన్నారని, ఎన్నికల్లో బిజెపిని ఓడించారని అన్నారు. అయితే గతంలోనూ కేజ్రీవాల్ ఇటువంటి ఆరోపణలు చేయడం గమనార్హం.

## నిజ్జర్ హత్య కేసులో భారత్ నుంచి పూర్తి సహకారం

### కెనడా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ కీలక వ్యాఖ్యలు




**ఒట్టావో, జనవరి 27:** ఖలిస్తానీ ఉద్యమ నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ నుంచి పూర్తి సహకారం అందుతోందని కెనడా తాజా మాజీ నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ అడ్వైజర్ జోడీ థామస్ తెలిపారు. శుక్రవారం ఆమె తన పదవి నుంచి పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. 'నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ పూర్తిగా సహకరిస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ బలోపేతమయ్యే దిశగా ముందుకు వెళుతున్నాయి. నిజ్జర్ హత్య కేసులో ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ చేస్తోంది. విచారణ సాఫీగా సాగేందుకు భారత్ మాతో కలిసి పనిచేస్తోంది' అని థామస్ చెప్పారు. కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఉన్న సర్రే నగరంలో 2023 జూన్ 18న నిజ్జర్ హత్య జరిగింది. ఈ హత్యకు భారత్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ (రా) వింగ్‌కు చెందిన ఏజెంట్లకు ఉన్న లింకుపై విచారణ చేపట్టామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఆ దేశ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యల తర్వాత ఇరు దేశాలు రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. ట్రూడో వ్యాఖ్యలు అభ్యంతరకరమని అప్పట్లో భారత్ ఖండించింది.

## నేడు సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకలు

### హాజరుకానున్న ప్రధాని మోడీ

#### ఒకే వేదికపై 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టును 1950 జనవరి 28 న ప్రారంభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజెఐ) వైవి చంద్రచూడ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ వేడుకలకు న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపాల ధగధగలతో క్యాంపస్ వెలిగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వేడుకలను సుప్రీంకోర్టు అడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే చారిత్రక వేడుకలకు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, దేశంలోని 25 హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు సైతం ఒకే వేదికను పంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా 75 సంవత్సరాల సావనీర్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు. ఎన్నెన్నో చారిత్రక సన్నివేశాలు, సందర్భాలు, తీర్పులు సావనీర్‌లో అందుబాటులోకి తెచ్చారు. అంతేగాక సర్వోన్నత న్యాయస్థానానికి సంబంధించిన డిజిటల్ సుప్రీంకోర్టు రిపోర్ట్స్, డిజిటల్ కోర్టులు 2.0 కొత్త వెబ్‌సైట్‌ను లాంచ్ చేస్తారు. ఈ వెబ్‌సైట్‌లో సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగానే చూసే అవకాశం ఉంది. 1950 నుంచి ఇప్పటి వరకు 519 వాల్యూమ్స్, 36,308 కేసుల రిపోర్టులను గూర్చి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 159

### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,894కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,827మంది కోలుకోగా 1623మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,444కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,75,035కి చేరగా, 80,26,127 మంది వరకు కోలుకున్నారు.



## తండ్రి కాబోతున్న ముఖ్యమంత్రి

**చండీగఢ్, జనవరి 27:** రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తన వ్యక్తిగత విషయానికి సంబంధించిన గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో తాను తండ్రి కాబోతున్నట్లు చెప్పారు. తన భార్య గురుప్రీత్‌కౌర్ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణీ అని వెల్లడించారు. రిపబ్లిక్ డే సందర్భంగా లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మాన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలనుద్దేశించి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన భగవంత్‌మాన్ తన భార్య డాక్టర్ గురుప్రీత్‌కౌర్ గర్భవతి అని మార్చిలో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు ప్రకటించారు. మార్చిలో ఒక శుభవార్త వస్తుంది.

నా భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ 7 నెలల గర్భవతి. ఒక సామాజిక సమస్యపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రకటన చేస్తున్నా అని మాన్ ప్రకటించారు. కొందరు లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. ఆరోగ్యం ప్రకృతిప్రసాదించిన అతి పెద్ద వరమన్న మాన్ అబ్బాయి అయినా అమ్మాయి అయినా సరిసమానంగా ప్రేమించాలన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడాలు వద్దని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.


పుట్టబోయే బిడ్డ లింగాన్ని గుర్తించేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు విజప్తి చేశారు. దేవుని ఆశీర్వాదం ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. తాము కూడా ఇప్పటి వరకు పుట్టేది ఆడ, మగ అనేది తెలుసుకోలేదని తెలుసుకోవాలనుకోవటం లేదని అన్నారు. కాగా భగవంత్‌మాన్ పంజాబ్ సిఎంగా బాధ్యతలు చేపట్టాక డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను జులై 2022లో వివాహం చేసుకున్నారు. ఆమె మాన్‌కి రెండవ భార్య. అంతకుముందే అతను మరో పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్నారు. వీరి వివాహానికి ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సన్నిహితులు హాజరయ్యారు.

## కేరళ గవర్నర్‌కు ఎస్ఎఫ్ఐ నిరసన సెగ

**తిరువనంతపురం, జనవరి 27:** తన కాన్వాయ్ వెళ్తుంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు నిరసన తెలపడంతో కేరళ గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ అనూహనయంగా వ్యవహరించారు. తన కారు దిగి, రోడ్డుపక్కన ఒక షాపు ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టుచేయాలంటూ డిమండ్ చేస్తూ అలా అభ్యంతరం వ్యక్తం చేశారు. కొల్లాం జిల్లాలో ఈ ఘటన జరిగింది. గవర్నర్ ఓ కార్యక్రమానికి వెళ్తుండగా, అధికార సిపిఎం అనుబంధ సంస్థ ఎస్ఎఫ్ఐకు చెందిన కార్యకర్తలు నిబంధనలు విరుద్ధంగ నల్లజెండాలను ప్రదర్శించి నరసన తెలపడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. ఆయన వెంటనే కారుదిగి, దగ్గర్లోని షాపు నుంచి కుర్చీతీసుకుని రోడ్డు పక్కన వేసుకుని కూర్చున్నారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా దృశ్యాలు టీవీ ఛానెళ్లలో ప్రసారం అయ్యాయి. కేరళలో గవర్నర్, సీఎంలమధ్య చాలా కాలంగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం పంపించిన ఏ బిల్లులను గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్యా గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోకనయం వంటి అంశాలపై ఇద్ద మధ్యా బేధాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈక్రమంలోనే తాజా ఘటన చోటు చేసుకుంది.

## 'ఆమెకు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందే'

### ట్రంప్‌నకు భారీ జరిమానా



**న్యూయార్క్, జనవరి 27:** అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు కేసుల్లో వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్‌లోని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్ .. ఇప్పుడు పరువు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్‌నకు ఏ భారీ జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో విచారణ జరుగుతుండగా ట్రంప్ అనూహ్యంగా కోర్టుహాలు నుంచి బయటకు వెళ్లి పోయాడు. కాగా .. ఈ వ్యవహారంలో ట్రంప్‌నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. కరోల్ ట్రంప్ లైంగికంగా వేదించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకు గాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చెస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. అమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ జరిమానాపై ట్రంప్ స్పందిస్తూ బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఈ తీర్పు హాస్యాస్పదం. మన న్యాయవ్యవస్థ నియంత్రణ కోల్పోయింది. దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు' అని మండిపడ్డారు. దీనిపైకోర్టులో అప్పీలు చేయనున్నట్టు తెలిపారు. 1996లో మాన్‌హటన్‌లోని ఓ డిపార్ట్‌మెంట్‌స్టోర్‌లో కరోల్‌కు ట్రంప్ పరిచయమయ్యారు. అప్పుడు వేరే మహిళకు లోదుస్తులను బహుమతిగా ఇవ్వాలంటూ ట్రంప్ తనతో మాట కలిపారని ఆమె తెలిపారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్నతనపై లైంగిక దాడికి పాల్పడానడరని ఆరోపించారు.

దాంతో తాను షాక్‌కు గురయ్యానని.. అత్యాచార బాధితురాలిగా తనను తానుచూసుకోలేకపోవడం వల్లనే అప్పట్లో పోలీసులకు పిర్యాదు చేయలేదన్నారు. అయితే, ఈ ఘటన జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ పుస్తకంలో ఆమె వెల్లడించిన వివరాలను న్యూయార్క్ మ్యాగజైన్ 2019లో ప్రచురించింది. వాటిపై ట్రంప్ స్పందిస్తూ. ఆమెనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## మళ్లీ రాఘవేంద్రనే ఎంపిగా గెలిపించండి

### శామనూరు ఎమ్మెల్యే శివశంకరప్ప సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయన సాక్షాత్తు దావణగెరె జిల్లా ఇంఛార్జీ మంత్రి తండ్రి. ఆరుసార్తు కాంగ్రెస్ ఎంఎల్‌ఎగా గెలుపొంది మూడుసార్లు మంత్రిగా పనిచేసిని సీనియర్ నాయకుడు. ఆయనే శామనూరు శివ శంకరప్ప.

సంచలన వ్యాఖ్యలకు పేరుమోసిన శివశంకరప్ప కాంగ్రెస్‌లో పెద్దాయనగానే చెలామణి అవుతున్నారు. 92 సంవత్సరాల వయస్సున్న ఈయన అఖిలభారత వీరశైవలింగాయత మహాసభకు అధ్యక్షుడు. లింగాయత నాయకులంటే ఒకింత ప్రీతి జాస్తి. ఇటీవల ఈయన కర్ణాటక ప్రభుత్వం జరిపిన కులగణన నివేదికను ఎట్టి పరిస్థితుల్లోను ప్రకటించకూడదని డిమాండ్ చేసి సిద్ధరామయ్యను ఇరుకున పెట్టారు. ఆ నివేదిక ప్రకటిస్తే లింగాయతులకు అన్యాయం జరుగుతుందని బాహాటంగానే సర్కారుపై ధ్వజమెత్తిన వ్యక్తి. ఆయనే సాక్షాత్తు శివమొగ్గలో జరిగిన లింగాయత మఠం సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని అక్కడ మాజీ సిఎం యడ్యూరప్ప తనయుడు తాజా బిజెపి ఎంపీ బివై. రాఘవేంద్రను పొగడ్తలతో ముంచెత్తారు. రాఘవేంద్ర మాబాగా శివమొగ్గ జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని ఈయనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసి గెలిపించాలని సభలో పిలుపిచ్చారు. దీంతో కంగుతినటం కాంగ్రెస్ నాయకుల వంతయ్యింది.

శివమొగ్గ సీటును ఎలాగైనా గెలవాలని ఆజిల్లా ఇంఛార్జీ మంత్రి మాజీ సిఎం ఎస్.బంగారప్ప తనయుడు మధు బంగారప్ప రేయనకపగలనక కృషి చేస్తుంటే తమ పార్టీ సీనియర్ నాయకుడు శివశంకరప్ప కాంగ్రెస్ నాయకత్వాన్ని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేసి ఇబ్బందికి గురి చేశారని అన్నారు. దీనిపై హోం మినిస్టర్ జి.పరమేశ్వర స్పందిస్తూ పెద్దాయన అలా మాట్లాడటం తగదని చెప్పారు. ఆయన కాస్తంత ముందు వెనకా చూసుకుని మాట్లాడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సిఎం మాత్రం దీనిపై ఎటువంటి స్పందన చూపలేదు. ఒకవంక కాంగ్రెస్ కర్ణాటకలో కనీసం 20 సీట్లను గెలవాలని కృతనిశ్చయంతో ఉంటే శివశంకరప్ప వ్యాఖ్యలు వీరికి ముళ్లుగా పరిణమించాయి.

# జిల్లా ప్రధాన ఆస్పత్రికి అనుసంధానంగా ఆరోగ్యకేంద్రాలు



**నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలి**
**కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు**
**వైద్య సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**
**మంచుకొండ శంకుస్థాపన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 27:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలు నిర్మించి పేదలకు మెరుగైన వైద్యసేవలను అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథ పాలెం మం డలం మంచుకొండలో రు.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు శనివారం సాయంత్రం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఆరోగ్యకేంద్రాలు పనిచేయాలని నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూరిచేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులు చేపట్టి ఈ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎట్టి పరిస్థితుల్లో జాప్యం చేయవద్దని ఇంజనీరింగ్ శాఖ అధికారుల్ని అక్కడికక్కడే ఆదేశించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, తండాలు, దళితవాడలు, కోయకాలనీల్లో నివసిస్తున్న నిరుపేదలు జిల్లా ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రి తరహాలో నిత్యం ఆరోగ్య ఉపకేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉంటూ సేవలు అందించాలని కోరారు. కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం ద్వారా వైద్య సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత గ్రామంలోని గ్రామస్థులు వివిధ సమస్యలపై మంత్రికి విన్నవించారు. ఈ సభలో సర్పంచ్ వాంకుడోతు విజయాదీపక్, తాహశీల్దార్ విల్సన్ లూథర్, యంపిడివో రామకృష్ణ, యంఇవో శ్రీనివాస్, యంవో బాలకృష్ణ, పివో నీలోహిణ, ఎడిఎ శ్రీనివాసరావు, ఇఇ తానాజీ, ఎఇలు ఆధిత్యరాజు, విశ్వనాథం, యంపిటిసి రాణి జిల్లా నాయకులు మానుకొండ రాధాకిశోర్, గుడిపుడి రామారావు, గుత్తా వెంకటేశ్వరరావు, బానోతు తారాదేవి, తమ్మిన్ని నాగేశ్వరరావు, వాంకుడోతు దీపక్‌నాయక్ తదితురులు పాల్గొన్నారు.

డబ్బు పంపకంలో ముదిరిన గొడవ..

## కన్నతండ్రిని, మేనమామను దారుణంగా హత్యచేసిన కొడుకు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జనవరి 27, ప్రభాతవార్త:** డబ్బుల విషయంలో తండ్రీకొడుకుల మధ్య జరిగిన కొట్లాటలో కొడుకు కన్నతండ్రితోపాటు అడ్డువ వచ్చిన మేనమామను అతిదారుణంగా హత్యచేసిన ఘటన శనివారం మైలార్ దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొద్దిరోజుల క్రితం తండ్రి లక్ష్మీనారా యణ ఇల్లు విక్రయించగా అగ్రిమెంట్‌లో భాగంగా రూ. 15 లక్షలు వచ్చాయి. డబ్బుల పంపిణీ విషయంలో తండ్రీకొడుకుల మధ్య వివాదం చోటు చేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. బాబుల్‌రెడ్డి నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణ (50) వృత్తిరీత్యా హమాలీ. ఆయన చిన్న కొడుకు రాకేష్(24) ఆటో డ్రైవర్. కాగా లక్ష్మీనారాయణ కొద్దిరోజుల క్రితం ఇల్లు విక్రయించటంతో అగ్రిమెంట్‌లో రూ. 15 లక్షలు వచ్చాయి. ఈ డబ్బులు విష యంలో కొద్దిరోజులుగా తండ్రి లక్ష్మీనారాయణ, కొడుకు రాకేష్ మధ్య వివాదం జరుగుతున్నది. ఈ వివాదాన్ని పరిష్కరించటానికి మంత్రాలయానికి చెందిన రాకేష్ మేనమామ శ్రీనివాస్(57) బాబుల్‌రెడ్డినగర్‌కు వచ్చాడు. ఈ విషయంలో ఇంటి వద్ద మాట్లాడుతున్నారు. అదే సమయంలో లక్ష్మీనారాయణ అగ్రిమెంట్‌లో వచ్చిన డబ్బులు తనకు ఇవ్వాలని భార్యను అడిగాడు. అందుకు భార్య అంగీకరిం చకపోవటంతో లక్ష్మీనారాయణ భార్యను కొట్టాడు. తల్లిని ఎందుకు కొడుతున్నా వంటూ కొడుకు రాకేష్ తండ్రి లక్ష్మీనారాయణను ఇంటి నుంచి బయటకు తీసుకు వచ్చి రాడ్‌తో దాడిచేయటంతోపాటు ముఖంపై కొట్టడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. రాడ్‌తో దాడిచేస్తున్న మేనల్లుడు రాకేష్ ఆపటానికి ప్రయత్నిం చిన మేనమామ శ్రీనివాస్‌పై కూడా దాడియటంతో తీవ్రగాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రగాయాల పాలైన శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు. శ్రీనివాస్‌కు ఇద్దరు ఆడపిల్లలు, భార్య ఉన్నారు. పరారీలో ఉన్న నిందితుడు రాకేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అన్నికోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## వచ్చే నెలలో రూ.500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

**మార్గదర్శకాల రూపకల్పనపై కసరత్తు**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే నెల నుండి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీలను అమలు చేయాలని నిర్ణయించుకుంది. ప్రధానంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరాతో పాటు, మరో హామీ అయిన గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి అమల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది. దీనికి సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ రెండు పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వీటి అమలుకు మార్గదర్శకాలను రూపొందిస్తూ కార్యాచరణను సిద్ధం చేసే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల నుండి తొలి విడతగా అర్హులను గుర్తించనున్నారు. దరఖాస్తుల్లో ఈ రెండు పథకాలకు నమోదు చేసుకున్న వారి జాబితాలను రూపొందించి, వాటిలో ఎవరిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలనే దానిపై కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే దరఖాస్తుల డేటా ఎంట్రీ చివరి దశకు రాగా, ఈ రెండు పథకాల అర్హతలను గుర్తించేందుకు రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు కూడా ఫైనల్ కానున్నట్లు సమాచారం. వాటి ప్రకారం దరఖాస్తు నుండి రూపొందించిన జాబితాలో అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు. గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ రెండు పథకాలనూ మహిళల పేరుమీదనే అమలు చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడైంది.

## యూరియా కోసం రైతుల కష్టాలు షురూ

**డిమాండ్ మేరకు సరఫరా నిల్**
**క్యూలో గంటల తరబడి నిరీక్షణ**
**నిల్వలు ఉన్నాయంటున్న వ్యవసాయ శాఖ**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను ముమ్మరంగా సాగుతున్న తరుణంలో యూరియా కోసం రైతులకు కష్టాలు మొదలయ్యాయి. డిమాండ్‌కు అనుగుణంగా యూరియా సరఫరా లేకపోవడంతో తెలంగాణలో వివిధ జిల్లాల రైతాంగం పరేషాన్ అవుతున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడి యూరియా కోసం నిరీక్షిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో ఒక్కో రైతులకు ఒకటి లేదా రెండు బస్తాల చొప్పున సర్దుబాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని వరంగల్, నల్లగొండ, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట్, భువనగిరి తదితర జిల్లాల్లో ఎరువుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాల చుట్టూ ఎరువులు ప్రధానంగా యూరియా కోసం ప్రదక్షిణాలు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లో యూరియా కొరత ఉన్నా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఎక్కడా ఇబ్బంది లేదని, రైతులకు సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్నారు. తమ దగ్గర యాసంగికి అవసరమైన యూరియా నిల్వ ఉందని, కొరత గురించ తమ వద్ద ఎటువంటి సమాచారం లేదని స్పష్టం చేస్తున్నారు.

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా కోసం రైతులు బారులుతీరుతున్నారు. ఈ జిల్లాలో వరద కాలువకు ఇటీవల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి నీళ్ల వదలడంతో వరి ఎక్కువగా సాగు చేశారు. మొదటి దశలో పొలాలకు వేసేందుకు రైతులు యూరియా కోసం సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాలతో పాటు, ప్రైవేటు డీలర్ల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట యూరియా కోసం దాదాపు 200 మంది రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఈ సంఘానికి వ్యవసాయ అధికారులు 450 బస్తాలు పంపగా, ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేసి సరిపెట్టారు. దీంతో బయట మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయక తప్పలేదు. ఇక్కడ కూడా జింక్ తదితర వాటిని కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామంటూ నిబంధనలు పెడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరంగల్ జిల్లాలో యూరియా లభ్యత లేకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. మార్కెట్‌లో సరిపడా యూరియా నిల్వలు లేవని, ఉన్న వాటిని అధిక ధరలకు విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో చాలా చోట్ల యూరియా దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఎరువుల కొరత ఉందని, సరిపడా యూరియా లేదని వరంగల్ ఫర్టిలైజర్స్ డీలర్ల సంఘం చెబుతుండగా, యూరియాకు కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారులు పేర్కొంటుండం విశేషం. కాగా ప్రస్తుత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణం 50 లక్షల ఎకరాలకు పైగా నాట్లు పడతాయని అంచనా. ఈ సీజనుకు మొత్తం 19.24 లక్షల టన్నుల మేర వివిధ ఎరువులను సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ సీజనులో సాగు నీటి షెడ్యూల్‌ను ప్రకటించిన అన్ని ప్రధాన ప్రాజెక్టుల కింద యాసంగి నాట్లు ఊపందుకోవడంతో అన్ని జిల్లాల్లో 9 లక్షల టన్నుల ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. యాసంగి కార్యకలాపాల సన్నాహక నెలల్లో 3.57 లక్షల టన్నుల యూరియాను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని గోదాముల్లో 4.68 లక్షల టన్నుల యూరియా సిద్ధంగా ఉందని అంటున్నారు. జిల్లాల్లో యూరియా కొరత ఉన్నా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఎక్కడా ఇబ్బంది లేదని, రైతులకు సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్నారు. తమ దగ్గర యాసంగికి అవసరమైన యూరియా నిల్వ ఉందని, కొరత గురింత తమ వద్ద ఎటువంటి సమాచారం లేదని స్పష్టం చేస్తున్నారు.

## మహబూబాబాద్ ఎంపి స్థానాన్ని ఆదివాసీలకు కేటాయించాలి

**జాతీయ ఆదివాసీ అఖిలపక్ష సంఘాల జెఎసి**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** మహబూబాబాద్‌లో ఆదివాసీలు అత్యధిక జనాభా కలిగి ఉన్నందును ఆపార్లమెంట్ స్థానాన్ని ఆదివాసీ నేతలకు కేటాయించాలని జాతీయ ఆదివాసీ అఖిలపక్ష సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ ఖమ్మం మాజీ ఎమ్మెల్యే చండా లింగయ్య దొర మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అదివాసీలు 3లక్షల 70వేలమంది ఉన్నారని అందులో అత్యధి కంగా కోయలు ఉన్నార న్నారు. ఈ నేపథ్యంలో వివిధ పార్టీలు ఆదివాసీలను రాజకీయంగా ప్రోత్స హించాలన్నారు. కానీ కొన్నిపార్టీలు ఇది గుర్తించకుండా తక్కువ జనాభా కలిగిన లంబాడీలకు ఎమ్మెల్యేలుగా,ఎంపిలుగా అవకాశం కల్పిస్తూ ఆదివాసీలను రాజకీయంగా తమను అణగదొకుతున్నారన్నారు. ఈనేపథ్యంలో తమ వర్గాలకు చెందిన నాయకులు ఎంపిలుగా అవకాశం దక్కేలా కార్యచరణ రూపొందిస్తూ అన్నిసంఘాలతో జేఏసీ ఏర్పాటు చేశామన్నారు. తమడిమాండ్‌ను సిఎం రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి ఆదివాసీలకు అవకాశం కల్పించేవరకు పోరాటం చేస్తామన్నారు. ఈసమావేశంలో కోఆర్డినేటర్ పొడుగు శ్రీనాథ్, తుడుందెబ్బ అధ్యక్షులు పట్టం ఉపేందర్, రమణాల లక్ష్మయ్య, పట్టం నారాయణదొర, గోండ్వాణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ వాసం రామకృష్ణ, పాడెం కృష్ణప్రసాద్, కుంజ శ్రీను, చీమ వెంకటే శ్వర్లు, ఎరుకల సంఘం లోకినిరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య దొర, పొడుగు శ్రీనాథ్ తదితరులు

## త్వరలో రాష్ట్రంలో కులగణన

**నియోజకవర్గానికో ఇంటెగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్**
**గురుకులాలకు సొంత భవనాలకు స్థలాల గుర్తింపు**
**గ్రీన్‌ఛానల్ ద్వారా డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు**
**విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మరింత ప్రయోజనం**
**బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ విభాగాల సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** త్వరలోనే రాష్ట్రంలో కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కులగణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో బీసీ,మైనారిటీ,గిరిజన సంక్షేమ విభాగాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ హాస్టళ్లు,గురుకులాలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు,వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. మహాత్మా జ్యోతిభాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సిఎం ఆదేశించారు. ఇప్పుడు దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్‌ల ఆధారంగా టాప్ యూనివర్సిటలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలని అన్నారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్‌లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. దీంతో స్కూళ్ల నిర్వహణ,పర్యవేక్షణ,అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువుకోవటం ద్వారా వారిలో ప్రతిభా పాటవాలు పెరుగుతాయని,పోటీ తత్వం పెరుగుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకుంటే ప్రత్యామ్నాయంగా అదే సెగ్మెంట్లో మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకు పైగా విస్తీర్ణమున్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలు ఉంటే పరిశీలించాలని అన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థల,కంపెనీల సహకారం తీసుకోవాలని సిఎం అన్నారు. సీఎస్ఆర్(కార్పొరేట్ షోషల్ రెస్పాన్సిబులిటీ) ఫండ్స్‌ను సమీకరించాలని,ముందుకు వచ్చే దాతల నుంచి విరాళాలు స్వీకరించి ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు,విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు,నోట్ బుక్స్,యూనిఫామ్స్,పుస్తకాలను కూడా సిఎస్ఆర్ ద్వారా నిధులు సమీకరించాలని సూచించారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో హీరో వెంకటేశ్ భేటీ



**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టాలీవుడ్ హీరో దగ్గుబాటి వెంకటేశ్, నిర్మాత దగ్గుబాటి సురేశ్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం సీఎం ఇంటికి చేరుకున్న వీరు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో కొద్దిసేపు చిత్ర పరిశ్రమ సమస్యలు తదితర వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంతరెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తాము తొలిసారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపడం జరిగిందని సీఎంతో భేటీ అయిన తదుపరి దగ్గుబాటి సోదరులు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా వీటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే రేవంత్‌రెడ్డిని ఇటీవల మెగాస్టార్ చిరంజీవి, యువసామ్రాట్ నాగార్జున కలిశారు.

## అక్రమంగా నిల్వ ఉన్న 450 బస్తాల యూరియా సీజ్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులకు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క యూరియాకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొందరు డీలర్లు వాటిని పక్కదారి పట్టించి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ఎరువుల విక్రయానికి సంబం ధించి గోదాంలో అక్రమంగా యూరియాను నిల్వ ఉంచారు. ఈ సమాచారం అందుకు వ్యవసాయ శాఖ అధికారులు ఆ ఫెర్టిలైజర్ షాపు గోదాముపై దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 450 బస్తాల యూరియానుసీజ్ చేసినట్లు వ్యవసాయ శాఖ కమిషనరేట్ అధికారులు వెల్లడించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సి మహేష్‌కుమార్‌గౌడ్**
**కొత్త, పాత నాయకులు కలిసి పనిచేయాలి : షబ్బీర్‌అలీ**
**గర్వం తలకెక్కి మాట్లాడుతున్న కెటిఆర్: మధుయాష్కీ**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** పార్లమెంట్ దిగువసభకు జరిగే ఎన్నికలలో తెలంగాణలో అన్ని లోక్‌సభ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఇంకా అనేక జిల్లాలలో ప్రజలు కాంగ్రెస్ విధానాలకు ఆకర్షితులై వలసవస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎంఎల్‌సి మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో నిజామాబాద్ కు చెందిన బిఆర్ఎస్, ఎంఐఎం, సిపిఐ,సిపిఎం పార్టీలనుంచి పలువురు నాయకులు పెద్ద ఎత్తున వారి అనుచరులతో వచ్చి కాంగ్రెస్‌లో చేరినారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానిస్తూ మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడినారు. రాష్ట్రంలో దొరల గడిల పాలన అంతమైంది ప్రజాపాలన జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామిలను అమలు చేసి ప్రజల విశ్వాసం పొందుతుందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ నుంచి 36మంది కీలక నేతలు వచ్చారని ఆయన తెలిపారు. కొత్త పాత నాయకులు కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కలిసి పనిచేయాలని అన్నారు.నిజామాబాద్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీ మాట్లాడుతూ గర్వం తలకెక్కి కెటిఆర్ తాను ఇంకా ముఖ్యమంత్రి కొడుకును అనుకొని మాట్లాడుతున్నాడని అన్నారు. ఆకుల లలిత మాట్లాడుతూ నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు అత్యధిక ఓట్లు ఈ లోక్‌సభ ఎన్నికలలో రావాలని అన్నారు.పార్టీలో చేరిన వారికి త్రివర్ణ కండువలు కప్పి ఆహ్వానించారు.

# ఉస్మానియా లేడీస్ హాస్టల్‌లోకి అగంతకులు



ఉస్మానియా మహిళా హాస్టల్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

**వారిలో ఒకరిని చున్నీతో చేతులు కట్టేసి పోలీసులకు**
**అప్పగించిన విద్యార్థినులు.. మరో ఇద్దరు పరార్**
**రక్షణతోపాటు వసతులు కల్పించాలంటూ ధర్నా**
**ఉత్తర మండలం డిసిపి రోహిణి హామీతో**
**ఆందోళన విరమించిన విద్యార్థినులు**

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 27, ప్రభాతవార్త :** సికిందరాబాద్‌లోని ఉస్మానియా పీజీ లేడీస్ హాస్టల్ వద్ద శనివారం తెల్లవారు ఝామున హైడ్రామా నెలకొంది. గుర్తు తెలియని దుండగులు హాస్టల్ గోడ దూకి లోనికి ప్రవేశించి బాత్రూమ్ కిటికీ నుంచి బాత్రూమ్‌లోకి చేరుకున్నారు. అక్కడి నుంచి వారు విధ్యార్థినులకు చేతులతో సైగలు చేయడంతో విద్యార్థినులు తీవ్ర భయాందోళణలకు గురయ్యారు. అప్రమత్తమైన వారు వెంటనే సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో హాస్టల్ బాత్రూమ్‌లో దూరిన ముగ్గురు నిందితులలో ఒకరిని పట్టుకుని చున్నీతో చేతులు కట్టివేసారు. ఈ విషయాన్ని వారు వెంటనే ప్రిన్సిపాల్ కి సమాచారం ఇచ్చారు. పీజీ హాస్టల్ ప్రాంగణంలో వారు ధర్నా చేపట్టారు. రాత్రి గం ఒంటి గంట నుంచి ఉదయం గం 11ల వరకు వారు కళాశాల హాస్టల్ ప్రాంగణంలో ధర్నా చేసారు. ఇదే సమయంలో వారు పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్ లోని ఓయూ పీజీ లేడీస్ హాస్టల్ శనివారం తెల్లవారుజామున సుమారు ఒంటిగంట ప్రాంతంలో హాస్టల్ గోడ దూకి వచ్చిన దుండగులు హాస్టల్ బాత్రూమ్ కిటికీలో నుంచి లోపలికి చేరుకున్నారు. అక్కడి నుంచి విద్యార్థినులకు అసభ్యకరమైన సైగలు చేసారు. గమనించిన విద్యార్థినులు సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో ఒక వ్యక్తిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సమయంలో ఆ ఆగంతకుడు విద్యార్థినులపై దాడి చేసేందుకు ప్రయత్నించగా వారు ధైర్యంగా అతని చేతులను చున్నీతో కట్టివేసారు. ఇదే సమ యంలో మరో ఇద్దరు పరారయ్యారైనట్లు విద్యార్థినులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పీజీ కాలేజీ లేడీస్ హాస్టల్ విద్యార్థినుల నుంచి సమాచారం వచ్చిన వెంటనే సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఆగంతకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతన్ని స్టేషన్ కు తరలించేందుకు ప్రయత్నించగా విద్యార్థినులు అడ్డుకున్నారు. మిగిలిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కళాశాల ఎదుట విద్యార్థినులు ఆందోళణ చేపట్టారు. తమకు సరైన రక్షణ లేదని, నాలుగునెలల నుంచి తాము అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని, గడచిన నాలుగైదు రోజులుగా ఇలా అర్ధరాత్రి సమయంలో శబ్దాలు వినిపిస్తున్నాయని, ఇదే విషయాన్ని తాము ప్రిన్సిపాల్ రవి కుమార్ దృష్టికి తీసికెళ్లామన్నారు. మొత్తం 250 మంది విద్యార్థినులు ఉండగా కేవలం ఒక్క మహిళా వార్డెన్ మాత్రమే ఉన్నారని, హాస్టల్ వెనుక జరుగుతున్న భవన నిర్మాణ కార్మికుల వల్ల కూడా ఇబ్బందిగా ఉంటుందని, ఆవేదన వ్యక్తం చేసారు. హాస్టల్ గోడ ఎత్తు పెంచాలని, ఫెన్సి ంగ్ కూడా మరింత ఎత్తుగా వేయాలని, వెనుక వైపు షీట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై విసి స్పందించి తమకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు ఆందోళణ సందర్భంగా డిమాండ్ చేసారు. ప్రిన్సి పాల్ రవికుమార్, డీన్ రాజేందర్‌నాయక్, రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణలు హాస్టల్ వద్దకు చేరుకుని విద్యార్థినులతో చర్చించి తగిన రక్షణచర్యలు చేపట్టేలా చర్యలు తీసు కుంటా మని సర్ధిచెప్పారు. విసి స్పందించాలంటూ విద్యార్థినులు డిమాండ్ చేసారు. అయితే ఈ సమాచారాన్ని విసి దృష్టికి తీసికెళ్తామని వారు విద్యార్థులకు తెలియజేసారు.

### విద్యార్థిని ఫిర్యాదుపై కేసు నమోదు

శనివారం తెల్లవారు ఝామున హాస్టల్ గోడదూకి బాత్రూమ్ అద్దాలు ధ్వంసం చేసి బాత్రూమ్‌లో దూరిన ఆగంతకులు తమను సైగలుచేస్తూ తీవ్ర ఇబ్బందికి గురిచేసారని, తమపై దాడికి యత్నించారంటూ హాస్టల్ విద్యార్థినులు పోలీసులకు తెలియజేసారు. జరిగిన సంఘటనపై పిజి 2వ సంవత్సరం చదువుతున్న హాస్టల్ విద్యార్థిని మౌనిక ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు.

### హాస్టల్‌వద్ద ప్రత్యేకంగా గస్తీ

సికిందరాబాద్ పిజి కళాశాల హాస్టల్ వద్ద ప్రత్యేకంగా గస్తీని ఏర్పాటు చేసేలా చూస్తానంటూ ఉత్తర మండలం డిసిపి రోహిణి ప్రియదర్శిని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో వారు విద్యార్థినులు ఆందోళనను విరమించారు.

# ఆయకట్టుపై గందరగోళ గణాంకాలు

**గ్రీన్‌ఛానల్‌తో ఎస్‌ఎల్‌బిసి పూర్తిచేస్తే నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టు**

**కల్వకుర్తి భూసేకరణ వేగవంతం చేయండి**

**పెండింగ్ ప్రాజెక్టుల పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వండి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయకట్టుపై గందరగోళ గణాంకాలు ఉన్నాయని ప్రాజెక్టుల వారిగా ఆయకట్టు వివరాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం సచివాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాజెక్టు పరిధిలోని ఫీల్డ్ చానల్ ఉండే టేల్‌ఎండ్ నుంచి లెక్కలు గ్రామాలవారిగా రూపొందించాలని అదే విధంగా ఆమండంలో ఎంత ఆయకట్టు ఎన్ని గ్రామాలకు ఎంత విస్తీర్ణంలో ఎకరాలకు నీటి పారకం ఉందో నివేదిక సిద్దం చేయాలని కోరారు. వ్యవసాయబావులు, బోర్ల కింద సాగు చేసే వాటిని కూడా ఆయకట్టుపరిధిలో చూపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల వివరాలు కూడా అందించాలని సిఎం నీటిపారుదల అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతల వారిగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆయన కోరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంకు అవసరమైన నివేదకలు సమగ్రం తయారించాలని సూచించారు. కల్వకుర్తిప్రాజెక్టు భూసేకరణ ఆలస్యంగా జరగడానికి కారణాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. వేగిరతం చేసేందుకు అనువైన చర్యలు తీసుకొనేందుకు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. నారాయణపేట,కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకుచర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వీలైనంత తొందరగా ఎస్‌ఎల్‌బిసి టన్నెలు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. గ్రీన్‌ఛానల్ ద్వారా ఎస్‌ఎల్‌బిసి పూర్తి చేస్తే నాలుగు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పడటానికి వీలవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చాలా ప్రాజెక్టులను గ్రీన్‌చానెల్ ద్వారా వేగంగా పూర్తి చేయాల్సినఅవసరం ఉందని ఆయన తెలిపారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు వేస్తున్నాం

**మరి కొద్దిరోజుల్లో రెండు గ్యారెంటీలు అమలు**

**ప్రశ్నపత్రాలు లీక్ కాకుండా, పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు**

**మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



**మధిర టౌన్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌కు దిమ్మ తిరిగే విధంగా మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారెంటీలను అమలు చేయబోతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర మండలం బయ్యారం, నిధానపురం, చిలుకూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆవాకులూ చవాకులు పేల్చుతున్న బీఆర్ఎస్ నాయకులకు మరో రెండు గ్యారంటీలు అమలు చేసి దిమ్మ తిరిగే సమాధానం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నదని వెల్లడించారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల కోసం టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళన మొదలైందన్నారు.
చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యుల నియామకం పూర్తి చేశామని, ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విధంగానే ఉద్యోగాల నియామకం చాలా పారదర్శకంగా, ప్రశ్న పత్రాలు లీకు కాకుండా పకడ్బందీగా చేపడతామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా మెరుగైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచామన్నారు. సంపద సృష్టించడానికి ప్రజా ప్రభుత్వం లో ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా ప్రణాళికలు తయారు చేసి ప్రజల ముందు పెడతామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా వ్యవసాయం, ఇరిగేషన్, ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పాటు పడతామని వివరించారు.
విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, మౌళిక సదుపాయాల కల్పనకు ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో పెద్ద పీట వేశామన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత పాలకుల చేతుల్లో పెడితే అప్పుల పాలు చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఆరాచకంపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడదుల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు చెప్పామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర సంపదను లూటీ చేసి లక్షల కోట్లు అప్పుల భారం మోపినప్పటికీ, అప్పుల్లో కూరుకుపోయిన ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజల పన్నులతో వచ్చే ప్రతి పైసా ప్రజలకే పంచుతామని, ఎన్నికల్లో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు.
కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి రాష్ట్రంలో ఉన్న వనరులతో సంపద సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. గత ప్రభుత్వంలో మంత్రలు పర్యటన సందర్భంగా విపక్ష నాయకులను పోలీస్ స్టేషన్‌లో బంధించే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వాళ్ళు ఉండాల, ప్రతిపక్షాలు ఉండాల, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి ప్రతి పక్షాల కోసం ధర్నా చౌక్‌ను తెరిపించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అంటే ఇదే అని పేర్కొన్నారు. ప్రభుత్వంలోని ప్రతి సం స్థ, వ్యవస్థ, ప్రతి అధి కారి ప్రజలకు జవాబు దారీగా ఉండాలని, ప్రతి పౌరుడు ఇవన్నీ నా కోసమే అనే భావన కల్పించే విధంగా ప్రజా పాలన అందిస్తా మన్నారు. పెత్తం దారి పోకడ లతో కాకుం డా ప్రజలకు జవాబు దారీగా పనిచేయడమే ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్సీలు కోదండరామ్, అమీర్‌అలీఖాన్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** గవర్నర్ కోటాలో కొత్తగా నియమితులైన ఎమ్మెల్సీలు కోదండరామ్, అమీర్ అలీఖాన్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వీరిద్దరినీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తే శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. డి.రాజేశ్వరరావు, ఫారూఖ్ హుస్సేన్ పదవీకాలం ముగియడంతో ఆ ఖాళీల్లో కోదండరామ్,అలీఖాన్‌ను నామినేట్ చేసినట్లు పేర్కొన్నారు.

**సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన తీగల కృష్ణారెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిశారు. మర్యాద పూర్వకంగానే సిఎంను ఆయన కలిసినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా మంత్రులు సీతక్క,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

**తెలంగాణ మాసపత్రికను ఆవిష్కరించిన సిఎం**

తెలంగాణ మాస పత్రికను శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, సిఎం సిపిఆర్వో అయోధ్యరెడ్డి, మాసపత్రిక ఎడిటర్ శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఇది చిన్న ఎదురుదెబ్బ.. ఎవరూ భయపడొద్దు

**మాయమాటలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ : మాజీమంత్రి కెటిఆర్**

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జనవరి 27, ప్రభాతవార్త:** ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వాళ్లు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడాలోని మహమూద్ ఫంక్షన్ హాల్లో జరిగింది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొని తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి మాగంటి గోపీనాథ్‌ను మూడవ సారి శాసనసభ్యునిగా గెలిపించినందుకు అభినందించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు ఇంకా కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్‌లాంటి నాయకుడు ముఖ్యమంత్రిగా లేడంటే జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఇది చిన్న ఎదురుదెబ్బ మాత్రమేనని ఎవరూ భయపడాల్సి అవసరం లేదని రాష్ట్రంలో స్వల్పతేడాతో ఓడిపోవడం జరిగిందని అయినా హైదరాబాద్ నగరంలో అత్యధిక మెజారిటీతో అందరూ శాసనసభ్యులు గెలుపొందటం జరిగిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు ప్రయత్నిస్తుందని,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే బీజేపీకి ఓటు వేసినట్లేనని కేటీఆర్ అన్నారు. రాబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.

**తెలంగాణ భవన్‌కు ఆటోలో వెళ్లిన కెటిఆర్**

యూసుఫ్‌గూడాలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్ కార్యకర్తలతో మాట్లాడిన అనంతరం అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు ఆటోలో వెళ్లారు. ఆటో కార్మికులకు సంఘీభావం తెలపాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్‌తో ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలకు తాను అన్ని వేలల అందుబాటులో ఉంటానని మాగంటి గోపీనాథ్ అన్నారు. తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు తనకు మద్దతు తెలుపుతూ అత్యధిక మెజారిటీతో మూడవసారి కూడా శాసనసభ్యునిగా గెలిపించారని అందుకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ మెగా మాస్టర్‌ప్లాన్ 2050ని తీసుకురాబోతున్నాం

**హైదరాబాద్‌కు గొప్పవరం మూసీ నది: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైటెక్స్‌లో ఆల్ ఇండియా బిల్డర్స్ సదస్సు**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లుగా ధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మించేందుకు తాము ప్రయత్నిస్తున్నామని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం త్వరలో తెలంగాణ మెగా మాస్టర్ ప్లాన్ 2050ని తీసుకు రాబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరానికి మూసినది ఓ పెద్ద వరమని, మూసీ ప్రక్షాళన కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నామని తెలిపారు. నగరంలోని హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 31వ ఆల్ ఇండియా బిల్డర్స్ సదస్సును శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, సివిల్‌సప్లై శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ, ఇన్ఫర్మేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆర్ అండ్ బి, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో బిల్డర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడంలో నిర్మాణ రంగం ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలనా పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్డర్లకు అండగా ఉంటుందని, బిల్డర్లకు చేయూతగా నిలుస్తుందన్నారు. నిర్మాణ రంగాన్ని ముందుకు నడిపించే బిల్డర్లు బలపడితేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిల్డర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు సర్కార్ తీపికబురు

**148 మంది ఉద్యోగులను సచివాలయంలోకి తీసుకుంటూ సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం**

**కృతజ్ఞతలు తెలిపిన టిజిఒ సంఘం నేతలు**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** విభజన చట్టంలో భాగంగా ఏపీకి అలాట్ అయి తిరిగి తెలంగాణకు చేరిన 148మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సచివాలయంలో 25ఏళ్లపాటు పనిచేసిన గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగులను విభజన చట్టం అమలులో భాగంగా ఏపీకి కేటాయించారు. ఆ ఆర్వాత పంపకాలు, పరస్పర ఐచ్ఛికాలతో వీరు తెలంగాణకు చేరారు. అయితే విభజన చట్టం అమలుఏలో అప్పట్లో 52: 48 నిష్పత్తిలో ఏపీకి కేటాయించారు. 2021లో తెలంగాణకు చేరిన వీరిని అప్పటి ప్రభుత్వం హెచ్‌వోడీలలో విధులకు కేటాయించిది. దీంతో వీరంతా సీనియార్టీని నష్టపోయారు. కాగా గత కొంత కాలం క్రితం వీరు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. వీరి ఆవేదనను అర్థం చేసుకున్న ఆయన వీరిని సచివాలయంలోకి తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు. తద్వారా శాఖాధిపతుల కార్యాలయాలో పనిచేస్తూ సుధీర్ఘకాలంగా సచివాలయంలో విధుల నిర్వహణకు వేచిచూస్తున్న 148 మంది సెక్రటేరియట్ ఉద్యోగుల నిరీక్షణ ఫలించినట్లయింది. సీఎం రేంవత్‌రెడ్డి ఆమోదంతో పెండింగ్ ఫైల్ క్లీయర్ అయింది. దీంతో వీరంతా సెక్రటేరియట్‌లోకి చేరుకోనున్నారు. ఈ ఏడాది జనవరి 1న సంబంధిత బాధిత ఉద్యోగులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శాఖాధిపతుల కార్యాలయాలనుంచి తమను సెక్రటేరియట్‌లోకి తీసుకోవాలని అభ్యర్థించారు. సంబంధిత ఫైల్ గత కొన్నేళ్లుగా సీఎం కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ ఉదంతంపై స్పందించిన సీఎం రేంవత్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో సదరు దస్త్రం ఆమోదం పొందింది. ఈ నేపథ్యంలో సీఎం రేంవత్‌రెడ్డికి, సీఎస్ శాంతికుమారికి సచివాలయ తెలంగాణ టీఎన్జీవోల సంఘం నేతలు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా సచివాలయంలోకి రానున్న ఉద్యోగులకు శుభాభినందనలు తెలిపారు.

# న్యాయమూర్తుల నియామకంలో సామాజిక న్యాయం

**హైకోర్టు సిజె సానుకూల స్పందనపై ఆశలు**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** న్యాయవాదుల విభాగం నుంచి హైకోర్టు న్యాయమూర్తులుగా సిఫార్సు చేయడంలో సామాజిక న్యాయం పాటించే విషయాన్ని పరిశీలిస్తామని ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఇచ్చిన హామీపై బలహీనవర్గాలకు చెందిన న్యాయవాదుల్లో ఆశలు నెలకొన్నాయి. భవిష్యత్తులో తమ వర్గాలకు చెందిన న్యాయవాదులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పని చేసే అరుదైన అవకాశం వస్తుందని ఈ వర్గాలకు చెందిన న్యాయవాదులు అశాభావంతో ఉన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైకోర్టు ఆవరణలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ వేడుకల సందర్భంగా అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు తన ప్రసంగంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో సామాజిక న్యాయం పాటించేందుకు కొలీజియం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గడచిన కొన్నేళ్లుగా ఈ వర్గాలకు ప్రాధాన్యత దక్కడం లేదని విచారం వ్యక్తం చేశారు. బలహీనవర్గాలకు చెందిన న్యాయవాదుల్లో అర్హత, ప్రతిభ ఉన్న వారు ఉన్నారని, వారిని గుర్తించాలని కోరారు. నాగేశ్వరరావు ప్రసంగం తర్వాత సిజే అలోక్ అరాధే తన ప్రసంగంలో నాగేశ్వరరావు లేవనెత్తిన అంశాన్ని ప్రస్తావించడం విశేషం. ఇకపై న్యాయవాదుల కోటాలో జరిగే సిఫార్సుల్లో ఈ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని ఇచ్చిన హామీ న్యాయవాదవర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రిపబ్లిక్ వేడుకల సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించి నందుకు పల్లె నాగేశ్వరరావును న్యాయవాదులు అభినందించారు.
తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో జడ్జీల కోటా 42 కాగా ప్రస్తుతం 26 మంది న్యాయమూర్తులు ఉన్నారు. 16 మంది న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. పెద్ద సంఖ్యలో న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నందున ఉన్న న్యాయవాదులపై పని భారం ఉంది. న్యాయవాదులే గాక జిల్లా జడ్జీలు( న్యాయాధికారులు) ప్యానల్ నుంచి కూడా హైకోర్టు జడ్జీలుగా పదోన్నతులు ఉంటాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం జిల్లా సీనియర్ జడ్జీల నుంచి నలుగురిని హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించే అవకాశం ఉంది. మిగతా 12 మంది న్యాయమూర్తుల ఎంపిక న్యాయవాదుల నుంచి జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం సమావేశమై అర్హులను ఎంపిక చేసి సుప్రీంకోర్టుకు సిఫార్సు చేస్తుంది, సర్వోన్నత న్యాయ స్థానం హైకోర్టు సిఫార్సులను పరిశీలించి కేంద్రానికి సిఫార్సు చేస్తుంది. కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ఆమోదం కోసం రాష్ట్రపతికి సిఫార్సు చేస్తుంది.

# ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు అపరాధ రుసుంతో ఫిబ్రవరి 5 వరకు అవకాశం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు అపరాధ రుసుంతో గడువును పెంచారు. అపరాధ రుసుం రూ. 1000తో ఫిబ్రవరి 5 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుంతో ఈ నెల 3 వరకు ఉన్న గడువును కాస్త ఫిబ్రవరి 5 వరకు పొడిగించారు.
నవంబర్ 1 నుంచి ఫీజు చెల్లిం పునకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి నిర్వహిం చనున్న సంగతి తెలిసిందే. రూ. 1000 అపరాధ రుసుంతో ఫిబ్రవరి 5 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవ కాశం కల్పించారు. పెంచిన పరీక్ష ఫీజు గడువును విద్యా ర్థులు ఉపయోగించుకోవాలని కృష్ణారావు సూచించారు.

# డిఎస్సీకి అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలి

**అడిషనల్ డైరెక్టర్ లింగయ్యకు డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం విడుదల చేసి 5089 టీచర్ పోస్టులకు అనుంబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం పాఠశాల విద్య అడషనల్ డైరక్టర్ లింగయ్యకి వినతిపత్రం ఇచ్చినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన డీఎస్‌సీకి అదనంగా ఖాళీగా ఉన్న 15000 టీచర్ పోస్టులను కలిపి అదనపు నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు తీసుకోవలన్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధం లేకుండా వెంటనే డీఎస్సీకి అదనపున నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. టీచర్లకు టెట్, బదలీలు, ప్రమోషన్స్, కోర్టు కేసులు, లోక్‌సభ ఎన్నికల కోడ్, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అంటూ ఈ ప్రక్రియ చాలా కాలయాపన అయ్యే అవకాశం ఉందని.. కావున వీటికి సంబంధం లేకుండా రాబోయే 6 నెలల వరకు పదవి విరమణ అయ్యే ఖాళీలు కూడా అనుబంధ నోటిఫికేషన్‌లో జత చేయాలని కోరారు. ప్రమోషన్స్ ద్వారా ఎలాగూ మరో 9 వేల టీచర్ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉన్నందున డీఎస్సీ నియామకాలు పూర్తయ్యేలోపు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందని.. ఆ ఖాళీలు కూడా ఇప్పుడే జత చేసి డీఎస్సీకి అదనపు నోటిఫికేషన్‌ను జారీ చేయాలన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి 14 మంది ఎంపిలు గెలవాలి

**ఎఐసిసి మీడియా ఇన్‌-చార్జి సుజాతపాల్**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ నుంచి కనిష్టంగా 14మంది ఎంపిలను గెలిపించాలని ఏఐసిసి మీడియా ఇంచార్జి సుజాతపాల్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో టిపిసిసి అధికార ప్రతినిధులతో సమావేశమైనారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను యూనిట్‌గా తీసుకొని వచ్చే రెండు నెలలు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని ఆమె సూచించారు. రెండో దశలో మండలాలవారిగా ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరుపాలని చివరికి ఎన్నికల షెడ్యూల్ వచ్చేవరకు అసెంబ్లీ సెగ్మంట్‌ల వారిగా కూడా సమావేశాలు జరిపి కార్యకర్తలను ఎన్నికలకు సంసిద్దం చేయాలని కోరారు. ముఖ్యంగా బూత్‌లెవల్ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటేనే ఈ ఎన్నికల్లో అసెంబ్లీ తరహాకంటే మెరుగైన ఫలితాలు పొందగలమని ఆమె తెలిపారు.

# ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలపై సమన్వయ సమావేశం



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో బల్దియా కమిషనర్ రొనాల్డ్ రోస్, హెచ్‌ఎండిఎ కమిషనర్ దానకిషోర్, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి, రాచకొండ కొత్వాల్ సుధీర్‌బాబు తదితరులు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు, నానాటికి తీవ్రమవుతున్న పార్కింగ్ సమస్యను కొలిక్కితెచ్చే ందుకు సిటీ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కారీ విభాగాల సమన్వయ సమావేశం జరిగింది. బల్దియాతో పాటు హెచ్‌ఎండిఎ, వాటర్ వర్క్స్ బోర్డు, ఆర్టీసీ, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, యాదాద్రి, సంగారెడ్డి జిల్లాల పౌర విభాగాల అధికారులు పాల్గొన్న ఈ సమావే:శం బంజారాహిల్స్‌లోని కమా ండ్ కంట్రోల్ రూంలో జరిగింది. ఇన్ని సర్కారీ విభాగాల సమన్వయ సమావేశం జరగడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాలు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు అటు సంగారెడ్డి, ఇటు యాదాద్రి జిల్లాలలోనూ విస్తరించి వుండడంతో అక్కడి పౌర విభాగాల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సిటీ కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం అన్ని విభాగాల పై వుందని అన్నారు. దీంతో పాటు పార్కింగ్ సమస్యపైనా అన్ని సర్కారీ విభాగాలు దృష్టి సారించాలని, రహదారులతో పాటు ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించేం దుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఇటువంటి సమావేశాలు తరచూ నిర్వహించడం వల్ల మెరుగైన ఫలితాలు వుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హెచ్‌ఎండిఎ కమిషనర్ దానకిషోర్, బల్దియా కమిషనర్ రొనాల్డ్ రోస్, వాటర్ వర్క్స్ ఎండి సుదర్శన్ రెడ్డి, ఆర్టీసీ ఎండి సజ్జనార్, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, ట్రై కమిషనరేట్ల పరిధుల్లోని ట్రాఫిక్ విభాగాల అధికారులు, మెట్రో రైల్, ట్రాన్స్‌కో అధికారు లు, సంగారెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెడతాం

**మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కెనడా పారిశ్రామికవేత్తలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** కెనడాలో ప్రఖ్యాతి గాంచిన స్మైల్ డిజిటల్ హెల్త్ సిఈవో,డంకన్ వెస్టన్ బేస్ట్ ఎస్ఆర్ఏ ఇన్ఫర్మేషన్ సంస్థకు చెందిన రాయ్,హుస్సేన్‌లు శనివారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. హెల్త్‌డేటా ఆధారిత కార్యక్రమాల కోసం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ప్రతినిధులు తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో 500 నుంచి 1200 ఉద్యోగ అవకాశాలను సృష్టించే విధంగా, హైదరాబాద్‌లో తమ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

# ఎస్‌పిఎఫ్ చేతిలో సచివాలయం భద్రత

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయం భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) చూడనుంది. ఈ మేరకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగం (టిఎస్ఎస్‌పి) పోలీసులు సచివాలయం భద్రతను చూస్తుండడం తెలిసిందే. సుమారు వెయ్యి మంది వరకు ఇందుకోసం ని యమించారు. వీరికి తోడుగా సిటీ పోలీసులు కూడా కొంత మంది వుంటున్నారు. అయితే సచివాలయం భద్రతను పర్యవేక్షించడం టిఎస్ఎస్‌పి పోలీసులకు సాంకేతికంగా కష్టంగా మారిందనే వాదన కొంతకాలంగా వినిపిస్తోంది.
గతంలో ఉమ్మడి ఎపి హయాంలో కూడా సచివాలయం భద్రతను ఎస్‌పిఎఫ్ పోలీసులు పర్య వేక్షించే వారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత పాత సచివాలయంలోనూ ఇదే విభాగం పోలీసులు భద్రతను చూసేవారు. అయితే గతంలో వున్న బిఆర్ఎస్ స ర్కారు పాత సచివాలయం కూల్చివేసి కొత్త సచివాలయం నిర్మించిన తరువాత భద్రత బాధ్యతను టిఎస్ఎస్‌పికి అప్పగించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక సచివాలయంలో భద్రతకు సంబంధించి సమీక్ష జరిగింది. ఇందులో కొన్ని లోపాలు వున్నట్లు వెలుగు చూడడంతో సచివాలయం భద్రత ను ఎస్‌పిఎఫ్‌కు అప్పగించారు. ప్రస్తుతం కొంత మంది ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఇప్పటికే విధుల్లో చేరగా దశలవారిగా సచివాలయం భద్రతను ఈ విభాగం అధికారులు తమ పరిధిలో తీసుకుంటటారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యే వీలుంది.

# విశాఖలో బీచ్ పర్ఫెక్ట్ విత్ 'మిస్ ఫర్ఫెక్ట్' క్యాంపెయిన్

పరిశుభ్రతపై అవగాహన కల్పించే ఓ ప్రత్యేక కార్యక్రమంలోభాగమయ్యేందుక హీరోయిన్ లావణ్య త్రిపాఠిముందుకు రాబోతున్నారు.డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కొత్త వెబ్‌సిరీస్ మిస్ పర్ఫెక్ట్‌లో కీ రోలన చేసిన అభిజ్ఞ పుతలూరుతోకలిసి లావణ్య త్రిపాఠి ఆదివారం వైజాగ్ వైఎంసిఏ బీచ్‌లో బీచ్ పర్ఫెక్ట్ విత్ మిస్ పర్ఫెక్ట్ క్లీనింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొననున్నారు.. ఈనెల 30 జాతీయ పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఉదయం 7.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని లోకల్



ఎన్జీఒ, వైజాగ్ వలంటీర్స్‌తోకలిసి లావణ్యత్రిపాఠి ప్రారంభించనున్నారు. ఈనెల 30నుంచి నాలుగు వారాలపాటు ఈ క్లీనింగ్ క్యాంపెయిన్ కొనసాగనుంది.. ఫిబ్రవరి 2న నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్న మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లో మిస్ లావణ్య క్యారెక్టర్‌లోనటించింది లావణ్య త్రిపాఠి.. మిస్ లావణ్యకు క్లీన్ నెస్ అంటే ఇష్టం. ఇల్లు నీట్‌గా లేకుంటే ఆమె ఊరుకోదు.. వెంటనే రంగం లోకి దిగి మొత్తం శుభ్రం చేస్తుంది. కేవలం రీల్ లైఫ్‌లోనేకాదురియల్ లైఫ్‌లోనూ పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'లో కొత్తదనం....

యంగ్ ప్రొడ్యూసర్‌గా టాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంటున్నారు ధీరజ్ మొగలినేని.. ఆయన సుహాస్ హీరోగా జీఏ2 పిక్చర్స్ , మహాయన మోషన్‌పిక్చర్స్ , ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించారు. అంబాజీ పేట మ్యారేజి బ్యాండు సినిమా ఫిబ్రవరి 2న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత ధీరజ్ మొగిలినేని మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

లాక్‌డౌన్ తర్వాత దర్శకుడు దుశ్యంత్ నాకు ఈ సినిమా కథను చెప్పాడు.. తన జీవితంలో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌తో రాసుకున్నాడు.. స్టోరీ చాలా బాగుందని అన్పించింది.. దుశ్యంత్ చెప్పిన కథలోని ఎలిమెంట్స్ సహజంగాఉండి ఆకట్టుకున్నాయి.. ఈసినిమా కథ ఎలా సహజంగా ఉందోఅలాగే కాస్టింగ్ ,లొకేషన్స్ ఉండాలని ప్లానింగ్ చేసుకున్నాం.. ప్రీప్రొడక్షన్ పనులకుకావాల్సిన టైమ్ తీసుకుని సినిమా షూటింగ్ బిగిన్ చేశాం.. ట్రైలర్ చూసి మా సినిమాలో కులాల గురించి డిస్కషనన ఉంటుందేమో అనుకుంటున్నారు. కానీ అలాంటిదేమీ ఉండదు.. ఊరిలో జరిగే కథ కాబట్టి సహజంగా పెద్ద కులాలు, చిన్న కులాలు ఉంటాయి.. అంతేగానీ ఒక కులాన్నికించపరచటం గానీ, మరోకులాన్ని గొప్పగా చూపించటం గానీ చేయలేదు.



మొదట్లో ఇది కామెడీ మూవీ అనుకున్నారు. పాటలు రిలీజ్ చేశాక ఇది లవ్‌స్టోరీ కావొచ్చని అన్నారు. ట్రైలర్ చూశాక సీరియస్ సబ్జెక్టు అని రివీల్ అయ్యింది, సుహాస్ కలర్ ఫొటో లాంటిమూవీ చేశాడు.. పెద్ద హీరోల సినిమాల్లో కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా చేశాడు.. తన నెక్స్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు అవ్వాలని సుహాస్‌కోరకున్నాడు.. అలాగే ఎంతో కమిట్‌మెంట్‌తోకష్టపడి నటించాడు. సుహాస్ పెర్ఫామెన్‌న ఎంత బాగుంటుందో స్క్రీన్ మీద చూస్తారు.. మేం కూడ అతన్ని ఓ సీరియస్ సబ్జెక్టులోనే చూపించాలని అనుకున్నాం.

మా సినిమా ద్వారా ఎలాంటి సందేశం చెప్పటం లేదు. ఇలా ఉండాలని సూచించటం లేదు. ఒక ప్రాంతంలో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్‌ను అలాగే సినిమాగా తెరకెక్కించి చూపిస్తున్నాం... ఇది మంచీ ఇది చెడు..ఇలా మారిపోండి..అని ప్రేక్షకులకు చెప్పాలని అనుకోవటం లేదు. అంబాజీ పేట మ్యారేజిబ్యాండ్ ఒక ప్రేమకథ మాత్రమే కాదు. ఇందులో లవ్ అనేది ఒక ఎలిమెంట్ మాత్రమే. సుహాస్ అక్క క్యారెక్టర్‌లో స్కూల్ టీచర్‌గా శరణ్య ప్రదీప్ నటించింది.. ఆమెది కథలో కీరోల్ కథలోని ప్రధాన భాగం ఆమె క్యారెక్టర్ చుట్టూ సాగుతుంది.. శరణ్య క్యారెక్టర్ ద్వారా స్టోరీలోని కొన్ని అంశాలను చెప్పాం. హీరోయిన్‌గా పేరునన వారిని తీసుకుంటే కమర్షియల్ ఫీల్ వస్తుందేమో అనుకుని కొత్తవాళ్లకోసం ఆడిషన్ చేశాం. శివానీ హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్‌కు వచ్చింది. అయితేఆమె పెర్ఫామెన్స్ చూసి హీరోయిన్‌గాతీసుకోవచ్చు అని డైరెక్టర్ అన్నారు. అలా మళ్లీ ఆమెను పిలిచి హీరోయిన్‌క్యారెక్టర్‌కు ఆడిషన్ చేశారు. చాలా బాగా చేస్తుందనే కాన్ఫిడెన్స్ రావటంతో హీరోయిన్‌గా తీసుకున్నాం. మేం అనుకున్నట్టే తన రోల్ బాగా ప్లేచేసింది. గీతా ఆర్ట్స్‌లో చాలా పెద్ద పెద్ద కమర్షియల్ సినిమాలుచేస్తుంటారు. మేం ఈ మూవీని డిజైన్ చేసిందే కొత్తదనం కన్పించాలని,, గీతా ఆర్ట్స్ గుడ్‌విల్ కాపాడేలా ఉంటూనే ఒక ఫ్రెష్‌నెసన , కొత్తవాళ్లతోసినిమా చేశాం.. మా సినిమాకు శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయన చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ కూడ ఆకట్టుకుంటుంది.. వెంకటేష్ మహాను ప్రెజెంటర్‌గా ఉంచి మేం నిర్మించాం..ప్రస్తుతం రష్మిక మందన్నతో ది గర్ల్‌ఫ్రెండన మూవీచేస్తున్నాం... ఈసినిమా 40శాతం షూటింగ్ చేశాం.. ఈ ఏడాదే విడుదల చేస్తున్నాం.. మరోమూడు ప్రాజెక్టులను రెడీ చేసుకుంటున్నాం.. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాను.




**కస్తూరి క్రియేషన్స్ అండ్ గోలెనడన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్... గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈచిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు దయానంద్ మీడియాతో మాట్లాడారు.**

## 'గేమ్ ఆన్' రియలిస్టిక్‌గా ఉంటుంది:

స్కూల్ డేస్ నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది.. హ్యాపీడేస్ సినిమా చూశాక అది మరింత ఎక్కువైంది.. ఏంమాయ చేశావే సినిమాచూశాక మేకింగ్ నాచురల్‌గా చేయొచ్చు అన్పించింది.. పూరిజగన్నాధ్ గారి స్ఫూర్తితో డైరెక్టర్ కావాలనుకున్నా... అక్కడ నుంచి షార్ట్ ఫిల్స్‌కొన్ని చిత్రీకరించాను.. తర్వాత అన్నపూర్ణ ఫిలిం స్కూల్‌లో కోర్సు చేశాను.. అక్కడే ప్రొడక్షన్, సౌండింగ్‌గురించి నేర్చుకున్నాను.. కొంతమందిరైటర్స్‌తోట్రావెల్ చేశాక మంచి కథ రాయాలనిపించింది.. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలా కాకుండా అన్నీ ఉంటూనే డిఫరెంట్‌గా ఉండాలనుకున్నా... మొదటి చిత్రంతోనే నా మార్క్ ఉండేలా ప్రయత్నించాను.. చచ్చిపోదాం అనుకునే వ్యక్తి జీవితంలోకి ఒక గేమ్ ప్రవేశిస్తే.. అతని జీవితం ఎలా మారింది.. అనేది సినిమాటిక్‌గా చూపిం చాం... ఒక్కొకన టాస్క్ దాటుకూంటూ ముందుకు వెళ్తాడు. ఇలాంటి టాస్క్‌లు తొమ్మిది ఉంటాయి.. సెకండాఫ్‌లో వచ్చే టాస్క్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక ట్రోమాలోకి వెళ్లిపోయిన వ్యక్తికి ఈ గేమ్ ఏ విధంగా హెల్స్ చేసిందనేది మెయిన్



కాన్సెప్ట్. రా రస్టిక్‌గా ఉంటుంది.. యూత్ ను ఎట్రాక్ట్ చేస్తూనే ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ చాలా ఉంటాయి.. వాటిని టీజర్ , ట్రైలర్‌లోరివీల్ చేయలేదు.. మధుబాలగారి క్యారెక్టర్ కొత్తగాఉంటుంది.. ఐకానిక్‌గా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారిది చాలా స్మార్ట్ క్యారెక్టర్.. ఇందులో సైకలాజికల్ డాక్టర్‌గా ఆయన నటించారు.. ఆయన యాక్టింగ్‌లోచాలా షేడ్స్ ఉంటాయి. శుభలేఖ సుధాకర్ గారు మరోఇంపార్టెంట్ రోల్ చేశారు. వీరంతా సినిమాకుచాలా ప్లస్ అయ్యారు. నేహా సోలంకి పాత్ర చాలా మాసీగా ఉంటుంది.. సెకండ్ హీరోలా ఆమె పాత్ర ఉంటుంది.. నిర్మాత రవి కస్తూరిగారికి స్క్రిప్టునచ్చి నాకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. క్రియేటివ్ పరంగా ఆయన నాకు చాలా సపోర్ట్‌చేశారు. ఫస్ట్ షెడ్యూల్ అయ్యాక మాలో కాన్ఫిడెంట్ పెరిగింది.. దీంతో సెకండ్ షెడ్యూల్ నుంచి బడ్జెటజన పెంచి ఇంకా బాగా తీయాలనుకున్నాం.. చాలా రియలిస్టిక్‌గా సినిమా సాగుతుంది... ప్రతి ఒక్కరూ చూడాల్సినసినిమా ఇది.. తక్కువ థియేటర్లలో విడుదలైనా నెమ్మదిగా థియేటర్లుపెరిగే అవకాశం ఉంటుందని నమ్మకం ఉంది.. ఇప్పటికే వేసిన కొన్ని ప్రివ్యూలకు మంచి స్పందన వచ్చింది. ఎక్కడా బోర్‌కొట్టకుండా ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడొచ్చు..

# 'రోటి కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

హుషారు.. సినిమా చూపిస్త మావ.. మేం వయసుకు వచ్చాం. ప్రేమ, ఇష్క్ కాదల్ , పాగల్ వంటియూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన సంస్థ లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల్ , సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్.. .హర్ష నర్రా, సందీప్ సరోజ్ , తరుణ్,, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖన ,ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల విడుదలచేసిన ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌డోస్ (టీజర్)కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు..



మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు..ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, నలుగురుస్నేహితుల కథ ఇది అన్నారు. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని అన్నారు. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడ ఉన్నాయి.. అభిరుచిగల నిర్మాత బెక్కంతో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈచిత్రాన్ని రాజీపడకుండా నిర్మించారు. తప్పకుండా ఈచిత్రం యూత్‌కు ఓ ఫెస్ట్‌లా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# వచ్చేనెల్లో ..'భ్రమయుగం'

భ్రమయుగం చిత్రం ఈఏడాది ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..ఈమేరకు నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సంతోషంతో ఉంది.. మలయాళంతోపాటు తెలుగు, తమిల, కన్నడ, హిందీ, భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం మలయాళ వెర్షన్ ఓవర్సీస్ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ ట్రూత్ గ్లోబల్ ఫిల్మ్స్. కాగా ఈచిత్రం కేరళ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ మిస్టర్ అంటో



జోసెఫ్.. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ జనవరి 26న అన్ని స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌లోవిడుదల చేసిన సౌండ్ ట్రాక్‌తోచలన చిత్ర మార్కెటింగ్ ప్రచారాన్ని చురుగ్గా ప్రారంభించారు. చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మిసునతన్న భ్రమయుగం చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా షెహనాద్ జలాల్ అందిస్తున్నారు. భ్రమయుగం అనేది మమ్ముట్టి ప్రధాన పాత్రలో రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న మలయాళ చిత్రం.. ఈ బ్యానర్ ప్రత్యేకంగా హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటానికి స్థాపించబడిన సంస్థ . ఈచిత్రం భారీ స్థాయిలోవిడుదల కానుంది.

# 'హ్యాపీ ఎండింగ్' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించారు. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకానుంది.. ఈసందర్భంగా సినిమా హైలెట్స్‌ను దర్శకుడు కౌశిక్ భీమిడి మీడియాతో పంచుకున్నారు. ఆయన మాటల్లోనే... నేను పెళ్లిచూపులు, వికీ డోనర్ లాంటి న్యూ అప్రోచ్ మూవీస్‌ను ఇష్టపడతాను.. ఒకరోజు మహాభారతం చదువుతుంటే, అందులో చాలా శాపాలు గురించి తెలిసింది.. ఇలాంటి శాపాల్ని ఇప్పటి జనరేషన్ కుర్రాడు ఎదుర్కొంటే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో 'హ్యాపీ ఎండింగ్' కథ మొదలైంది... ఇలాంటి మూవీస్ ఏవైనా తెలుగులో వచ్చాయా? అని ఆలోచించాను.. అప్పట్లో బాలకృష్ణ గారు నటించిన ఒక సినిమా ఉంది కానీ ఈమధ్య ఏదీ రాలేదు.. దీంతో స్క్రిప్టు రైటింగ్ మీద దృష్టిపెట్టాను. పురాణాల నుంచి తీసుకున్న అంశం .. కాబట్టి కథకు ట్రీట్మెంట్ మాత్రం చాలా మోడ్రన్‌గా ఉండాలని అనుకున్నా... అపుడే ఈ జనరేషన్ ప్రేక్షకులకు సినిమాను రీచ్ చేయగలమని బిలీవ్ చేశాను.. కథ బ్రీఫ్‌గా అనుకున్నపుడు సిల్లీ మాక్స్ అనిల్‌గారిని కలిసి నా దగ్గర ఉన్న ఐడియా చెప్పాను.. ఆయనచాలా బాగుందని చెపఇ్ప మళ్లీ మీట్ అవుదాం అన్నారు.. నేను స్క్రిప్టు వర్క్‌లో ఉన్నాను.. ఈలోగా జీ5 కోసం హవాలా అనే వెబ్‌సిరీస్ రూపొందించాను.. అనిల్‌గారు మళ్లీ పిలిచి యష్ అనే యంగ్ హీరో ఉన్నాడు.. మీ కథ చెప్పండి అని పంపారు.. యష్‌నుచూడగానే నాకు చాలా ప్రామిసింగ్‌గా అన్పించాడు.. నా స్టోరీకి సెట్ అవుతాడని నమ్మాను.. యష్‌కు కూడా కథ నచ్చింది..అలా హ్యాపీ ఎండింగ్ ప్రజెక్టు టేకాఫ్ అయ్యింది. ఈ కథను థియేటర్లలో చూపించాలని అనుకున్నాం. వికీ డోనర్ లాంటి మూవీస్ ఐడియా పరంగా అడల్ట్‌గా ఉనాన,,, మూవీ ట్రీట్మెంట్ మాత్రం అందరూ చూసేలా కన్విన్సింగ్‌గా ఉంటుంది. మేం కూడా హ్యాపీ ఎండింగ్.. ను అలా ప్రేక్షకులంతా చూసేలా తెరకెక్కించాలని అనుకున్నాం... ఓటిటి రిలీజ్‌కు వెళ్తే మా సినిమా ట్రైలర్‌ను బట్టి ఆడియెన్స్ ప్రైవేట్‌గా మూవీ



చూస్తారు. బాగుంటే మిగతా వాళ్లకు చెబుతారు.. నా దృష్టిలో సినిమా అంటే థియేటర్‌లో సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి.. అందుకే థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్నాం. ఈ చిత్రం మంచి రొమాంటిక్ డ్రామా అని చెబతాను. కథలో హీరోకు శాపం ఉంటుంది.. కాబట్టి అది అతనికి ట్రాజెడీ.. కానీ చూసే ఆడియెన్స్‌కు మాత్రం నవ్వుకునేలా ఉంటుంది. ఈసినిమా పోస్టర్‌లో హీరోయిన్స్‌నుచూపించలేదు.. గానీసినిమాలోవాళ్ల క్యారెక్టర్స్‌చాలా కీలకంగా ఉంటాయి. నాకు కె.విశ్వనాథ్, శేఖర్ కమ్ములగారి మూవీస్ ఇష్టం. వారి సినిమాలోన్ల లేడీ క్యారెక్టర్స్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది.. అలాగే నేనూ ఈ మూవీలో హీరోయిన్స్‌కు ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్స్ డిజైన్ చేశాను.. చిన్నపుడు ఓ బాబా శాపం పొందిన ఓ యువకుడు ప్రేమలోపడితే... ఎలాంటిపరిణామాలు ఎదుర్కొంటాడు అనేది చూపిస్తున్నాం.. శాపం వల్ల తన పార్టనర్‌తో ఫిజికల్‌గా ఉండలేకపోయినా, అతను వేరే పద్ధతులతో తను ప్రేమను ఆమెపై చూపిస్తాడు.. తన ప్రేయసిన ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలియజేస్తాడు.. ఇప్పటిదాకా మన సినిమాల్లో రొమాన్స్, సన్నిహితంగా ఉండటాన్ని ఒకరకంగా చూపించాం.. కానీ హ్యాపీ ఎండింగ్‌లో ఆ రొమాన్స్ డిఫరెంట్‌గా ఉంటుంది... అయితే ఎక్కడా అసభ్యత లేకుండా ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఎంటర్‌టైనింగ్‌తో సినిమా రూపొందించాను..

# సంతాన సామర్థ్యాన్ని పెంచే జామ !

పచ్చగా నవనవలాడే జామ పండుని చూసి మనసు పారేసుకోనివారెవరో చెప్పండి. అయితే, ఇది రుచిలోనే కాదు.. పోషకాలను శరీరానికి అందించడంలోనూ మేటే, మరి ఈ పోషకాల ప్రయోజనాలు తెలుసుకుందామా !

- జామపండులో పీచు ఎక్కువ. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువ. అందువల్లే మనకు ఆకస్మాత్తుగా చక్కెర నిల్వలు పడిపోకుండా చేసి సమతుల్యంగా ఉంచుతుంది. అలాగే రక్తపోటునూ అదుపులో ఉంచుతుంది.



ఇందులోని ట్రైగ్లిజరాయిడ్లు చెడు కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- జామలో విటమిన్ సి, లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఇక ఈ పండులో ఉండే మెగ్నీషియం. శరీరం ఇతర పోషకాలను సరిగా స్వీకరించేలా చేస్తుంది.
- జామ శరీరం నుంచి హానికారక ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపి. శరీరంలో క్యాన్సర్ కణాలు వృద్ధికాకుండా అడ్డుకుంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్ నిరోధకంగానూ పనిచేస్తుంది.
- ఫైబర్ ఎక్కువగా ఉండే జామపండు జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది. ఇక ఇందులోని ఫోలేట్ సంతాన సామర్థ్యాన్ని పెంచితే. ఫోలిక్ యాసిడ్ గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ❑

## చెలి చిట్కా



దుస్తులపై పడే పరిమళాల మరకల్ని తొలగించాలంటే.. ఆప్రాంతంపై వెనిగర్, నీళ్ల కలిపి చల్లండి. కాసేపయ్యాక రుద్ది ఉత్తికితే సరిపోతుంది. ❑

# స్ఫూర్తి నింపిన పద్మాలు

ఒక్క అడుగు ఏం చేయగలదు? మార్పునకు నాంది కాగలదు. వేల జీవితాలను మార్చగలదు. నడిచిన మార్గంలో బలమైన ముద్ర వేయగలదు. అందుకు ఉదాహరణలే ఈ మహిళలు! ఒంటరి భావన వదిలి ముందడుగు వేశారు. తమ తమ రంగాల్లో రాణించారు. స్ఫూర్తిని నింపారు. ఆ కృషికి గుర్తింపే ఈ 'పద్మ' పురస్కారాలు. వారిలో కొందరి గురించి తెలుసుకుందాం..

**రాణి అడిగారనే...** నేను పుట్టింది మచిలీపట్నంలోనే అయినా.. నాలోని కళాకారిణికి ప్రాణం పోసింది. కపిలేశ్వరపురంలోని 'శ్రీసర్వారాయ హరికథా పాఠశాల'. అమ్మా, నాన్న ఇద్దరూ సంగీత విద్వాంసులే ఇంటి విద్య ఒంట పట్టదని బయటే సంగీతం నేర్పిస్తూ.. బిఎ చదివితే మంచి టీచర్ ఉద్యోగం వస్తుందనేవారు నాన్న. అప్పుడు నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. రామానాయుడు పేటలో మేముంటున్న ఇంటికి దగ్గర్లో పెద్దబంగ్లా ఉండేది. అక్కడుండే నా స్నేహితురాళ్లని కలవడానికి వెళ్లి సరదాకి ఓ పాట పాడాను. అది విని పక్కగదిలో ఉన్న కపిలేశ్వరపురం రాణి ఎంతో ముచ్చటపడ్డారు. వాళ్ల ఊళ్లోని హరికథా పాఠశాలలో చేరమని అడిగారు. ఆ విషయం ఇంట్లో చెప్పలేదు నేను. ఎందుకంటే మేం ఆరుగురు పిల్లలం. కుటుంబాన్ని వదిలి వేరే ఊరు వెళ్లడం నాకు ఇష్టం లేదు. నటరాజ రామకృష్ణగారి ఆధ్వర్యంలో ఒక కోర్సు ప్రకారం అక్కడ సంగీతం, సాహిత్యం, నాట్యం, సంస్కృతం నేర్పేవారు. అన్నీ ఉచితం. గొప్పగొప్ప గురువులు ఉండేవారు. .ఉజ్జయినిలో మహాకవి కాళిదాసు ఉత్సవాలు జరుగుతున్నాయి. మీ ఉమతో కుమార సంభవం హరికథా ప్రదర్శన చేయిస్తే బాగుంటుంది అని నటరాజ రామకృష్ణగారే మా స్కూల్‌కి ఫోన్‌చేశారు. అలా అంతర్జాతీయ వేదికపై మొదటిసారి సంస్కృతంలో హరికథా ప్రదర్శన ఇచ్చా. సాహిత్యం, సంగీతం, నృత్యం కలిసిన ఈ కళని చూసి ఎంతో మంది ప్రశంసించారు. ఇది తెలుగువారి ప్రత్యేకం అని తెలిసి ఆశ్చర్యపోయారు. హార్వర్డ్ విశ్వవిద్యాయలంలో, న్యూయార్క్‌లోని వేదిక్



దాలిపర్తి ఉమామహేశ్వరి

కాన్ఫరెన్స్ సహా తానా, ఆటా అంటూ ప్రపంచం మొత్తం పర్యటించా. తెలుగులో 800, సంస్కృతంలో 600 ప్రదర్శనలు ఇచ్చాను. ఇక కొత్తతరం పిల్లలూ ఈ కళలని నేర్చుకోవడానికి ఆసక్తితో ముందుకొస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియాలో ఉన్న పిల్లలకు ఆన్‌లైన్ వేదికగా సంగీత పాఠాలు నేర్పుతున్నా. ఇక పురస్కారాలంటారా.. సంగీత నాటక అకాడమీ, రాష్ట్రపతి అవార్డులతో సహా ఎన్నో వరించాయి. ఈ పద్మశ్రీ మరింత ప్రత్యేకం.

**లేడీ టార్జాన్....** చామీ దేవి ముర్ముని ఝార్ఖండ్ లేడీ టార్జాన్‌గానూ పిలుస్తారు. అలాగని ఈమె పులులతో స్నేహం, ఏనుగులూ, కోతుల వంటి జంతువులతో కబుర్లూ చెబుతుందని కాదు. తమ ప్రాంతంలో టింబర్ మాఫియా, మావోయిస్టుల విధ్వంసంతో కోల్పోయిన పచ్చదనాన్ని తిరిగి తీసుకురావడానికి చేసిన ప్రయత్నం వల్లే ఈ పేరొచ్చింది. చామీది సరైకేలా ఖార్సావాన్‌లోని భుర్‌సాయ్ గ్రామం. కలప అక్రమ రవాణా, పేదరికంతో మగ్గిపోతోన్న ఊళ్లను చూశాక ఈ నిర్ణయం తీసుకున్నారామె. 1996లో మొక్కలు నాటాలనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బెదిరింపులకు లొంగలేదు. భౌతిక దాడులను లెక్క చేయలేదు. ఒక్కొక్కరిగా మహిళలందరినీ ఏకతాటిపైకి తెచ్చారు. మూడు వేలమందితో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వీరందరి సాయంతో మద్ది,



చామీ దేవి


వేప, తుమ్మ, యూకలిప్టస్, మామిడి, జామ వంటి పండ్ల మొక్కలనూ నాటారు. వాటర్‌షెడ్‌లూ, చెక్‌డ్యామ్‌లూ నిర్మించుకున్నారు. ఫలితంగా పరిసరాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. నర్సరీలు ఏర్పాటు చేసుకున్నారు. వీరి ప్రయత్నాన్ని గుర్తించిన ప్రభుత్వం మేకలూ, కోళ్ల పెంపకంతో పాటు సేంద్రియ సాగుని ప్రోత్సహిస్తోంది. వీటన్నింటి ఫలితంగా సుమారు 30,000 మంది మహిళల జీవితాల్లో మార్పు సాధ్యమయ్యింది. అంతేకాదు, చామీ 'సహయోగి మహిళ' పేరుతో ఎన్జీవోను నిర్వహిస్తూ.. సురక్షిత ప్రసవాలు జరిగేలా చూస్తున్నారు. రక్తహీనత, పోషకాహారలేమి, డ్రావుట్లను అడ్డుకోగలుగుతున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే 2020లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తి అవార్డు ఆమెను వరించింది. 36 ఏళ్ల పాటు శ్రమించి 500 గ్రామాల్లో 28 లక్షలకు పైగా మొక్కలను నాటినందుకే చామీని ఈ ఏడాది పద్మశ్రీ అవార్డు వరించింది.

**బద్ధకంగా గడిపేయాలనుకుంది కానీ....** కెరియర్ అంటూ ఎందుకొచ్చిన పరుగు? హాయిగా పెళ్లి చేసుకొని నచ్చినంతమంది పిల్లల్ని కనేయాలి. వాళ్లని చూసుకుంటూ షాపింగ్‌లు చేసుకుంటూ కాలం వెళ్లదీయాలి చిన్న వయసులో కల్పనా మోర్పారియా కలే ఇది. కొన్ని దశాబ్దాల తర్వాత బ్యాంకింగ్ రంగంపై తనదైన ముద్ర వేస్తారని ఆవిడా ఊహించలేదు. ముంబయికి చెందిన ఈమెకు బిఎస్‌సి పూర్తయ్యి ఇంట్లో ఖాళీగా గడిపితేగానీ అదెంత కష్టమో అర్థంకాలేదు. దీంతో టీచర్ అయ్యారు. అదీ నచ్చ 'లా'లో చేరారు. అప్పుడే పెళ్లయ్యింది. అత్తింటివాళ్ల ప్రోత్సాహంతో పూర్తిచేసి, జీతం లేకుండా ఓ లా సంస్థలో చేరారు. తర్వాత ఐసిఐసిఐలోకి మారడం ఆవిడ జీవితాన్నే మార్చింది. చుట్టూ అనుభవం ఉన్నవాళ్లు. తనేమో ఈ రంగానికి కొత్త, పైగా వేరే విద్యానేపథ్యం. వాళ్లలో వెనకపడొద్దని చాలా కష్టపడ్డారు. ప్రతిఫలంగా పదోన్నతులు వరించాయి. ఆ తత్వానికి ఉన్నత బాధ్యతలు వరించాయి. సుఖంగా ఉన్న ప్రాణం. దీన్ని కష్టపెట్టడమెందుకు అనుకున్నా పైవాళ్లు వినిపించుకోలేదు అనే కల్పన క్యాపిటల్ మార్కెటింగ్ గురించి అభ్యసించడమే కాదు న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఐసిఐసిఐ లిస్ట్ అయ్యేలా చేసి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. తర్వాత జెపి మోర్గాన్‌కి మారి, సిఇఓ అయ్యారు. ఒకప్పుడు బద్ధకంగా గడిపేయాలనుకున్న ఆమె తన నిర్ణయాలతో సంస్థలను దూసుకెళ్లేలా చేయడమే కాదు. ఎంతోమందికి మెంటార్‌గానూ మారారు. రెండేళ్ల క్రితం పదవీవిరమణ చేసిన కల్పన ఇప్పటికీ 'పనే నా జీవితం' అంటారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బెనెట్ అండ్ కోల్‌మన్ వంటి పలు సంస్థలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫార్చ్యూన్ 'ద 50 మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్' జాబితాలో చోటు సహ మరెన్నో పురస్కారాలు అందుకున్న ఈమెకు 'పద్మశ్రీ' ఓ కలికితురాయి లాంటిదే అంటారు ఆమెకు తెలిసినవారంతా. 74ఏళ్ల కల్పన సేవలోనూ ముందే! భారతీ ఫౌండేషన్ తరఫున దేశవ్యాప్తంగా కొన్ని పాఠశాలలను దత్తత తీసుకొని, తిరిగి నిర్మిస్తున్నారు.



కల్పనా మోర్పారియా

**నాట్య పద్మం....** భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మవిభూషణ్ అందుకున్న వారిలో చెన్నైకి చెందిన ప్రముఖ భరతనాట్య నృత్యకారిణి పద్మాసుబ్రహ్మణ్యం ఒకరు. మద్రాస్ ప్రెసిడెన్సీలోని కె.సుబ్రహ్మణ్యం, మీనాక్షి దంపతులకు జన్మించారామె. తల్లి గొప్ప సంగీత విద్యాంసేరాలు. తండ్రి ప్రముఖ చలనచిత్ర దర్శకుడు. ఆయన స్థాపించిన నృత్యోదయ పాఠశాలలో వజువూర్ బి రామయ్య పిళ్లై దగ్గర ఆమె తొలి అడుగులు పడ్డాయి. తర్వాత దండాయుధపాణి, గౌరీ అమ్మాళ్ దగ్గరా శిష్యరికం చేశారు. పలువురు దేవదాసీల దగ్గర సుమారు 150 ముద్రలను నేర్చుకున్నారు. అప్పుడే నృత్య చరిత్ర. థియరీల మధ్య అంతరం ఉందని భావించి దీనిపై పరిశోధన చేయాలనుకున్నారు. ఆపై ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త పద్మభూషణ్ గ్రహీత కూతుర్ రామకృష్ణన్ శ్రీనివాసన్ మార్గదర్శకత్వంలో సంగీతంలో బ్యాచిలర్ డిగ్రీ, ఎథ్నో మ్యూజికాలజీలో మాస్టర్స్ డిగ్రీ, నృత్యంలో 108 భంగిమలపై పిహెచ్‌డి చేశారు. దేశవిదేశాల్లో ప్రదర్శనలెన్నో ఇచ్చారు. పద్మ ప్రతిభను గుర్తించిన జపాన్, ఆస్ట్రేలియా, రష్యా వంటి పలు దేశాలు ఆమె గౌరవార్థం ఎన్నో డాక్యుమెంటరీలు, చిత్రాలూ నిర్మించాయి. సమాంతరంగా టివి లక్ష్మణ్, సలీల్ చౌదరిల దగ్గర సంగీతంలో తర్ఫీదు పొందారు. గాయనిగా, సంగీత దర్శకురాలిగా దేశ, విదేశీ భాషల్లో పనిచేశారు.



పద్మా సుబ్రహ్మణ్యం

**ఏనుగుల నేస్తం ...** పశ్చిమ్‌బంగాలోని ఓ గ్రామం. 50కిపైగా ఎనుగులు ఊరిమీద పడి బీభత్సం సృష్టించాయి. వాటిని కట్టడి చేయడానికి ప్రయత్నించిన మావటితోపాటు ప్రజలూ ప్రాణాలు కోల్పయారు. పేరున్న మావటులు, అధికారులు శ్రమిస్తున్నా ఫలితం లేదు. ఏం చేయాలో పాలుపోని సమయంలో వారికి తట్టిన పేరు పార్వతి బారువా. కొన్ని గంటల్లోనే పరిస్థితిని అదుపులోకి తెచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాయి. దేశంలోనే తొలి గేనుగు శిక్షకురాలీమె. అసోం, గౌరీపూర్‌లోని రాజకుంటుంబంలో పట్టారు. నాన్నకి ఏనుగులను పట్టి, శిక్షణ ఇవ్వడమంటే సరదా. అదిచూసి ఆమెకీ ఆసక్తి మొదలైంది. కానీ మావటులంతా మగవారే. అప్పుడు తండ్రి దగ్గరికెళ్లి ఏనుగులకు అమ్మాయిలు శిక్షణ ఇవ్వకూడదా అని అడిగారట పార్వతి. 14 ఏళ్లకే ఏనుగును పట్టి, గురుదక్షిణగా నాన్న ముందు నిలబెట్టారు. తర్వాత రాచరికం పోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడ్డప్పుడూ అవే వాళ్లకి ఆసరా అయ్యాయి. అందుకే వాటిని తన స్నేహితులు అంటారీమె. అడవుల నరికివేతతో ఏనుగులు ఊళ్లలోకి వస్తున్నాయి. మానవాళికీ, వాటికీ మధ్య సామరస్యం ఏర్పరచగలిగితే ఎవరికీ ఇబ్బంది ఉండదు.



పార్వతి బారువా

# నిద్రలోకి జారుకోండిలా..




మన దేశ జనాభాలో 36 శాతం మంది మహిళలు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక ఒత్తిడి, ఆందోళనలతో నిద్రకు దూరమై ఎంతో మంది మహిళలు అనారోగ్యాల జారిన పడుతున్నారు. నిద్రలేమి సమస్యల నుంచి బయటపడి ప్రశాంతమైన నిద్రలోకి జారుకునేందుకు సహకరిస్తుంది పరికరం.

**ఎలా వాడాలి ..** ఈ మ్యూస్ బ్యాండ్‌ని సాధారణ హెయిర్ బ్యాండ్‌లానే ధరించాలి. స్మార్ట్‌ఫోన్‌తో అనుబసుదానమై పనిచేస్తుంది పరికరం. యాప్‌లోకి వెళ్లి, నిర్ణీత సమయాన్ని ఎంచుకుని ధ్యానం అనే ఆప్షన్‌లోకి వెళ్తే చాలు. నెమ్మదిగా మనం ధాన్యంలోకి వెళ్లేందుకు సహకరిస్తుంది. అనవసరపు ఆలోచనలు పోగొట్టి, ప్రశాంతంగా నిద్రపట్టేట్టు చేస్తుంది. ❑

# దేవుడి వాగ్దానం

## అంతర్వాణి

కొత్త సంవత్సరంలో ప్రవేశించి అప్పుడే నాలుగో ఆదివారంలోకి ప్రవేశించాం. దేవుడి మహాకృపను బట్టి నూతన సంవత్సరంలోకి వచ్చాం. చాలామంది వాగ్దానాలను తీసుకునే ఉంటారు. మనం కూడా కొన్ని తీర్మాణాలు తీసుకుని ఉంటాం. ఈ సంవత్సరంలో బాగా ప్రార్థించాలి, మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని అనుసరించాలి, దేవుడికి ఇష్టమైనవిధంగా జీవించాలి వంటి ఎన్నో ఆశయాలు, కోరికలు, తీర్మాణాలతో ప్రవేశించి ఉండవచ్చు. మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని కలిగి ఉండాలంటే అది మన శక్తి, బలంపై ఆధారపడి కొనసాగించేది కాదు కానీ, దేవుడిపై పూర్తిగా ఆధారపడినప్పుడు మాత్రమే చేయగలం. మన విశ్వాసం దేవుడిపై పరిపూర్ణంగా ఉన్నప్పుడు, దేవుడిలో ఆనందంగా జీవించగలం. సరే, నూతన సంవత్సరంలో మనకు దేవుడు ఇచ్చిన వాగ్దానాలు నమ్మకమైనవి. 'దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే (ఆమేన్) యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి' (2 కొరంథీ 1:20). వాగ్దానాలను తీసుకున్నవారు, మొదటగా ఆ వాగ్దానాలను దేవుడే మనకు అనుగ్రహించాడని నమ్మాలి. అంతేకాదు ఆ వాగ్దానాన్ని ప్రతిరోజూ దేవుడి సన్నిధిలో ప్రార్థించాలి. వాటిని నిత్యం జ్ఞాపకం చేసుకుంటూ, విజ్ఞానం ద్వారా దేవుడికి విన్నవించుకుంటూ ఉండాలి. అప్పుడే ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరుతుంది. చాలామంది అదొక చిలకజోతిష్యం గా భావించి, అలా తీసుకుని, ఇలా చదివేసి, పక్కన పడేస్తుం టారు. తమకు అనుకూలంగా ఉంటే సంతోషిస్తారు. లేకపోతే మరొక వాగ్దానం తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. కొందరు చాలాభక్తిశ్రద్ధలతో ఆ వాగ్దానాలను దేవుడి సన్నిధిలో ప్రార్థిస్తుం టారు. దేవుడు ఒక ఉద్దేశం, ప్రణాళిక మనపట్ల కలిగి ఉన్నాడు కాబట్టే, ముందుగానే మనల్ని బలపరిచేందుకు, ధైర్యపరిచేందుకు వాగ్దానం చేస్తాడు. బాధల్లో ఉన్నవారు అదొక సంతోషకరమైన వాగ్దానంగా భావించాలి. బంధకాల్లో, ఇబ్బందుల్లో, అనారోగ్యం బట్టి నిరాశలో ఉన్నప్పుడు మనల్ని ధైర్యపరిచేవి వాగ్దానాలే. కాబట్టి వాగ్దానం ఏదైనా దాన్ని పరిపూర్ణమైన



విశ్వాసంతో దేవుడి సన్నిధిలో ప్రతిరోజూ గుర్తు చేసుకుంటూ, ప్రార్థించాలి. అప్పుడే ఆ వాగ్దానం మనజీవితంలో నెరవేరుతుంది. లేకపోతే ఎలా తీసుకున్నామో అలాగే మరచి పోతాం. ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరాలనే ఆశయంతో పట్టు దలతో దేవుడికి మొక్కుపెట్టుకుందాం.

-పి.వాణిపుష్ప

# రుచుల వేపుళ్లు

**వేపుళ్లు బాగానే ఉంటాయి కానీ.. ఎప్పుడూ ఒకేలా నూనెలో వేయించు కుని తినాలంటేనే విసుగు. అందుకే. ఆ వేపుడు కూరల్నే కాస్త మార్చి ఇలాంటి రుచుల్లో చేసి చూస్తే ఎలా ఉంటుందంటారూ..**

## బీన్స్‌పై

**కావలసినవి :** బీన్స్: పావుకేజీ, కందిపప్పు: అరకప్పు, సెనగపప్పు, పావుకప్పు, ఎండుమిర్చి: అయిదు, నూనె: పావుకప్పు, ఆవాలు: చెంచా, మినపప్పు: చెంచా, కరివేపాకు రెబ్బలు: రెండు, జీలకర్ర: చెంచా, కొబ్బరి తురుము: పావుకప్పు, పసుపు: పావుచెంచా, ఉప్పు : తగినంత.

**తయారీ విధానం :** రెండు గంటల ముందుగా కందిపప్పు, సెనగపప్పును నానబెట్టు కోవాలి. ఆ తరు వాత ఈ రెండు పప్పు లూ, ఎండు మిర్చి, జీలకర్ర, కొబ్బరి తురుము, తగినంత ఉప్పు మిక్సీలో వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకుని పెట్టుకోవాలి. సొటమీద కడాయి పెట్టి రంఎడు చెంచాల నూనె వేసి అందులో రుబ్బిపెట్టుకున్న మిశ్రమాన్ని వేసి పొడిపొడిగా అయ్యేవరకూ వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు మరో కడాయిని స్టౌమీద పెట్టి మిగిలిన నూనె వేసి ఆవాలు, మినపప్పు, కరివేపాకు వేయించి సన్నగా తరిగిన బీన్స్ వేసి ఓసారి కలిపి కాసిని నీళ్ల చల్లి మూత పెట్టాలి. బీన్స్ మగ్గుతున్నప్పుడు పసుపు, కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. అయిదు నిమిషాలయ్యాక చేసిపెట్టుకున్న పప్పు మిశ్రమాన్ని ఇందులో వేసి కలిపి కూ పొడిపొడిగా అవుతున్నప్పుడు దింపేయాలి.



## దొండకాయ పొడికూర

**కావలసినవి :** దొండకాయలు : పావుకేజీ, పచ్చిమిరి : ఒకటి, కరివేపాకు రెబ్బలు: రెండు, ఆవాలు : అరచెంచా, జీలకర్ర : చెంచా, సెనగపప్పు: చెంచా, మినపప్పు: చెంచా, నూనె: రెండు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, కారం: అరచెంచా, **పొడికోసం :** సెనగపప్పు



మినపప్పు- ఎండుకొబ్బరిపొడి- నువ్వులు: ముప్పావు చెంచా చొప్పున, ఎండుమిర్చి: రెండు, వెల్లుల్లి రెబ్బలు : జీలకర్ర: చెంచా.

**తయారీ విధానం :** దొండకాయల్ని శుభ్రంగా కడిగి.. సన్నని ముక్కల్లా కోసి పట్టుకోవాలి. ఇపుడమసాలాకోసంపెట్టుకున్న పదార్థాలను దోరగా వేయించుకుని ఆ తరువాత పొడి చేసుకోఆలి. స్టౌమీద కడాయిని పెట్టినూనె వేసి.. ఆవాలు, జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, పచ్చిమిర్చి తరుగు,కరివేపాకు, వెల్లుల్లి వేయించుకుని దొండకాయ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అయి నిమిషాలయ్యాక తగినంత ఉప్పు, పసుపు వేసి కలపాలి. దొండకాయ ముక్కలు మెత్తగా మగ్గాక చేసి పెట్టుకున్న మసాలాను మూడు చెంచాలు, ఎండుకొబ్బరిపొడి, కారం వేసిబాగా కలిపి స్టౌవ్ కట్టేయాలి.



## బెండకాయ వేపుడు

**కావలసినవి :** బెండకాయలు: అరకేజీ, సెనగపిండి : మూడు టేబుల్ స్పూన్లు, బియ్యపిండి: రెండు టేబుల్ స్పూన్లు, కారం: ఒకటిన్నర చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, నూనె: వేయించేం దుకు సరిపడా, పల్లీలు: పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి: పావుకప్పు, కరివేపాకు రెబ్బలు : రెండు

**తయారీ విధానం :** బెండకాయల్ని కాస్త పెద్ద ముక్కల్లా కోసి పెట్టుకోవాలి. ఈ ముక్కలపైన సెనగపిండి, బియ్యప్పిండి, అరచెంచా కారం, పసుపు, తగినంత ఉప్పు, చాలా కొద్దిగా నీళ్ల చల్లి.. ముక్కలకు పిండి పట్టేలా కలుపుకోవాలి. ఈ ముక్కల్ని కాగుతున్న నూనెలో కొద్దికొద్దిగా వేసుకుంటూ ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. అదే నూనెలో పల్లీలూ, కరివేపాకునూ విడివిడిగా వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు బెండకాయ ముక్కలపై పల్లీలు, కరివేపాకు, మరికొంచెం ఉప్పు, మిగిలిన కారం, ఎండుకొబ్బరి పొడి వేసుకుని అన్నింటినీ కలిపితే సరి.

## ఆలూ మసాలా ఫ్రై ..

**కావలసినవి :** ఉడికించిన బంగాళాదుంపలు : మూడు, నూనె: పావుకప్పు, జీలకర్ర: చెంచా, మినప్పప్పు: అరచెంచా, సెనగపప్పు: అరచెంచా, ఉప్పు, తగినంత, కారం: అరచెంచా, కరివేపాకు రెబ్బలు : రెండు, ఆవాలు: అరచెంచా, పసుపు పావు చెంచా.

**మసాలాకోసం :** దనియాలు-జీలకర్ర సొంపు- వాము-గసగసాలు: చెంచా చొప్పున, ఆవాలు-మిరియాలు: అరచెంచా చొప్పున, దాల్చినచెక్క, చిన్నముక్క,యాలకులు: మూడు, ఎండుమిర్చి : నాలుగు



**తయారీ విధానం :** ముందుగా మసాలాకోసం పెట్టుకున్న పదార్థాలను బాణలిలో నూనెలేకుండా వేయించుకుని పొడి చేసుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె వేసి జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, ఆవాలు, కరివేపాకు వేయించుకుని బంగాళాదుంప ముక్కల్ని వేసి కలపాల. అవి వేగుతున్నప్పుడు తగినంత ఉప్పు, పసుపు, కారం వేసి మరోసారి కలపాలి. తరువాత ఇందులో చేసిపెట్టుకున్న మసాలాపొడిని మూడు చెంచాలు వేసి కలిపి.. కూరముక్కలకు ఆ మిశ్రమం పట్టిందనుకున్నాక దింపేయాలి. ❑



# ట్రిపుల్‌సెంచరీ హీరోపై ఐపిఎల్ జట్ల ఆరా

## రంజీట్రోఫీలో తన్మయ్ అగర్వాల్ 366 పరుగులు

**హైదరాబాద్:** రంజీక్రికెట్‌లో హైదరాబాద్ ఆటగాడు తన్మయ్ అగర్వాల్ చరిత్ర లిఖించాడు. ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో అత్యంత వేగమైన ట్రిపుల్‌సెంచరీ సాధించి ప్రపంచ రికార్డు సాధించాడు. రంజీట్రోఫీలో అరుణాచలప్రదేశ్‌తో జరుగుతున్న ఈమ్యాచ్‌లో ఈఘనత సాధించాడు. ఆతడి వీర విహారానికి పలు రికార్డులు బద్దలయ్యాయి. దేశవాళీ క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీసాధించిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. రంజీట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా నిలిచాడు. తన్మయ్ అగర్వాల్ 181 బంతుల్లో 366 పరుగులుచేసాడు. 119 బంతుల్లో డబుల్‌సెంచరీ సాధించిన ఆతడు 147 బంతుల్లోనే ట్రిపుల్‌సెంచరీ అందుకున్నాడు. 34 ఫోర్లు, 26 సిక్సర్లు బాదేశాడు. అయితే ఇటీవల ఐపిఎల్ వేలానికి మాత్రం జాబితా కాలేకపోయాడు. దుబాయి వేదికగా జరిగిన ఐపిఎల్ వేలంలోకి రాలేదు. గతంలో తన్మయ్ అగర్వాల్‌సన్‌రైజర్స్ జట్టులోసభునయుడు. ఆఇంటర్‌స్టేట్ టి20 టోర్నీల్లో సత్తాచాటిన ఆతడిని 2017లో సన్‌రైజర్స్ 10 లక్షలకు తీసుకుంది. 2018లో కూడా జట్టులోనే ఉన్నాడు. అయితే ఒక్కజట్టులో కూడా ఆడలేదు. తర్వాత తన్మయ్‌ను ఆరెంజ్ ఆర్మీ వదిలేసింది. 2022 వేలంలో పరీక్షించుకోగా నిరాశే ఎదురయింది. ఎడమచేతి వాటం టాపార్డర్ బానయటర్ అయిన ఆతడిపై ఏజట్టు ఆసక్తిచూపించలేదు. ఇపుడు ట్రిపుల్‌సెంచరీ హీరోను అందరూ ఆరాతీస్తున్నారు. సన్‌రైజర్స్ తన్మయ్‌ను వదిలేసి పొరపాటుచేసిందని కామెంట్లతో సోషల్‌మీడియాలో హోరెత్తిస్తున్నారు.

# మూడోరోజు ఇంగ్లండ్ జోరు

## భారత్‌పై 126 పరుగుల ఆధిక్యం




**ఉప్పల్(హైదరాబాద్):** భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టులో ఇంగ్లండ్ తొలిరెండురోజులు తేలిపోయినా మూడోరోజు మాత్రం సత్తా చూపించింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో తన పటిమను చాటిచెప్పింది. యంగ్ బ్యాటర్ ఓలీపోప్ అజేయశతకంతో టీమిండియా ముందు పోరాడే లక్ష్యం నిలిపే దిశగా ఇంగ్లండ్ పయనిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 421/7తో మూడోరోజు ఆటప్రారంభించిన భారత్ మరో 15 పరుగులు మాత్రమే జోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. జట్టు స్కోరు 436 వద్దే చివరి మూడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయింది. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 190 పరుగుల ఆధిక్యం లభించింది. రవీంద్రజడేజా 87 పరుగులచేసి సెంచరీమిస్‌చేసుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్; జోరూట్ నాలుగు వికెట్లు తీసాడు. టామ్ హార్ట్లీ రెండు, రెహాన్ అహ్మద్ రెండు, జాక్ లీచ్ ఒక వికెట్‌తీసారు. అనంతరం భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఇంగ్లండ్ ధాటిగా బ్యాటింగ్‌చేసింది. తమ జట్టుకు అచ్చొచ్చిన బజ్‌బాల్‌తరహాలో ఇంగ్లిష్ బ్యాటర్లు పరుగులు రాబట్టారు. దీనితో సుమారు ఐదు రన్‌రేట్‌తోపరుగులు వచ్చాయి. అయితే జాక్‌క్రాలీ 31వ బౌలివేయడంతో రవిచంద్రన్ అశ్విన్ భారత్‌కు తొలివికెట్ అందించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఓలీపోప్ టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. రెండో వికెట్‌కు డకెట్‌తో కలిసి 57 బంతుల్లోనే 68 పరుగులు జోడించాడు. ఈ దశలోబుమ్రా స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు తీసి టీమిండియాను పోటీలోకి తెచ్చాడు. డకెట్ 47 పరుగులచేసి క్లీన్ బౌల్డ్ చేసిన బుమ్రా జోరూట్‌ను రెండు పరుగుల తర్వాత ఎల్బీడబ్ల్యుగా పెవిలియన్ చేర్చాడు.

రవీంద్ర జడేజా వేసిన అద్భుతమైన బంతికి జానీ బెయిర్‌స్టో 10 పరుగులుచేసి వికెట్ సమర్పించుకున్నాడు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఆరుపరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. దీనితో ఇంగ్లండ్ 163/5తో నిలిచింది. ఇంగ్లండ్ ఆలౌట్ కావడానికి ఎంతోసేపు పట్టదని అంతా భావించారు. కానీ ఓలీపోప్ మొండిగా బ్యాటింగ్‌చేసాడు.

ఈ క్రమంలోనే సెంచరీపూర్తిచేసుకున్న పోప్ లీడ్‌ను వందపరుగులు దాటించాడు. బెన్‌ఫోక్స్‌తో కలిసి ఆరో వికెట్‌కు 112 పరుగులుజోడించాడు. చివరలో ఫోక్స్ 34 పరుగులవద్ద ఔట్ అయినా రెహాన్ అహ్మద్16 పరుగులుచేసినా మరో వికెట్‌పడకుండా జాగ్రత్తపడ్డాడు. మూడోరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 316 పరుగులతోనిలిచింది. ఓలీపోప్ 148 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 126 పరుగుల ఆధిక్యంలోకొనసాగుతోంది.



# 43 యేళ్ల వయసులో రోహాన్ బోపన్న రికార్డ్!

**మెల్‌బోర్న్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న భారత వెటరన్ టెన్నిస్ ఆటగాడు రోహాన్ బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సరికొత్త రికార్డు నమోదుచేసాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి ఈ ఏడాది మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో రోహాన్ బోపన్న మాథ్యూ ఎబ్డెన్‌జోడీ 7-6, 7-5 తేడాతో సిమోన్ బొలెలి ఆండ్రియా వవస్సోరిలపై గెలిచి టైటిల్ నెగ్గింది.

బోపన్నకు తన సుదీర్ఘకెరీర్‌లో ఇదే తొలిగ్రాండ్‌స్లామ్ టైటిల్ కావడం విశేషం. భారత్ తరపున మెన్స్ డబుల్స్ విభాగంలో 2012లో లియాండర్‌పేస్ తర్వాత ఈ టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి భారతీయుడిగా బోపన్న రికార్డులు సాధించాడు. ఈ విక్టరీతో బోపన్న టెన్నిస్‌లో పలు ఘనతలు అందుకున్నాడు. 43 ఏండ్లవయసులోమెన్స్ డబుల్స్ టైటిల్ నెగినగన బోపన్న టెన్నిస్ ఓపెన్ ఎరాలో ఈఘనత సాధించిన సీనియర్‌గా రికార్డుల్లో నిలిచాడు. టెన్నిస్ చరిత్రలో ఇప్పటివరకూ అమెరికా టెన్నిస్ ప్లేయర్ మైక్‌బ్రియాన్ పేరిట ఈ రికార్డు ఉంది. ఆసీస్ ఓపెన్ నెగ్గేనాటికి బోపన్న వయసు 43 ఏళ్ల 329 రోజులు. బోపన్నకు ఇది మూడోగ్రాండ్ స్లామ్ ఫైనల్‌కాగా విజేతగా నిలిచింది మాత్రం ఆసీస్ ఓపెన్ 2024లోనే కావడం విశేషం. 2010లో బోపన్న పాక్ ఆటగాడు ఐమ్ ఉల్‌హక్‌ఖురేషితో కలిసి యుఎస్ ఓపెన్ ఫైనల్‌చేరాడు.



# గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్న రింకూఫాదర్

**కోల్‌కత్తా:** టీమిండియా నయా ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న రింకూసింగ్ అత్యంత పేదరికంనుంచి వెలుగులోకి వచ్చాడు. ఐపిఎల్, టి20ల్లో చెలరేగుతూ తన స్థానం సుస్థిరంచేసుకున్నాడు. వచ్చేటి20 ప్రపంచకప్‌లో భారత్‌కుప్రధాన ఆయుధంగా సిద్ధమవుతున్నాడు. అయితే రింకూసింగ్ తండ్రి ఖన్‌చంద్రసింగ్‌కు సంబందించి ఒక విడియో వైరల్ అవుతోంది.


రింకూ తండ్రి గ్యాస్ సిలిండర్లు డెలివరీచేసూనత కనిపించాడు. ఖన్‌చంద్ర సింగ్ గ్యాస్ సిలిండర్ల సరఫరాతోనే తన ఐదుగురుపిల్లలను పెంచి పెద్దచేసాడు. వారిలోమూడో కొడుకు రింకూసింగ్ తన ట్యాలెంట్‌తో టీమిండియా తలుపుతట్టాడు. రింకూభారత జట్టులోకి వచ్చాక కూడాఖన్‌చంద్ర తన వృత్తిని కొనసాగించడంపై నెటిజన్లు ఫిదా అయ్యారు. రింకూఫ్యామిలీ గ్రేట్ అంటూ కామెంట్లు కురిపించారు. కష్టాన్ని నమ్ముకునే వాళ్లకు విజయగర్వం ఉందనడానికి ఇదే నిదర్శనమని హార్ట్‌టచింగ్ విడియో అని అంటున్నారు.

## మహిళా ప్రీమియర్‌లీగ్‌పై

# లండన్ క్రికెటర్ల సందిగ్ధం

**లండన్:** మహిళలప్రీమియర్ లీగ్ రెండోసీజన్ తేదీలు రావడంతో అన్ని ఫ్రాంచైజీలు లీగ్‌కు సన్నద్ధతపై దృష్టిపెట్టాయి. పలువురు విదేశీక్రికెటర్లు జట్టుతోకలిసేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇంగ్లండ్‌మహిళానరకికెటర్లకు మాత్రం ఇపుడు అనిశ్చితి ఏర్పడింది. డబ్ల్యుపిఎల్ రెండోసీజన్ ఫిబ్రవరి 23నుంచి మార్చి 17వరకూ జరుగుతుంది. 22 మ్యాచ్‌ల ఈ టోర్నీ ముగిసిన రెండురోజులకే న్యూజిలాండ్‌తో టి20 సిరీస్ ఉంది. ఆ తర్వాత అక్టోబరులో మహిళల టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఒకవేళ డబ్ల్యుపిఎల్‌లో ఆడితే నేరుగా కివీస్‌తో పొట్టిసిరీస్‌లో ఆడాల్సి వస్తుంది. అందుకని దేశానికి ఆడాల లేక వుమన్ ప్రీమియర్‌లీగ్‌నుంచి తప్పుకోవాలా అని ఇంగ్లండ్‌క్రికెటర్లకు అయోమయం పట్టుకుంది. దేశానికే తొలిప్రాధాన్యం ఇవ్వాలని కొందరు పేరొనకంటున్నారు. ఇంగ్లండ్ ప్లేయర్ లారెన్‌బెల్ ఇప్పటికే టోర్నీనుంచి వైదొలిగింది. రెండోసీజన్‌లోయూపివారియర్స్ ఫ్రాంచైజీ తరపున ఆడాల్సిన ఆమె న్యూజిలాండ్ సిరీస్‌కోసం జట్టును వదిలేసింది. ఆమెస్థానంలో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు జట్టుతో కలుస్తోంది. ఇంగ్లండ్ మహిళానరకికెటర్లలో పలువురు డబ్లునయపిఎల్‌లో ఆడుతున్నారు. అలిసే క్యాప్సే, ఇసీ వాంగ్, నాట్ స్కీవర్‌బ్రంట్, హీథర్‌నైట్, సోఫీ ఎకిల్‌స్టోన్, డానీ వ్యాట్‌లు రెండోసీజన్‌లోనూ సత్తాచాటేందుకు ఎదురుచూస్తున్నారు. నిరుడు జరిగిన తొలిసీజన్‌లో ముంబయి ఇండియన్స్ విజయాల్లో నాట్ సీనకవర్‌బ్రంట్, ఈసీ వాంగ్‌కీలక పాత్రపోషించారు. దాంతో ముంబయి ఈ ఇద్దరినీ రిటైన్‌చేసుకుంది.

# ఆసీస్ ఓపెన్ విజేతగా అరెనా సబలెంక



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్‌ఓపెన్ విజేతగా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరినా సబలెంక సాధించింది. చైనా క్రీడాకారిణి జెంగ్ క్వినెన్‌పై సబలెంక 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసెట్‌లో కాసనత పోరాడిన జెంగ్ తర్వాతచేతులెత్తేసింది.

2013నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్‌గా సబలెంక రికార్డు సాధించింది. లీనా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలిచైనా అమ్మాయిగా 21 ఏళ్ల జెంగ్ ఘనత సాధించింది. తుదిపోరులో మాత్రం సబలెంకకు ఎదురు నిలవలేకపోయింది. ఇక టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన ప్లేయర్ సబలెంక కావడం గమనార్హం. ఇపుడు సబలెంక విజేతగా నిలిచింది.

# ఈ సారీ డిజిటల్ బడ్జెట్..

## యాప్, వెబ్‌సైట్‌లలో కేంద్ర బడ్జెట్ ప్రత్యక్షం

**న్యూఢిల్లీ, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఆరోసారి. గతేడాది మాదిరిగా ఈ సారీ పేపర్‌లెస్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టనున్నారు. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారుచేసిన ట్యాబ్ ద్వారా మంత్రి బడ్జెట్‌ను చదివి వినిపించనున్నారు. పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను ఎలా చూడొచ్చు? అందులో ఏయే వివరాలు ఉంటాయి? ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత యాప్‌లో బడ్జెట్ పిడిఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వాటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో బడ్జెట్ హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుంది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోకి ముఖ్యాంశాలను



ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తర్వాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సైతం ఇందులో అందుబాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ సూచనలతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ బడ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్యసేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్‌ఐసి డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్, ఐఒఎస్ ఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఐఒఎస్ వెర్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు ఇది ఎన్‌ఐసి రూపొందించిన యాప్ అవునా? కాదా? అనేది తప్పనిసరిగా సరి చూసుకోవాలి.

# ఇ-మార్కెట్లో నంబర్-1గా ఫ్లిప్‌కార్ట్

**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 48శాతం మార్కెట్ వాటా తో ఈ రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు అలయన్స్ బెర్న్‌స్టీన్ తాజా నివేదిక పేర్కొంది. అలాగే దేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ కామర్స్ పోర్టల్‌గా 'మీషో' నిలిచింది. బెర్న్‌స్టీన్ నివేదిక ప్రకారం వార్షిక ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ 21శాతం వృద్ధి చెందింది. అదే సమయంలో మీషో యూజర్ బేస్ 32 శాతం పెరిగింది.

మరో ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా వినియోగదారుల వృద్ధి 13శాతానికి పరిమితమైంది. ఫ్లిప్‌కార్ట్‌లో మొబైల్స్ 50శాతం, వస్త్రాలు 30శాతం అత్యధికంగా అమ్ముడవుతున్న కేటగిరీలో నిలిచాయి. ఆన్‌లైన్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో 48శాతం, ఫ్యాన్ విభాగంలో 60శాతం వాటాను ఫ్లిప్‌కార్ట్ దక్కించుకుంది. నెలకు సరాసరి 12 కోట్ల యాక్టివ్ యూజర్లతో మీషో వేగంగా అభివృద్ధి చెందు తున్న సంస్థగా నిలిచింది. గత యేడాది కాలంలో ఈ ప్లాట్‌ఫాంపై ఆర్డర్లు 43శాతం వృద్ధి సాధించాయి. మళ్లీ మళ్లీ షాపింగ్ చేసే వినియోగ దారులు 80శాతం ఉండగా, రెవెన్యూ 54శాతంపెరిగింది. నీల్సన్ మీడియా అధ్యయనంలో




మాత్రం అమె జాన్ ఇండియా ప్రాధాన్యమైన ఇ-కామర్స్ బ్రాండ్‌గా నిలిచింది. రిలయన్స్‌కు చెందిన అజియో కూడా వినియోగదారులను వేగంగా పెంచు కుంటోంది. యూజర్లపరంగా 30శాతం వాటాను కలిగి ఉంది. ఇదే విభాగంలో యాక్టివ్ యూజర్లపరంగా 50 శాతానికిపైగా మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్‌కుచెందిన మింత్రా టాప్ ప్లేస్‌లో ఉంది. కిరాణ సరుకుల విక్రయంలో ఇ-గ్రాసరీ ప్లాట్‌ఫాం బ్లింకిట్ 40శాతం, ఇన్‌స్టామార్ట్ దాదాపు 39శాతం, జెప్టో 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకున్నాయి.

# వాణిజ్యం

# ఫ్లిప్‌కార్ట్ బోర్డుకు బిన్నీ బన్సాల్ గుడ్‌బై!

**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ ఆ కంపెనీ నుంచి వైదొలిగారు. ఈ వారం ప్రారంభంలోనే ఆయన రాజీనామా విషయాన్ని బోర్డుకు తెలియచేసినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి.



ఇ-కామర్స్ విభాగంలో ఆయన తీసుకొచ్చిన కొత్త వెంచర్ విషయంలో తలెత్తిన విబేధాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బిన్నీబన్సాల్ జనవరి2న అప్‌డోర్ పేరుతో కొత్త ఇ-కామర్స్ స్టార్టప్‌ను ఏర్పాటు చేశారు. వ్యాపారాలను లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ బ్రాండ్‌లు ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ ప్లాట్‌ఫామ్ సాయం చేస్తుంది. దీన్ని తీసుకొచ్చిన తర్వాత నెల కొన్న విభేధాల వల్ల ఫ్లిప్‌కార్ట్ బోర్డుకు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కంపెనీలో తన వాటాను కూడా వాల్‌మార్ట్‌కు విక్రయించినట్లు సమాచారం. 2007లో బిన్నీ బన్సాల్, సచిన్ బన్సాల్ కలిసిబెంగళూరులో ఈకంపెనీని స్థాపించిన విషయం విదితమే.

# ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్..ఇవీ ప్రత్యేకతలు

**ముంబై, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించబోతున్నారు. ఎందుకంటే ఇప్పటివరకూ 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరున ఉంది. ఆయన వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడంద్వారా నిర్మలా సీతారామన్, మొరార్జీ సరసన చేరనున్నారు. అయితే ఇప్పటి వరకూ అరుణ్‌జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్ వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. నిర్మలాసీతారామన్ 2019జులైలో తనమొదటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఈసారి ప్రవేశపెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మత్రమే. ఇందులో కొత్త పథకాలేవీ ఉండవు. చెప్పాలంటే ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో



మొదటి 4 నెలలకూ కేంద్రం చెయ్యబోయే ఖర్చులకు పార్లమెంట్ ఆమోదం తీసుకోవడానికే ఈబడ్జెట్. ఆ తర్వాత కొత్తగా వచ్చే ప్రభుత్వం మళ్లీ సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఒకవేళ మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, మళ్లీ సీతారామనే సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలుంటాయి.

ఈ బడ్జెట్‌పై ఏ అంచనాలూ పెట్టుకోవద్దని ఆల్రెడీ నిర్మలా సీతారామన్ ఇదివరకే చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల ముందు వస్తున్న బడ్జెట్ కావడంతో దీనిపై ప్రజల్లో ఆసక్తి ఉంది. తెలుగు వారైన నిర్మలా సీతారామన్, తన బడ్జెట్‌లలో అనూహ్యమైన నిర్ణయాలేవీ తీసు కోవట్లేదు. సాధ్యమయ్యే పథకాలను మాత్రమే చేర్చుతున్నారు. ఆర్థిక రంగంలో కొన్ని సంస్కరణలు కూడా తెచ్చారు. ఈ క్రమంలో ఇండియా ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న దేశంగా ఉంది. 2045నాటికి ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్నది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశ. అందుకు తగ్గట్టుగానే ఆమె బడ్జెట్లు ఉంటున్నాయని బిజెపి నేతలు చెబుతున్నారు. ఈ సారి మధ్యంతర బడ్జెట్‌లో గ్రామీణ, వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు ఖర్చు పెట్టేలా ప్లాన్ ఉందని తెలుస్తోంది. వ్యవసాయ రంగ అనుబంధ వృత్తులను కూడా పైకి తీసుకొచ్చేలా ప్లాన్ వేశారని తెలుస్తోంది.

# అంచనాలు అందుకోని ఎస్‌బ్యాంకు లాభాలు!

**ముంబై, జనవరి 27:** ప్రైవేటు రంగంలోని ఎస్‌బ్యాంకు మూడో త్రైమాసికంలో రూ.231 కోట్ల నికర లాభం ఆర్జించింది. మార్కెట్ అంచనాల కంటే దిగువన లాభాలు రావడం బ్యాంకు ఇన్వెస్టర్లకు కొంత నిరాశపరిచింది. నికరవడ్డీ ఆదాయం మాత్రం 2.3శాతం పెరిగి 2016.8 కోట్లకు చేరింది. ఎస్‌బ్యాంకు నికరలాభం గత ఏడాది ఇదే కాలంలో 415.1 కోట్లకు నమోదు కాగా ఈ ఏడాది 231.6 కోట్లు మాత్రమే ఆర్జించింది. స్థూల నిరర్థక ఆస్తులు మాత్రం రెండుశాతం వదనద స్థిరంగానే నిలిచాయి. నికర నిరర్థక ఆస్తులు ఈ త్రైమాసికంలో ఒక శాతం నుంచి 0.9శాతానికి తగ్గాయి.



బ్యాంకు షేర్లు ట్రేడింగ్‌లో మందగమనంగా నడిచాయి. ఈ వారంలో 0.20 చొప్పున పెరిగింది. వారం ముగింపులో 24.90 చొప్పున షేరు ధరలు నడిచాయి. రికవరీలు గడచిన కొన్ని నెలలుగా స్థిరంగా కనిపించాయి. బ్యాంకు స్థిరాస్తి ప్రమాణాలు వీటి ఆధారంగా మాత్రమే నడుస్తాయి. ఇక బ్యాంకు కేటాయింపులు కూడా 34 శాతం తగ్గాయి. 555 కోట్లు మాత్రమే కేటాయింపుల కింద కొనసాగించింది. నికర అడ్వాన్సులు 12 శాతం పెరిగి 2.17 లక్షలకోట్లకు చేరాయి. బ్యాంకు మొత్తం డిపాజిట్లు కూడా 13శాతం పెరిగి 2.42 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# టాటా, ఎయిర్‌బస్ మధ్య హెలికాప్టర్ డీల్!

**ముంబై, జనవరి 27:** టాటాగ్రూప్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ హెలికాప్టర్లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు. స్వదేశీ, స్థానికంగా హెలికాప్టర్లు తయారు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా చేసిన అనేక వాగ్దానాలలో భాగంగా రెండు సంస్థలు హెచ్125 హెలికాప్టర్లను తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ఫ్రాన్స్, భారతదేశం మధ్య పెరుగుతున్న సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, అణుశక్తి, అంతరిక్షంలో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడనున్నాయి. 2023లో మోడీ ఫ్రాన్స్‌లో బాస్టిల్ డే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు జలాంతర్గామి కొనుగోళ్లు, రాఫెల్ యుద్ధ విమానాల ప్రణాళికలను ఆవిష్కరించారు.



వారు వడోదర సౌకర్యం వద్ద కనీసం 40 సి-295 రవాణా విమానాలను తయారు చేయనున్నారు. దీనిని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ పర్యవేక్షించనుంది. ప్రధాన కాంపోనెంట్ అసెంబ్లీలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెస్‌ల ఇన్‌స్టాలేషన్, హైడ్రాలిక్ సర్క్యూట్‌లు, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ఫ్యూయల్ సిస్టమ్, ఇంజన్‌ల అసెంబుల్ చేయనున్నారు. 'దేశ నిర్మాణానికి హెలికాప్టర్లు కీలకం. 'మేడ్ ఇన్ ఇండియా' సివిల్ హెలికాప్టర్ నమ్మకమైన న్యూ ఇండియాకు చిహ్నంగా ఉండడమే కాకుండా దేశంలో హెలికాప్టర్‌మార్కెట్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది' అని ఎయిర్‌బస్ సిఇఒ గుయిలౌమ్ ఫౌరీ అన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.